THE ANDHRA PATRIKA MADRAS.

పంచమ ముద్రణము
వెల రు 4-0-0
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

తెలుగు మెలుగులు
కీ॥ శే॥ శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలా ఖర్చులు 0-7-0
ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు 1.

Regd No M 1118 సంపుటం 37 సంచిక నెం. 203 వికృతి సం॥ ఆశ్వయుజ శు॥ పూర్ణిమ బుధవారం 25-10-1950 విడివత్రిక వెల 1 అణా.

'బలప్రయోగంతో దురాక్రమణ ప్రతిఘటనకు సమితి సిద్ధపడాలి'

వార్షికోత్సవ సమావేశంలో ట్రూమన్ ప్రసంగం

రాయబారాలద్వారా సమస్యల పరిష్కారానికి అమెరికా సిద్ధమేనని వివరణ

లేక్‌సక్సెస్, అక్టోబరు 24: "దురాక్రమణ నణచివేయుటకు, మరో ప్రపంచయుద్ధాన్ని నివారించి ప్రపంచశాంతిని రక్షించేందుకు రాయబారాలపై సాగించడానికి, అవసరమైతే బలప్రయోగానికి, ఐక్యరాజ్యసమితి సిద్ధంగా వుండాలి," అని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఐదవ వార్షికోత్సవ సందర్భంలో ప్రత్యేకంగా యేర్పాటైన ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఉద్ఘాటించాడు.

"ఆయా రాజ్యాలమధ్య పరిస్థితి యిప్పుడు ఉద్రిక్తంగా ఉండడం వల్లా, కొరియాలో దురాక్రమణ సంభవించటంవల్లా మరొక ప్రపంచ మహాసంగ్రామం తప్పదా అన్న భయం మానవజాతి నావహించింది మానవజాతి ఆశలన్నీ, యీ యుద్ధభీతిచ్ఛాయలలో కనుమరుగై పోతున్నవి."

ద్వితీయ ప్రపంచసంగ్రామానంతరం అనేక దేశాలు యుద్ధకాలం నాటి తమ సైన్యాలకు ఉద్వాసన చెప్పినప్పటికి, మరికొన్ని దేశాలు, యుద్ధకాలంలోవలె బలీయమైన సైన్యాలను యింకా పెంచి పోషిస్తున్నవి. దురాక్రమణప్రమాదం తప్పదా అనే భయం ఉత్పన్నమగుటకు యీ సైన్యాలే కారణం కాబట్టి దురాక్రమణను అణచివేయుటకు ఐక్యరాజ్యసమితి తన బలాన్ని తన సభ్యత్వరాజ్యాల సమష్టి సైనికశక్తిని, ప్రయోగించుటకు సర్వసంసిద్ధంగా ఉండాలనికూడా హెచ్చరిస్తున్నాను"

మరో ప్రపంచయుద్ధం సంభవమగు భయం ప్రపంచమంతటా యేర్పడినప్పటికి, 'యీ యుద్ధాన్ని నివారించవచ్చునని అమెరికాలో మాకందరికీ గట్టినమ్మకం ఉన్నది యుద్ధం అనివార్యమని మేమనుకొనుటలేదు" అని కూడా ట్రూమన్ తమ ఆశాభావం వెల్లడించారు.

"ప్రపంచ రాజ్యాల మధ్య యే తగాదాలు వచ్చినా వాటిని శాంతియుతంగా పరిష్కరించుటకు సాధనం ఐక్యరాజ్యసమితి తగాదాల శాంతియుత పరిష్కార ప్రయత్నంలో రాయబారాలు ముఖ్యాంగమని మా విశ్వాసము ఇలాంటి రాయబారాలు సంప్రదింపులు సాగించుటకు, అమెరికా యిప్పుడే కాదు, ఎల్లప్పుడూ సంసిద్ధంగానే ఉన్నది"

"అయితే యీ సంప్రదింపులు పరస్పర విశ్వాసంతో చిత్తశుద్ధితోనూ సవ్యమైన పరిష్కారం కనుక్కొనవలసినే అభిలాషతోనూ కొనసాగాలి"

"ప్రపంచశాంతిని రక్షించే విషయంలో, శేషం యీ సంప్రదింపులపైనే ఆధారపడి ఉండడం తగదని, గతావభవాన్నిబట్టి మనం నేర్చుకొన్నాము" అని అధ్యక్షుడు హెచ్చరించాడు.

అధ్యక్షుడు ట్రూమన్, ఉపన్యసించడానికి అధిరోహించిన వేదికపై సోవియట్ విదేశాంగమంత్రి, సమితి ఉపాధ్యక్షుని హోదాలో ఆసీనుడై ఉన్నాడు ట్రూమన్ తన ఉపన్యాసంలో ఎక్కడా, సోవియట్ రష్యాను పేరుపెట్టి ఉదహరించలేదు కొరియాలో దురాక్రమణకు కారణం రష్యాయేనని ఆరోపించనూలేదు

"పెద్ద సైన్యాలను పెంచి పోషిస్తున్న రాజ్యాలు తమకు ప్రయోజనకరంగా కన్పడినట్లయితే, పనుకొడుకుండా పరాపరి యుద్ధానికి దిగుతారన్న నిశ్చయం, కొరియా యుద్ధం వల్ల మనకు బాగా తెలిసివచ్చింది కాబట్టి యీ పరిస్థితులలో, తన పభ్యత్వ రాజ్యాల సైనిక శక్తినంతా వినియోగించి దురాక్రమణను అణచివేయడానికి పూనుకోవడం తప్ప ఐక్యరాజ్యసమితికి మార్గాంతరం లేదు అంటే, బలప్రయోగానికి ఐక్యరాజ్యసమితి సంసిద్ధం కావాలన్నమాట దురాక్రమణ నిరోధమునకు శాంతి సంరక్షణకు యిప్పుడు సమితి సర్వసన్నద్ధ మగుచేశంతోలోచిస్తున్న పథకాన్ని నేను బలపరుస్తున్నాను"

"శాంతిని సంరక్షించగల సామర్థ్యాన్ని పెంపొందించు కోవలెనే మన సంకల్పం అయితే, పరమాణుశక్తిపై అంతర్జాతీయ ఆధిపత్యం యేర్పాటు చేయుటకు, ఆయా రాజ్యాల సైనికబలాలను అయుధ సంపత్తిని తగ్గించుటకు ఐక్యరాజ్య సమితిద్వారా మనం మన ప్రయత్నాన్ని కొనసాగిస్తూనే ఉండాలి

పరస్పర సహకారముతో, ఆయా దేశాలు తమ సైనికబలాలను బాగా తగ్గించుకోవడం జరిగినట్లైతే, యుద్ధోపద్రవం తొలగిపోగలదని చెప్పవచ్చు" సైనికబలాలను పరిమితం చేసే విషయంలో, యీ మూడు ముఖ్యాంశాలను ఆలోచించాలని ట్రూమన్ అన్నాడు

(1) సైనికబలాలను, ఆయుధ సంపదను పరిమితంచేసే ప్లానును, అన్నిరకాల ఆయుధాలకు వర్తించాలి

(2) యావన్మంది సమ్మతిపైనే యీప్లానును తయారుకావాలి ఒక పక్షం తన సైనికశక్తిని తగ్గించుకొని, మరియొకపక్షం తగ్గించుకోనియెడల దురాక్రమణను చేతేతులా ఆహ్వానించడమే అవుతుంది

(3) ఇది భగ్నమైపోకుండా శాశ్వతంగా మనగలిగే ప్లానుగా అయిఉండాలి అన్నింజ్యాలు యీ ప్లానుకు కట్టుబడి ఉండేట్లు తగిన హామీలు యేర్పాటు చేసుకొన్నపిదపనే సైనికబలాలను, ఆయుధసంపదను తగ్గించుకోవడం జరగాలి

ఈ పథకాన్ని ఆమోదిస్తూ ఫ్రెంచి మంత్రివర్గం చేసిన ప్రకటన ఈ కింది విధంగా ఉన్నది

"జర్మనీకి ప్రత్యేకంగా జాతీయ సైన్యాన్ని ప్రత్యేకంగా గానీ, ప్రచ్ఛన్నంగా కానీ పెంపొందించనే వాదాన్ని తాము పూర్తిగా ప్రతిఘటిస్తున్నట్లు ఫ్రెంచి ప్రభుత్వం ఈ ప్రకటనలో ఉద్ఘాటిస్తున్నది యూరపియన్ రాజకీయ సంస్థలకు బాధ్యత వహించే ఒక యూరపియన్ వాయుధ బలాల మంత్రి ఆధ్వర్యాన ఒక యూరపియన్ సైన్యాన్ని నిర్మించాలని మేము ఆమోదించిన పథకం నిర్దేశిస్తున్నది యూరపును ఆర్థికం గానూ, రాజకీయం గానూ సంఘటిత పరచ టానికి ఫ్రాన్స్ లోగడ తీసుకున్న చర్యలకు ఈ పథకం జరచేయ బడుతుంది"

ఇతర వివరాలు రేపు ప్రధాని రెనౌ చేసే ప్రకటనలో మాత్రమే తెలియ గలవు

లండన్, అక్టోబర్ 23: యూరప్ రక్షణలోకి పశ్చిమ జర్మనీని కూడా తీసుకుని రావటానికి బ్రిటన్ సుముఖంగానే ఉన్నదని బ్రిటిషు విదేశాంగ కార్యాలయం నేడు స్పష్టపరిచింది

పారిస్, అక్టోబర్ 23 గూఢచారిగా పని చేశాడన్న అనుమానంపై టోలన్‌లోనిపోలిస్ చైస్ కౌన్సిల్‌ను అరెస్టు చేసినట్లు ఫ్రెంచి ప్రభుత్వ విదేశాంగశాఖ నేటి రాత్రిప్రకటించింది

యూరప్ సంయుక్త సైన్య నిర్మాణానికి ట్రూమన్ పథకం

ఫ్రెంచి ప్రభుత్వ ఏకగ్రీవ మోదం

పారిస్, అక్టోబరు 23 యూరప్ సంయుక్త సైన్యనిర్మాణానికి విదేశాంగమంత్రి ట్రూమన్ చేసిన ప్రతిపాదనను ఫ్రెంచి మంత్రి మండలి నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది పశ్చిమరాజ్యాల రక్షణవిషయమై జర్మనీ ఏవిధంగా పాల్గొనాలన్న అంశంమీద ఫ్రెంచి ప్రభుత్వవిధానాన్ని ఈ పథకం సూచిస్తున్నది సంయుక్తయూరపురక్షణకొరకు ప్రత్యేకంగా ఒక రక్షణమంత్రిని నియమించాలని కూడా ఈ పథకం ప్రతిపాదిస్తున్నది

మూడు రోజులపాటు చర్చలు జరిపిన మీదట ఫ్రెంచి మంత్రివర్గం ఈ పథకాన్ని ఆమోదించింది ప్రధాని రెనౌ రేపు పార్లమెంటులో దీనిని ప్రకటిస్తాడు రక్షణమంత్రి మోషే శనివారం నాడు అట్లాంటిక్ ఒప్పందపు దేశాల రక్షణ మంత్రులతో వాషింగ్టన్‌లో దీని విషయమై చర్చిస్తాడు.

పూర్తిగా జర్మనీ ఆయుధ ధారణకు అనుమతించాలన్న అమెరికన్ వాదానికీ, దానిని ప్రతిఘటిస్తున్న ఫ్రెంచి వాదానికీ ఈ పథకం రాజీవంటిదని చెప్పవచ్చును

అమెరికా యుద్ధసన్నద్ధత అసమగ్రంగా వున్నదని సైన్యాధికారి నిశితవిమర్శ

పిట్స్‌బర్గ్, అక్టోబరు 23 "కొరియా యుద్ధాన్ని నిర్వహించటంలోనే అమెరికన్ రక్షణ సన్నాహాలకి అడుగు తగిలింది కుండి తిడుగును గోకినట్లుగా, తన సర్వసన్నాహాలనూ, సేకరించి ఉపయోగించవలసివచ్చింది" అని అమెరికన్ భూసైన్యాధిపతి జనరల్ మార్క్ క్లార్క్ నేడు పిట్స్‌బర్గ్ వారైటీ క్లబ్బులో మాటలాడుతూ విమర్శించాడు

"కొరియాయుద్ధానికి ముందు తనకు 10 డివిజనుల సైన్యం ఉన్నట్లు అమెరికా ప్రపంచానికి వెల్లడించింది కాని వాటిలో మూడింటరెండువంతులు మాత్రమే పూర్తిబలంతో ఉన్నవి దేశంలో ఒక సైన్య సమీకరణ స్థావరంమాత్రమే ఉన్నదని చెప్పవచ్చును యుద్ధం మొదలయేముందు కొత్తఅమెరికన్ ఆయుధాలనుగురించి అతిశయోక్తులు చెప్పటం జరిగింది అయితే అవి నిర్మాణదశలో మాత్రమే ఉన్నవి. పెద్ద మొత్తాల్లో అవి లభించటానికి రెండుమూడేళ్లు పట్టవచ్చును

యూరప్‌లో ఉన్న అమెరికన్ సేనల పరిస్థితి చాల ప్రమాదకరంగా ఉన్నది. అక్కడున్న అమెరికన్ సైనికులు గట్టిగానే ఉన్నారుకాని వారి సంఖ్యమాత్రం చాలా తక్కువ.

అట్లాంటిక్ ఒప్పందపు సైనిక ఒడంబడికలమీద నేడు ఎంతో ఆశ పెట్టుకున్నామనం యూరపులో తప్పకుండా ఒకబృందాన్ని తయారుచేయగలం" అని అతడు అన్నాడు

కింఇర్ సూంగ్ రక్షణసన్నాహం

ప్యోంగ్యాంగ్, అక్టోబరు 24 ఉత్తరకొరియన్ ప్రధాని కిం ఇర్ సూంగ్ ఆటంబాంబు దాడికికూడా నిలవగల ఒక భూగర్భరక్షణను, 100 అడుగులలోతున, తన ప్యోంగ్యాంగ్ భవనంకింద నిర్మించాడు ప్లోరోసెంట్ లైట్లు, ఉక్కుతలుపులు, సిమెంట్ గోడలుకల ఈ స్థావరంలోకి వెళ్ళటానికి 69 మెట్లు దిగవలసి ఉన్నది.

ముడిబంగారంనుండి యురేనియన్ ఉత్పత్తి?

లండన్ అక్టోబరు 24 గనుల నుండి తీయబడి ఆపరిశుద్ధంగాఉన్న బంగారుముద్దలనుండి యురేనియంను ఉత్పత్తిచేసే విషయమై బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధులు దక్షిణాఫ్రికా ప్రభుత్వాధికారులతో సంప్రదిస్తున్నట్లు నేడు అధికారకీర్త్యా ప్రకటింపబడింది

విశాఖపట్నంలో ఎలక్ట్రిసిటీ రేషనింగ్

(స్వకీయవిలేఖరి)

విశాఖపట్నం, అక్టోబరు 24 విశాఖపట్టణం అనకాపల్లి పట్టణాలలో నవంబరు 1 నుంచీ అమలు జరుపదలచిన ఎలక్ట్రిసిటీ రేషనింగ్‌ను నిలిపివేయమని ప్రభుత్వంవారు ఆజ్ఞాపించినట్లు తెలుస్తోంది స్థానిక ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు ఉద్యోగులు, అనకాపల్లి ఎలెక్ట్రిక్ సప్లై కార్పొరేషనూ వారు ఎలక్ట్రిసిటీ వాడకందార్లకూ, సినిమా ప్రదర్శనశాలలకూ 15 రోజుల క్రితం నోటీసులు జారీ చేశారు ఈ నోటీసులో ఎలక్ట్రిసిటీ వాడకాన్ని, వారివారి 1948, 49 సం॥లలో జగటు వాడకం పరిణామానికి తగ్గించినట్లు తెలుస్తోంది

'ప్రపంచ భవిష్యత్తు సమితి పైనే ఆధారపడివున్నది'

ప్రధాని నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 23 "ఈనాడు ఐక్యరాజ సమితి ఒక తీవ్రప్రమాదాన్ని ఎదుర్కొంటున్నది ఐక్యరాజ్యసమితి భవిష్యత్తు మీదనే శాంతి, యుద్ధాలూ, ప్రపంచ భవిష్యత్తూ ఆధారపడిఉన్నవి ప్రముఖ ప్రపంచజాతులు సమితిద్వారా వ్యవహరించకపోయినా, లేక చీలికలై విడిపోయినా, ఐక్యరాజ్యసమితి తొలిప్రణాళికలో ఊహించిన దానికి భిన్నంగా తయారుకాగలదన్నది స్పష్టమైన విషయం కాబట్టి మనం మన శక్తికొలదీ ప్రయత్నించి సమితిలో ప్రతిష్టంభనను తొలగించి, యుద్ధోన్ముఖంగా జరిగిపోతున్న ప్రపంచగమనాన్ని అరికట్టాలి" అని భారత ప్రధాని పండిత నెహ్రూ 'ఐక్యరాజ్యసమితి దినోత్సవ (అక్టోబరు 24) సందర్భంలో ఒక సందేశంఇస్తూ హెచ్చరించాడు

ఢిల్లీ రాష్ట్రకాంగ్రెస్ సంఘం ఏర్పాటు చేసిన యునైటెడ్ నేషన్స్ ఎసోసియేషనికి ఆయన ఈ సందేశం ఇచ్చాడు ఇండియాకు శాంతిపట్ల గల విశ్వాసాన్నీ, సమితికి ఇస్తున్న సహకారాన్నీ ఆయన ఇందులో ఉటంకించాడు

"ఇప్పుడు మనకు ఎన్నికష్టాలు వచ్చినా, సమితి తొలిప్రణాళిక ఏర్పడినప్పటి మనోవైఖరీ, దృక్పథమూ పెట్టుకుని నడవటం అవసరం ఐక్యరాజ్య సమితి అంతరించటం జరిగినదంటే అది చాలా విషాద కరమైన సంఘటన అవుతుంది. ప్రపంచానికి ఇటువంటి సంస్థ ఉండటం అవసరం ఇప్పుడు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న సందర్భంలో దీని ప్రాధాన్యత మరి ఎక్కువయింది

ప్రపంచంలో ఉన్న జాతులన్నిటికీ ప్రాతినిధ్యం వహించినప్పుడే సమితి జయప్రదంగా వ్యవహరించ కలుగుతుంది అది శాంతికోసమే ఏర్పడ్డసంస్థ శాంతికి దోహదం చేసినన్నాళ్లూ అది బలపడుతూ ముందుకు సాగిపోతుంది ఆ లక్ష్యాన్ని అది ఎప్పుడు మరచిపోతుందో అప్పుడే తన ప్రాధాన్యతనూ, ప్రధానాశయాన్నీ పోగొట్టు కుంటుంది

ఇండియా శాంతికోరుతున్నది అందువల్ల ఐక్యరాజ్యసమితి తోడ్పడుతూ ఉంటుంది" అని ఆయన ఉద్ఘాటించాడు.

ట్రిగ్వీలి

లండన్, అక్టోబరు 23 ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీ సమితి దినోత్సవం రేపు జరిగే సందర్భంలో ఈ వేళ ఇక్కడి నుంచి ఒక ప్రకటనచేస్తూ "ఇప్పుడు ఐక్యరాజ్యసమితి అపజయంపొందితే, ఇంక మనకు చెప్పకోతగ్గ భవిష్యత్తు అంటూఉండదు" అని ఉద్ఘాటించాడు.

"ప్రపంచశాంతిని సాధించటానికి సులభమయిన అడ్డదారు లేమీలేవు దానిని సాధించలేకపోతే మన భవిష్యత్తు వివిధ జాగరికతల సంస్కృతుల భవిష్యత్తు నాశనంకాగలదు శాంతికి తరవాత ప్రధాన స్థానంవహించే సమస్య ప్రస్తుతం ప్రపంచమంతటా దారిద్ర్యంలో మునిగి తేలుతున్న కోట్లాది ప్రజల జీవితపరిస్థితులను అభివృద్ధి పొందించటం" అని ఆయన వివరించాడు

కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ అధ్యక్ష పదవి

నెహ్రూ నామినేషనుకు నూరుకుపైగా సంతకములు

కేంబ్రిడ్జి, అక్టోబరు 23 కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయ అధ్యక్షుపదవికి (ఛాన్సలర్) భారతప్రధాని పండిత నెహ్రూగారి నామినేషనుకు నూరుకుపైగా సంతకములు గైకొనబడినవని తెలియుచున్నది ఈ ఉద్యమమును ప్రారంభించినవారి సంఘ మొకటి నేడు భారతి హైకమిషనరగు శ్రీ వి కె కృష్ణ మేనన్ గారిని దర్శించిరి జనరల్ స్మట్సు మరణించినప్పటినుండి ఈ పదవి ఖాళీగా నున్నది శనివారంనాడు నామినేషన్లు దాఖలగును రాయల్ ఎయిర్‌ఫోర్సులో మార్షలుగా నున్న లార్డు టెడ్డర్ నామినేషను ఒక్కటే యింతవరకు ప్రకటితమైనది 50 మంది అనుమతించినయెడల అది క్రమమైన నామినేషను అగును నవంబరు 10 తేదీన జరుగు విశ్వవిద్యాలయ సెనేటు సభలో ఎన్నిక జరుగును

మహాశివరాత్రి పర్వసమయాన సోమనాథాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

రాజకోట, అక్టోబరు 23 సోమనాథ దేవాలయంలో మహాశివరాత్రిదినం 1951 మార్చి 7 వ తేదిని దేవుని విగ్రహం ప్రతిష్ఠించడానికి దేవాలయ ధర్మకర్తలు నిశ్చయించారు విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరుపవలసినదని భారత ఉపప్రధాని సర్దార్ పటేల్‌ను అభ్యర్థించడానికికూడా ధర్మకర్తలు నిశ్చయించారు సోమనాథ దేవాలయ ధర్మకర్తలుసంఘం వేదవాల్‌లో సమావేశం జరిపి పై నిర్ణయాలుతీసుకున్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంలో ఒక ప్రత్యేక స్మారకసంచిక తయారు చేయవలసినదని కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ కె యం మున్షీని కోరడానికి కూడా నిర్ణయం తీసుకొనడమైనది.

ఇండోచైనా అశాంతి.

సైగాన్ నగరానికి ఉత్తరదిశన 25 మైళ్లలో హోచిమిన్ సేనలచేరిక

ఫ్రెంచి అధీన రహదారిపై కొత్త దాడి ప్రారంభం

సైగాన్, అక్టోబరు 23 ఉత్తర ఇండోచైనా సరిహద్దు ప్రాంతాన్ని ఆక్రమించుకొని ఉన్న వియత్ మిన్ సైన్యాలుతూర్పున ఫ్రెంచి సైన్యాల అధీనంలో ఉన్న 75 మైళ్ల పొడవైన రహదారిపై దాడులు ప్రారంభించినవి

సముద్ర తీరంవద్ద టియన్ రెన్ ప్రాంతంలో రెండు రోజుల క్రితం ఈ దాడులు ప్రారంభమైనట్లు ఇక్కడి ఫ్రెంచి సైన్యాధికారులు నేడు చెబుతున్నారు

టోంకిన్ రాష్ట్రపు రాజధాని నగరం హానోయ్ చుట్టూఉన్న డెల్టా ప్రాంతాన్ని రక్షించ డానికి ఉత్తర సరిహద్దు ప్రాంతం నుండి ఫ్రెంచి సైన్యాల నుపసంహరించడం జరిగింది.

డెల్టాప్రాంతం చుటూ ఫ్రెంచి సైన్యాలు గస్తీచర్యలు జరుపు తున్నవట

డెల్టాకు సైబుతి దిక్కుగా ఉన్న ప్రాంతంలో వియత్ మిన్ సైన్యాలు రహస్యంగా జొరబడినవని కొచిన్ చైనాలోకూడా గెరిల్లా దర్యలు అధికమైనవి అక్కడి రైలు మార్గాలను, రహదారులను గెరిల్లాలు ధ్వంసం చేశారు

సైగాన్‌కు ఉత్తరంగా 25 మైళ్ళ దూరంలో వియత్ మిన్ సైన్యాలున్నవని ఫ్రెంచి సైన్యాధికారుల ప్రతినిధిఒకడు చెప్పాడు.

టోంకిన్ ప్రాంతంలో జాలరు రోజులు పర్యటించి తిరిగి వచ్చిన ఫ్రెంచి యుద్ధతంత్ర నిపుణుడు జనరల్ అల్బాన్సే జాయన్ ఫ్రెంచి మంత్రివర్గానికి సమర్పించే నిమిత్తం ఒక నివేదిక తయారు చేశాడు.

ఇండోచైనాలో ఫ్రెంచిసైన్యాల విజయం

సెయిగాన్, అక్టోబరు 24 గత శనివారం నాడు వియత్ మిన్ సైన్యాల కైవసమైన సరిహద్దు స్థావరం చుక్ పెయిగాకును ఫ్రెంచిసైన్యాలు తిరిగి ఆక్రమించుకొన్నట్లు ఇండోచైనాలోని ఫ్రెంచిఅధికారులు నేడు ప్రకటించారు

ఉత్తర కొరియాలో సమితి సేనల అప్రతిహత పురోగమనం

ప్యాంగ్యాంగ్, అక్టోబరు 24 ఐక్యరాజ్యసమితిసైన్యాలు ఉత్తర కొరియాలో విద్యుద్వేగంతో పురోగమిస్తున్నవి. కమ్యూనిస్టులు ప్రతిఘటన కూలిపోతున్నవి దక్షిణ కొరియా సైన్యాలు మంచూరియా సరిహద్దుకు 45 మైళ్ళ లోపులోకి వచ్చాయి బ్రిటిషు పటాలము సరిహద్దుకు 70 మైళ్ళలో ఉన్నది అంటే యీ పటాలము శనివారము లగాయతు, యిప్పటికి 50 మైళ్లు పురోగమించింది

నిన్నంత తీవ్రపోరాటం జరిగించి, ప్రధాన రహదారి మార్గాలకూడలియైన సిరికిజూ పట్టణాన్ని వశపరచుకొన్నవి ఈ రోడ్లన్నీ ఉత్తర కొరియా ఉత్తర సరిహద్దుకు వెళ్లేవే ఒక వైపున సమితి సైన్యాలు శీఘ్రపురోగమనం సాగిస్తుంటే తిరోభాగాన, కమ్యూనిస్టు గెరిల్లాలు చికాకుదాడులను సాగిస్తున్నాడు

గొరఖ్‌పూర్, అక్టోబరు 23 ఒకేకుటుంబానికి చెందిన ఒక యువకుడు, ఒక బాలిక గత శనివారం నాడు తపతీనదిలో మునిగి మరణించారు

మీ వేరుశనగ నూనెను
బొంబాయిలో
మంచి రేటుకు అమ్మటానికి
దిగువ అడ్రెసు వారితో సంప్రదించండి
COMMERCIAL TRADING CO.,
Commission Agents
264 268 Kalbadevi Road, BOMBAY 2
Tel Comco (Phone No 27360)
సరసమైన షరతులు

హైద్రాబాదు చందా దారులకు

సికింద్రాబాదు నం 110 ఆక్సుఫర్డు వీధి యందు మా బ్రాంచి ఆఫీసు కలదు కావున హైద్రాబాదు, సికింద్రాబాదులలోని చందా దారులందరు తమ చందాలను పదగు బ్రాంచి ఆఫీసులో చెల్లించి రశీదులు పొందవచ్చును అదటినుండియే, వారికి ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతి మాసపత్రికలు సప్లయి చేయబడును

మే నే జరు,
ఆంధ్రపత్రిక, జి టి మద్రాసు

చీనీ అంట్లు

కోడూరు చీనీ ఆరంజి సాత్తుకుడి బత్తాయి విమ్మ బద్దింగు లేక మొగ్గవేసిన అంట్లు అమ్మకమునకు తయారుగా నున్నవి వి వి సుబ్బరాజు కోడూరు పోస్టు (కడప జిల్లా)

Leprosy & Leucoderma,

Acute or Chronic Partial or Total and whatever the Cause may be cured radically and permanently in four weeks Guaranteed cent per cent success Particulars on request

KAMALA WORKS,
PANCHPOTA, WEST BENGAL

ఆరోగ్యసూత్రముల ననుసరించి తయారు చేయబడినవి
క్రుంతి శుచికరమైనవి
7 పౌన్డ్ టిన్నులలో దొరకును



ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులోనే వుండవలెను.

హెచ్చు రాబడులు
స్వల్ప ప్రీమియములు

కష్టపడ్డదైన నిశ్చయంతో విశేషమైన పెట్టుబడుల సహాయంతో మీకు స్వల్పప్రీమియములు, హెచ్చు రాబడులు ఇవ్వగల్గుతున్నాము

భవిష్యత్తుకొరకు మీరు కోరదగు ఏర్పాటై జీవితమంతా 25 ఏండ్లనుండి నమ్మకం 'ఆంధ్రా' వి అనేక ఇన్సూరెన్సు స్కీములు గలవు

ప్రస్తుత వ్యాపారం రు 7½ కోట్లు
ఆస్తులు రు 1½ కోట్లకుపైన

• జీవితము • అగ్ని
• మోటారు • సముద్ర యానము

ది ఆంధ్రా
ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్
హెడ్ ఆఫీసు మచిలీపట్నం

మద్రాసుబ్రాంచి: ఆంధ్రా ఇన్సూరెన్సు బిల్డింగ్సు తంబుచెట్టివీధి. జి టి మద్రాసు
ఇంకనూ అనంతపురం, బెంగుళూరు, బెజవాడ, బరంపురం (గంజాం జిల్లా), ఎర్నాకులం, గుంటూరు, సికింద్రాబాద్ (దక్కన్); తిరువాన్కూర్ స్టేట్ వాల్తేరు వగయిరా



దీనితో దంతములు మెరియును మిక్కిలి పరిశుభ్రముగా యుండును
పెద్దసైజుకు తీసుకొన్నచో వెలతక్కువ

కుష్ఠు * బొల్లి

బగైరా చేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు, గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం జి వి రెడ్డి అండ్ కో, "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ గోదావరి

దుకాణోద్యోగుల చట్ట సవరణకు ఆలోచనలు

లేబరుకమిషనరు అదనపుఅధికారాలు

మదరాసు, అక్టోబరు 23 దుకాణాలు ఎస్టాబ్లిషుమెంట్సు చిట్టం 41 వసెక్షను సవరించుటకు మదరాసు ప్రభుత్వకవారు ఆలోచిస్తున్నారని తెలియుచున్నది

ప్రస్తుతమున్న చట్టం ప్రకారం యజమాని తన నౌకరును లేక ఉద్యోగిని తొలగించినచో ఆ నౌకరు లేబరు కమిషనరకి ఫిర్యాదు చేసుకొనిన యడల కమిషనర్ చెప్పే తీర్పు ననుసరించి యజమాని ప్రవర్తించాలి అట్లు చేయక ఉల్లంఘించినచో నష్టపోయిన ఉద్యోగి కార్మికశాఖ అధికారులకు అపీలు చేసేవారు యజమానిపై కేసు పెట్టి జరిమానా విధించబడు చున్నది ఈ 7 జరిమానా శిక్ష యజమానులకు చాలదని ఎక్కువ శిక్ష విధించాలని కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విన్నవించుకొన్నందున, చట్టం సవరించుట గూర్చి ప్రభుత్వంవారు ఆలోచించుచున్నారు,

రైల్వేకంపెనీ ఉద్యోగులు

పూర్వపు నిబంధనలక్రింద ఉన్నా ఉండవచ్చు

మదరాసు, అక్టోబరు 22 భారతదేశంలో రైల్వేలన్నింటిని ప్రభుత్వనిర్వహణ క్రిందకు తేకమునుపు, రైల్వేకంపెనీ సర్వీసు లందున్న ఉద్యోగులు, 1950 ఏప్రిలు 15 తేదీకి పెర్మనెంటుఅయినవారు, తామిదివరకు పుచ్చుకుంటున్న జీతాలస్కేలులోనే ఉంటే ఉండవచ్చును, లేదా సెంట్రలుకమీషను వారి జీతాలస్కేల్సులో చేరవచ్చును ఒకసారి నిర్ణయంచేసుకున్నాక మార్చ వీలుండదు అని ఇండియా ప్రభుత్వమువారు అ భా రైల్వే మెన్సుఫెడరేషను కార్యదర్శికి తెలియచేసిరి ఇపుడు మదరాసులో సమావేశమగుచున్న అ భా రైల్వే మెన్సు ఫెడరేషను జనరలు కౌన్సిలువారు యీ విషయం చర్చించుచున్నారు

ప్రభుత్వమువారు తమ నిర్ణయంగూర్చి వివరములు తెల్పుచు, పెనుక కంపెనీసర్వీసు జీతాలరేట్లు నేరుగువారు సెలవు, కరువుభత్యాలు, యింటద్దె, ప్రావిడెంటుఫండు, విద్యా సౌకర్యాలు యితర అలవెన్సులు, పింఛనున్నగువాటిని అప్పటి సర్వీసునిబంధనల ననుసరించియే పొందగలరని తెలిపిరి తరువాత రావసిన ప్రమోషనులు, సెంట్రలు పే కమిషను అందరికి ఒకరీతిగానూచి ఒసంగబడును

1946 సం॥ జనవరితరువాత కొన్ని ప్రభుత్వేతర రైల్వేలందు జీతాలస్కేలు నిరూపింపబడినవి అట్టివాటిలో ఉద్యోగులజీతాలు సెంట్రలుపే కమిషను రేట్లప్రకారం, యిపుడు పుచ్చుకొనుచున్న అంతస్తుకి పై అంతస్తులో స్కేలు నిర్ణయించి ఒసంగబడును

ఇండెక్సు, కంపెన్సేటరీ అలవెన్సు, గ్రేయిను పాలు సౌకర్యాలు మాత్రం 1950 ఏప్రిల్ 1 తే ప్రకటించిన ప్రకారం అనులు జరుపబడును

8 సం॥ లోపు సర్వీసుగల పింఛను సౌకర్యంగల ఉద్యోగులందరికి ప్రావిడెంటు ఫండు నియమాలు వర్తించును, రైల్వే పబ్లికు సర్వీసు కమిషనువారు అన్ని రైల్వేల సర్వీసులు ఉద్యోగాల తాత్కాలిక ఒకే ప్రమాణమునకు తెచ్చుటకు కృషిచేయుచున్నారు అది పూర్తికాగానే, యిపుడు యీనూచిన ప్రకారం ఎంచుటకు సేవారి సర్వీస్ పంపిణీ విధానం అనులు జరుగును

1950 ఏప్రిల్ నాటికి తాత్కాలిక సర్వీసులో నున్నవారికి రైల్వే రూల్సు సర్వీసు షరతులు విధిగా అనుసరింపబడును

8, 4 వ తరగతి ఉద్యోగులను జనరలు మేనేజరులే నియమించవచ్చును

పై సూచన 67000 మంది రైల్వే పనివారికి వర్తించునని తెలియుచున్నది

బ్రాహ్మణమహాసభ

మదరాసు, అక్టోబరు 22 రాష్ట్రబ్రాహ్మణ మహాసభ 4 వ వార్షిక సమావేశం రసికరంజనీ సభాహాలులో, నిన్న జరిగినపుడు అధ్యక్షులు వి జి రామచంద్రయ్యరుగారు బ్రాహ్మణులు ప్రభుత్వోద్యోగాలకు దేలాడరాదనియు, బ్రాహ్మణేతరులతో పశ్చాత్తగ నుండవలె నియు, ప్రభుత్వంవారు మతేతర ప్రభుత్వం అంటూ క్రయిస్తవ మహమ్మదీయ దేవస్థానములలో జోక్యం కలుగజేసుకొనుటమాని హిందూధర్మ దేవసంస్థలనుమాత్రం తాము నిర్వహించుటకై చట్టంచేయుట న్యాయంకాదనియు చెప్పిరి

ద్రవిడకజగంవారు బ్రాహ్మణులమీద ద్వేషం పుట్టికొల్పుట ఎక్కువయినందున, వారి నరికట్టాలని ఈ విషయమున ఇండియా ప్రధాని ఒక ప్రకటనచేయుట అవసరమనిరి

ఎ ఆర్ వి ఆచారిగారు జాతీయ పతాకమును ప్రతిష్ఠించుచు యీ సభ ప్రత్యేక సంఘసభ కాదనియు, బ్రాహ్మణులందరిలో ఐకమత్యం పెంపొందించుట ముద్దేశింపబడినదనియు చెప్పిరి కె ఎస్ రామస్వామి శాస్త్రిగారు సభను ప్రారంభించుచు, బ్రాహ్మణులు జాతీయాభివృద్ధికి పాటుబడాలనిరి

ద్రవిడకజగందర్యను ఖండించుచు, కమ్యూనలు జి ఓ రద్దుచేయాలని, ఉత్తర దక్షిణ భారతదేశముల సఖ్యత పెంపొందించాలని పేదబ్రాహ్మణులకు అనాథశరణాలయాలు స్థాపించాలని, సంస్కృతపఠనం అధికం చేయాలని కోరుచు తీర్మానించబడెను

ఎల్ ఎస్ మణిగారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనెట్ సభ్యత్వం

వాల్తేరు, అక్టోబరు 17 నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గంనుంచి జిల్లా బోర్డు సభ్యుడు కేవిరెడ్డి లక్ష్మీరెడ్డిగారు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనెట్ సభ్యుడుగా ఎన్నికైనట్లు రిజిస్ట్రారు ప్రకటించారు

కె మాధవమీనన్‌గారు

మద్రాసు విద్యామంత్రి కె మాధవ మీనన్‌గారు నిన్న మద్రాసు ఇల్లారు వారు సంస్థానంలో 19 వ తేదీ నుండి ఉన్నారు ఈ కాలంలో వారు అజంతా ఎల్లోరాగుహలు దర్శించారు

రాజేంద్రసింగ్‌జీ

మదరాసు, అక్టోబరు 23 భారత సేనాధిపతి లెఫ్ జనరలు రాజేంద్రసింహజీగారు మంగళవారం మదరాసు వచ్చి బుధవారం ఆర్కోణంపోయి గురువారం విమానంలో విశాఖపట్నంవెళ్లి సాయంకాల మదరాసునకు తిరిగివత్తురు శుక్రవారం పాండిచేరీ పోయి, శనివారం రాత్రి పూనాకు బయలెదరు

ద్రవిడకజగం వాలంటీర్ల అరెస్టు

మదరాసు, అక్టోబరు 23 ద్రవిడకజగం వాలంటీరులు 5 గురు శనివారంనాడు 4 గురు ఆదివారంనాడు ఆర్యభవనం వద్దను చులారాం దుకాణం వద్దను పికెటింగు చేయగా నిర్బంధించబడిరి రేపు రాజగోపాలాచారి లాక సందర్భమున వీరు నలజండాలు చూపనిశ్చయించినట్లు తెలియుచున్నది

రైల్వేలోసలహాల పరిశీలన సంఘములు

మదరాసు, అక్టోబరు 22 రైల్వేబోర్డు వుత్తర్వుల ననుసరించి సభ్యులనుండి సిబ్బంది నుండి జనసామాన్య నుండి అంశ్లే సలహాలు బగైరాలను పరిశీలించుటకు యం యస్ యం యస్ ఐ రైల్వేపరిపాలనలు స్థాయి సంఘములను ఏర్పాటు చేసియున్నదని పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు తెలుపుచున్నారు ఈకమిటీలలో రైల్వేలోని సీనియర్ టెక్నికల్ ఉద్యోగుల నుండివచ్చె సలహాలను కొత్తమార్పుల నూచనలను పరిశీలించి కనుగొనబడిన కొత్తమార్పులను ప్రదర్శించుటకు అవకాశమిచ్చెదరు వీరు సాధారణముగ ప్రతినెలా సమావేశమయ్యెదరు రైల్వేలకు సంబంధించి సూచనలు చేయుగోరువారు తమసూచనలను మదరాసు తిరుచిరాపల్లి జనరల్ మేనేజరు కార్యాలయములలోని స్టాండింగ్ స్క్రీనింగ్ కమిటీ కార్యదర్శికిపంప వలేనని ప్రకటించిరి

అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరుల సభ

మదరాసు, అక్టోబరు 23 మదరాసు రాష్ట్ర అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరుల సభ నిన్న మధ్యాహ్నం హైకోర్టులో ఎ ఎస్ శివకామినాథన్, అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరు, అధ్యక్షతన జరిగెను హైకోర్టు న్యాయమూర్తి ఎ ఎస్, పి అయ్యరు గారు సభా ప్రారంభోత్సవం జరుపుచు, అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరులు తమ ఉద్యోగ నిర్వహణమునందు అనుసరించ వలసిన ఉన్నతాదర్శములను వివరించుచు, వారి జీతాలు, పించనులు ఉద్యోగ స్థిరత్వం గూర్చిన యిక్కట్టుల గూర్చి అధికారులు తప్పక పాటు భూరితో ఆలోచింప గలరని అధ్యక్షులు ఉద్యోగ కార్య నిర్వహణకు జీతాల కొరత మున్నగు యిక్కట్టులకు ఎట్టి సంబంధం పెట్టకోకుండా పని చేయాలని హెచ్చరించిరి

సంఘాధ్యక్షులు ఎన్ శివరామ కృష్ణనుగారు, స్వాగతోపన్యాసము నందు, న్యాయశాఖ విభిజనవల అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరులకు చాల అశాంతిగం కలిగిందనియు, ప్రమోషను అవకాశాలు లేకున్నచో తృప్తిగా పనిచేయుట కష్టమనియు తెలిపిరి

పబుడివిజనలు మేజస్ట్రేటు ఖాళీలు నింపునపుడు సగంవంతు, జిల్లా ముసఫబు పనులలో 80% వంతు అసిస్టెంటు పబ్లికు ప్రాసిక్యూటరులకు ప్రత్యేకించాలని సభలో తీర్మానించ బడెను జిల్లా ముసఫబు కనీస వయస్సు ప్రమాణం 40 నుండి 45 కి పెంచాలి అ ప్రాసిక్యూటరులందరికి ఒకే మాదిరి రూ 250-15-400 క్రమం నిర్ణయించాలని తీర్మానించ బడెను

ఎం. నరసింహాచారి గారు (చిత్తూరు) వందనము లర్పించుటతో సభ ముగిసెను

కళావంతుల విద్యాసంఘానికి లక్ష్మీరాజ్యం విరాళం

చెన్నపట్నం, అక్టోబరు 21 ఆంధ్ర కళావంతుల విద్యా సంఘ హాస్టలు నిర్మాణము నిమిత్తం ప్రసిద్ధ ఆంధ్రతార శ్రీమతి కె లక్ష్మీరాజ్యంగారు రు 1001/ విరాళము ఇచ్చినారు యీ సంఘము తరపున కార్యదర్శి ఎం వెంకటరత్నంగారు ఆమెకు కృతజ్ఞతా వందనము లర్పించుచున్నారు

త్యాగరాయనగరు యువజన సంఘ కళాశాఖ

పైసంఘంయొక్క కళాశాఖను విజయదశమినాడు శ్రీదేవి ప్రసాదరాయచౌదరిగారు తెరచిరి కళశున్నది ప్రతిమానవుని యందు గలదనియు, అదివారివారి చర్యలద్వారా బయటపడును దానిని వృద్ధి పరచుటకు యిటువంటి సన్నిధులతో డ్వడగలదనియు వారు చెప్పిరి సంఘాధ్యక్షులు ఎల్ వి ప్రసాదుగారు, సభకు అధ్యక్షత వహించిరి, మనం పరికుభ్రంగా నుండుట, దుస్తులు వేయుట, మాట, పాట నటనతీరు లన్నింటి యందు కళ లదనియు, విద్యకళలను ప్రోత్సహించుకు ప్రతివారు తమనిత్య జీవితంలో వేకృషి చేయ వచ్చునియు తెలిపిరి

ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు సమర్పించటానికి సన్నాహం

తెనాలి, అక్టోబరు 17: గుంటూరు జిల్లా పత్రికా రచయితలసంఘ కార్యవర్గ సమావేశము వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను మొన్న నిక్కడ జరిగినది. జిల్లా సంఘ మహాసభ గుంటూరులో డిశంబరులో జరుపుటకు తీర్మానించిరి ప్రతికా రచనకు సంబంధించిన సోర్సును తయారుచేసి ఆంధ్ర విశ్వకళాపరిషత్తుకు పంపుటకు గాను గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, పి, వి కుటీబ్బారావు, బి పోరు యాజులు ఆవుల గోపాలకృష్ణమూర్తిగార్లతో ఉపసంఘమును ఏర్పాటుచేసిరి

జి వి పున్నయ్యశాస్త్రి, జమినివమ్మాళి వారు వావిలాల గోపాలకృష్ణయ్యగార్లను ఢిల్లీలో జరుగబోవు ప్రతికా రచయితల ఫెడిరేషన్ మహాసభకు డెలిగేట్లుగా ఎన్నుకొనిరి ఆవుల గోపాలకృష్ణమూర్తి గారు కార్యవర్గ సభ్యులకు తేనీటి విందొసంగిరి

ఆంధ్రలో హిందీ సౌహార్ద్రసంఘ సభ్యుల పర్యటన

విజయవాడ, అక్టోబరు 22 ఆంధ్రరాష్ట్ర హిందీప్రచార సంఘ కార్యదర్శి ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు యిట్లు ప్రస్తుస్నారు

అఖిల భారత హిందీ సాహిత్యదక్షిణ్ భారత దక్షిణదేశంలో పర్యటనచేస్తున్న హిందీ సౌహార్ద్రసంఘ సభ్యులు ఈ క్రింది కార్యక్రమము ననుసరించి ఆంధ్రదేశంలో పర్యటించెదరు హిందీప్రచారకులు, విద్యార్థులు, భాషాభిమానులు యీ కార్యక్రమమును జయప్రద మొనరించగోరెదను

అక్టోబరు 28 నచిత్తూరు, 29 వ తిరుపతి 30 తెనాలి, 31 గుంటూరు, నవంబరు 1 బెజవాడ

భీమవరంతాలూకా కాంగ్రెసు కార్యాలయము మార్పు

భీమవరం, అక్టోబరు 21 భీమవరం తాలూకా కాంగ్రెసుకార్యాలయము క్రాపులోను సొసైటీభవనమునుండి గ్రామోద్యోగుల భవనమునకు మార్చబడింది

అమలాపురం తంతి తపాలా ఉద్యోగుల సమావేశం

అమలాపురం, అక్టోబరు 16 అఖిలభారత తంతి తపాలా బంట్రోతులు, క్రింది తరగతి గుమస్తాల సంఘస్థానికశాఖ సభ్యులు సమావేశమైనారు ఎస్ సూర్యనారాయణగారు అధ్యక్షుడుగాను, కె వెంకన్నగారు ఉపాధ్యక్షుడుగాను, యస్ సూరన్నగారు కార్యదర్శిగాను, యం సుబ్రహ్మణ్యంగారు సహాయ కార్యదర్శిగాను, టి వి రాఘవయ్యగారు కోశాధికారిగారు ఎస్ కె న్నాను ఎక్స్ట్రా డిపార్ట్‌మెంటు ఉద్యోగుల పేతనాలు కరవు బత్తెములు హెచ్చించమని ప్రభుత్వాన్ని కోరటం మొదలైన విషయాలలో కొన్ని తీర్మానాలు చేశారు

మత్తు మందు కలిగివున్న నేరం

క్రొత్తపల్లి గ్రామమునసబు అరెస్టు

నూజివీడు, అక్టోబరు 18: క్రొత్తపల్లి గ్రామమున బుగడ్డే వీరరాఘవయ్యగారివద్ద మత్తుమందు కలిగించే "క్యారాఫీల్" అనేమందు 16 ఔన్సులు నిలువఉన్నదన్న ఆరోపణపై వారిని స్థానికప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులుగారు అరెస్టుచేశారు స్వ వి

అస్సాం సహాయ నిధికి నెల్లూరునుండి విరాళాలు

నెల్లూరు, అక్టోబరు 23 అస్సాంభూకంప బాధితి సహాయనిధికి నెల్లూరుజిల్లాలో ఇప్పటికరకు రు 1517 ల విరాళం సేకరించబడింది జనాబ్ సౌదాగర్ మహబూబ్ ఖాన్ సాహెబ్‌గారు రు 500 లు, తిక్కవరపు రామిరెడ్డిగారు రు 250 లు, ఎ బాలకృష్ణరెడ్డిగారు రు 116 లు, వి పంజీవరెడ్డిగారు 25 లు, నెల్లూరుజిల్లా రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులు రు 25 లు విరాళము లిచ్చినారు. లోగడ సేకరింపబడినది రు 601 లు

అస్సాం భూకంప బాధితుల సహాయనిధికి కృష్ణాజిల్లా బోర్డువారు రు 1116/-, ఎలమంచిలి ఉంగుటూరు, పెడన, ఇంగుపల్లి, కోడూరు, కైకలూరు, పెనుగంచి ప్రోలు బోర్డు హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు రు 118-4-0 లవిరాళము లిచ్చారు విజయవాడ తాలూకా కాంగ్రెసువారు రూ 25/-లు ఇచ్చారు

నూజివీడు పంచాయితీ బోర్డువారు రూ 200/ లు

నల్గొండజిల్లాలో రష్యా ఫిలింపై నిషేధం

సికింద్రాబాద్, అక్టోబరు 28 నల్గొండ జిలాలో శాంతిధ్రర్తల రక్షణదృష్యాను, ప్రజల శ్రేయస్సు దృష్యాన 'వారియర్ ఆఫ్ రష్యా', 'ట్రైంఫ్ ఆఫ్ యూత్' అన్న రష్యా ఫిలిములను ప్రదర్శించరాదని నిషేధిస్తూ జిల్లా సివిల్ పరిపాలనాధికారి ఉత్తరువు చేశారు

పత్రికారచన పార్శ్వ ప్రణాళిక

ఆంధ్రవిశ్వ కళాపరిషత్తుకు సమర్పించటానికి సన్నాహం

తెనాలి, అక్టోబరు 17: గుంటూరు జిలా పత్రికా రచయితలసంఘ కార్యవర్గ సమావేశము వావిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతను మొన్న నిక్కడ జరిగినది. జిల్లా సంఘ మహాసభ గుంటూరులో డిశంబరులో జరుపుటకు తీర్మానించిరి ప్రతికా రచనకు సంబంధించిన సోర్సును తయారుచేసి ఆంధ్రవిశ్వకళాపరిషత్తుకు పంపుటకు గాను గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, పి, వి కుటీబ్బారావు, బి పోరు యాజులు ఆవుల గోపాలకృష్ణమూర్తిగార్లతో ఉపసంఘమును ఏర్పాటుచేసిరి

జి వి పున్నయ్యశాస్త్రి, జమినివమ్మాళి వారు వావిలాల గోపాలకృష్ణయ్యగార్లను ఢిల్లీలో జరుగబోవు ప్రతికా రచయితల ఫెడిరేషన్ మహాసభకు డెలిగేట్లుగా ఎన్నుకొనిరి ఆవుల గోపాలకృష్ణమూర్తి గారు కార్యవర్గ సభ్యులకు తేనీటి విందొసంగిరి

గుమాస్తాకు ఎక్జిక్యూటివు ఆఫీసరు పదవి

నిడదవోలు, అక్టోబరు 18 స్థానికబోర్డు హైస్కూలులో గుమాస్తా పనిచేయుచున్న వీరాస్వామినాయుడుగారిని ఈ పూగ పంచాయితీ బోర్డు యెక్జిక్యూటివ్ ఆఫీసరుగా నియమించిరి

తెనాలి తాలుకా బేపూచీనూలు రేషను సలహాసంఘం

తెనాలి, అక్టోబరు 17 ఈ తాలుకాలోని చేనేత మగ్గములను, చేనేత పారిశ్రామికులను అంచనా వేసే నిమిత్తం గుంటూరుజిల్లా కలెక్టరుగారు ఈ క్రిందివారిని బేపూచీనూలు రేషన్ సలహాసంఘ సభ్యులుగా నియమించారు. అధ్యక్షుడు - చిట్టూరి రామలింగారు, సభ్యులు - కారంపూడి వీరరాఘవులు, అళ్ళ చలమదాసు జొన్నాదుల రాములు, వంపుగాళ్ళ సుబ్బయ్య, జొన్నాగులు సుబ్బారావు, దామర్ల నాగేశ్వరరావు కాడిపత్తి వీరయ్య అనుదు సుబ్బారెడ్డిగార్లు (స్వ వి)

కళ్యాణదుర్గం తాలూకా శాంతిసమితి ఏర్పాటు

కళ్యాణదుర్గం, అక్టోబరు 15 తాలుకా శాంతికాముకులు బి ఎర్రస్వామిగారి అధ్యక్షతను సమావేశమైనారు అనంతపురం జిల్లా శాంతిసమితి అధ్యక్షుడు టి లక్ష్మీనారాయణగారు ఉపన్యసించారు తాలూకా శాంతి సమితికి బి ఎర్రస్వామిగారు అధ్యక్షుడుగాను జక్కా ఆంజనేయులుగారు ఉపాధ్యక్షుడుగానూ, కె అయ్యణ్ణిగారు కార్యదర్శిగానూ, జనాబ్ ఇబ్రాహీం బు సహాయ కార్యదర్శిగానూ, బి హరిజన రామప్ప, టి రోజ సాహెబు, బి హంపన్న, పి ఈశ్వరప్ప యల్ లింగణ్ణ, టి ఖాజాహుసేన్ సాబు, ధంగి రామప్ప గార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు

నూజివీడు పంచాయతీబోర్డు సమావేశం

నూజివీడు, అక్టోబరు 16: స్థానిక పంచాయతీబోర్డువారు నేడు సమావేశమై వన మహోత్సవం సందర్భంలో నాటిన మొక్కల పోషణకు అదనపు 108 విద్యుద్దీపములను వీదులలో నేర్పరచుటకూ నెలకు రు 80ల వేతనం మీద ఒక జీతగానిని నియమించటానికి, నేతాజీ చౌకులో కొత్తపాదరస విద్యుద్దీపమును రు 150/-ల వ్యయంతో ఏర్పరచటానికి తీర్మానించారు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు జరిపించిన సందర్శనలో మరమ్మతులను పరిశీలించిన తరువాతనే అందుకైన ఖర్చుకు అంగీకరించ తీర్మానించారు

శ్రీ సీతారామనామ సంకీర్తనసంఘం

గుంటూరు, అక్టోబరు 21 శ్రీ సీతారామనామ సంకీర్తన సంఘమువారు 15 వ తేదీ ఉదయం 7 గంటలనుండి 16 వ తేదీ ఉదయం 7 గంటలవరకు ఉప్పలపాడు, వెంకటకృష్ణాపురం, కొత్తపేట, కొలకలూరు, నందివెలుగు, తెనాలి, బాపట్ల నూడి, వారాకోదూరు, చేబ్రోలు, రెడ్డిపాలెం గ్రామాదులయందు దేవీ నవరాత్రుల సందర్భమున భగవన్నామ ప్రచారము గావించారు ఉపన్యాసము లొసంగి, ప్రస్తుతము కళకళాళ్యానమునకు నైతిక, ధార్మిక ఆధ్యాత్మిక జీవితాభివృద్ధి అవసరమని ప్రబోధించారు

ఆస్థానకవికి సన్మానం

విజయవాడ, అక్టోబరు 22 మదరాసు ప్రభుత్వ స్థానాంధ్రకవి మహామహోపాధ్యాయ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారునిన్న ఆంధ్రదేశంలో ప్రప్రథమముగా స్థాపించబడిన ఫిల్మ్ ప్రొడ్యూసింగు డిస్ట్రిబ్యూటింగు కంపెనీ వారి సరస్వతీటాకీసు కార్యాలయమునకు విచ్చేసినారు వారిని ఆఫీసు మేనేజింగు డైరెక్టరు, సెక్రటరీగారలు గౌరవించి, సన్మానించారు

మేడూరులో హైస్కూలు స్థాపనకు ప్రయత్నం

విజయవాడ, అక్టోబరు 18 గన్నవరం తాలూకా మేడూరులో వచ్చేసంవత్సరం హైస్కూలు స్థాపించటానికి కృషిజరుగుతున్నట్లు తెలుస్తున్నది గత సెప్టెంబర్ నెలఖరున గ్రామస్థులు, గుళ్ళపల్లి కుటుంబరావు, యలమంచిలి రామమోహనరావు, జలమూత్రం యజ్ఞనారాయణ, మాగులూరి సత్యనారాయణ, సూర్యదేవర కృష్ణారావుగారలు మరికొందరితో—ఒక ప్రత్యేక సంఘం ఏర్పరచుకొన్నారు. రామమోహనరావుగారు హైస్కూలుకోసం ఎకరంస్థలం ఇవ్వ వాగ్దానము చేసినట్లుకూడా తెలుస్తోంది. గ్రామస్థుల దగ్గరనుంచి, చందాపు రూ 30,000/ లు సేకరింప సంఘంవారు నిశ్చయించారు పరిచాయితీ బోర్డువారు తక్షణమే రూ 10 వేల విరాళం ఇవ్వటానికి ప్రభుత్వానుమతిని అర్థించారు (స్వ వి)

రాజమహేంద్రవరంలో రాఘవకలాసమితి

రాజమహేంద్రవరం, అక్టోబరు 21 డాక్టరు లంక సుందరంగారు నిన్ననిక్కడ రాఘవ కళాసమితి ప్రారంభోత్సవం జరిపిరి కళాభివృద్ధికి అనుసరించ వలసిన మార్గములనుగురించి, బళ్లారి రాఘవాచారి గారు నాట్యకళకుచేసిన సేవనుగురించి డాక్టరు సుందరం, చామర్ల వెంకటరావు, కోటమర్తి చిన రఘుపతిరావు పైడిమర్రి సత్యనారాయణగార్లు ప్రసంగించిరి సమితివారు రాం రహీం నాటకములోని ఒక అంకమును ప్రదర్శించిరి కార్యదర్శి యాసం రెడ్డి వెంకటరావుగారి వందనములతో కార్యక్రమము ముగిసెను. (స్వ వి)

కొత్తగూడెంకు ఫూల్‌చంద్ గాంధిగారి రాక

కొత్తగూడెం, అక్టోబర్ 23 హైద్రాబాద్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి ఫూల్ చంద్ గాంధీగారు, తమ వరంగల్ జిల్లా పర్యటన సందర్భములో 25 తేది కొత్తగూడెం వస్తున్నారు ఇంట వారు కాలరీ ఆస్పత్రి పరిశీలిస్తారు సాయంత్రం పట్టణ కాంగ్రెస్ కమిటి గాంధీ చౌకులో యేర్పాటుచేయబడిన బహిరంగ సభలోను, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశములోను ఉపన్యసిస్తారు

హోసూరుకు కుమారస్వామి రాజాగారి ఆగమనం

హోసూర్, అక్టోబర్ 23 మద్రాసు ముఖ్యమంత్రి కుమారస్వామి రాజాగారు మొన్న హోసూరుతాలూకా కాంగ్రెస్ సభకు వచ్చియున్నారు ఉదయం 10 30 గం హోసూర్ పరిపరిశోధన కేంద్రమును సందర్శించారు ఆసందర్భములో కేంద్రమునందు శిక్షణ పొందుచున్న విద్యార్థులు మంత్రిగారికి స్వాగతమిచ్చారు మంత్రిగారు ప్రతి విద్యార్థి కళలను అడిగి తెలుసుకున్నారు

మల్లెమడుగు నీటి పారుదల రైతు సభ

కందాడుగ్రామం, అక్టోబరు 20 మల్లెమడుగు నీటి పారుదల రైతు మహాసభ చంద్రగిరి తాలూకా గుత్తివారిపల్లెలో ఈ 16-న మూ వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగెను ఎన్ వెంకటప్పనాయుడు, కె రెం సుబ్బారెడ్డిగార్లు పాల్గొనిరి, సభకు ముందు మరమ్మత్తు కాలువద్దకుపోయి అందరు పనిని పరీక్షించి వచ్చిరి మల్లిమడుగు సప్లయిచానలు మరమ్మత్తు పనిలో లోపములు పరిశీలించవలెనని సప్లయి చానలుకు వేసిన అడ్డకట్టను త్వరలో తొలగింపవలెనని అనుకట్ట నిర్మాణము విషయములో తూర్పు రైతులు లేవనెత్తిన ఆటంకము సరిగాదని గాన అనుకట్ట పని జరిగించవలెనని ప్రభుత్వముతోగాను ఈ విషయములో తగినచర్యలు జరిగించ అధ్యక్షునికి సర్వాధికార మివ్వడమైనది

పశ్చిమ గోదావరిజిల్లాలో పసులూరి కోదండరామయ్యగారి పర్యటన

పోలవరం, అక్టోబర్ 22 శ్రీ పసులూరి కోదండరామయ్యగారు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలోని సుమారు 35 గ్రామములలో ఈ నెల 8 నుంచి నిన్నటివరకు సంచారముచేసి బహిరంగ సభలలో వామపక్ష కాంగ్రెసు తీర్మానములను, నియోజక వర్గముల యొక్కయు, పార్లమెంటులోని నియోజకవర్గముల యొక్కయు, విషయములు ప్రచారము గావించినట్లు పోలవరం చేరారు. ఇచ్చటినుండి మద్రాసు వెళ్లి 24 వ తేదీనుండి సమావేశమయ్యే నియోజకవర్గ విచారణ సంఘము యెదుట తమ సంచార ఫలితముగా ప్రజలనుండి తెలుసుకొనిన విషయములను వారికి తెలిపెదరు 27 వ తేదీన మద్రాసునుండి బయలుదేరి భద్రాచలం, నూగూరు తాలూకాలలో సంచారము చేయుచు ఒకటి వెళ్లుదురు

నిడదవోలుకు రాక

నిడదవోలు, అక్టోబరు 16 భారత పార్లమెంటు సభ్యుడు పసులూరి కోదండరామయ్యగారు యిక్కడకు విచ్చేసిరి పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు బహిరంగస

మైసూరు పబ్లిక్ సర్విస్ కమిషనరు ఆఫీసు,

"యునైటెడ్ యిండియా" బిల్డింగ్సు, బెంగుళూరు.

17-10 50 తేదీ నోటిఫికేషన్ నం 6183/PSC - 27-50-20

తెలుగు లెక్చరర్ ఉద్యోగము

మైసూరు యూనివర్సిటీలో ఒక తెలుగు లెక్చరర్ ఉద్యోగమునకు అర్హత గల మైసూరీయులనుండియు, మైసూరీయులు కాని వారి నుండియు, దూప్లికేటులో దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులో పేరు, అడ్రెసు, తండ్రిపేరు, వృత్తి, జాతి, కులము, తెగ, పుట్టిన తేదీ, స్థలము, అర్హతలు, ఉన్నయెడల పూర్వపు అనుభవము, పర్విసు, మున్నగు వివరములకు తెలుపవలెను

అర్హతలు: (1) ఆప్షనల్ సబ్జెక్టులలో ఒకటి తెలుగుగావున్న బి ఏ, మొదటి తరగతి లేదా (2) తెలుగు మేజర్ సబ్జెక్టుగా వున్న బి ఏ, (ఆనర్సు), రెండవ తరగతి లేదా (3) రికగ్నైజు కాబడిన యూనివర్సిటీలో యే యితర సమానమైన పరీక్ష ప్యాసైగాని యుండవలెను

తెలుగు మేజర్ సబ్జెక్టుగా వున్న బి ఏ (ఆనర్సు) మూడవ తరగతి గ్రాడ్యుయేట్లు గూడ దరఖాస్తు పెటుకొనవచ్చును ఉద్యోగమునకు అంతకంటె హెచ్చు అర్హతలు గల అభ్యర్థులు లభింపనప్పుడే వారి దరఖాస్తులు విచారింపబడును

జీతము: రు 100-10-150 ల గ్రేడులో నెలకు రు 100/-ల జీతము ఎన్నుకొన్న అభ్యర్థి నియామకపు తేది నుండి రెండు సంవత్సరములవరకు, ప్రొబేషన్ మీద వుండును ప్రొబేషన్ కాలపరిమితికి నెలకు రు 100/-ల జీతమున్ను, రూల్సు ప్రకారము డియర్ నెస్ అలవెన్సున్ను యివ్వబడును అభ్యర్థిని యెన్నుకొనుటలో, లభించిన యెడల, మైసూరీయులకు ప్రాముఖ్య మివ్వబడును

దూప్లికేటులో ప్రతి దరఖాస్తుకు ఒక రూపాయి రుసుము నిర్ణయింపబడినది "Other Receipts under 4 Miscellaneous XIII Miscellaneous" హెడ్డు క్రింద మైసూరు గవర్నమెంటు ట్రెజరీలో రుసుము చెల్లించి, సదరు ట్రెజరీ రశీదును దరఖాస్తుతో జతపరిచి పంపవలెను

దరఖాస్తు ఫారములో దినవు వివరములను గూడ తెలుపవలెను —

(1) నిర్ణయించిన రుసుము ఒకరూపాయి ట్రెజరీలో చెల్లింపబడినదా, చెల్లింపబడినచో, ట్రెజరీ పేరు, స్థలము విస్పష్టముగా తెలుపవలెను

(2) ట్రెజరీ రశీదు దరఖాస్తుతో జతపరుపబడినదా

ట్రెజరీ రశీదులో "On what account" హెడ్డు క్రింద, ఈ నోటిఫికేషన్ నంబరు, పోస్టు ఉద్యోగముయొక్క పేరూ తెలుపవలెను

మైసూరు స్టేటుకు వెలుపల నివసించుచున్న అభ్యర్థులు ఈ రుసుము పోస్టల్ ఆర్డరు ద్వారా పంపవలెను ఈ విషయమును గురించి వారి దరఖాస్తులో గూడ తెలుపవలెను

ట్రెజరీ రశీదు గాని, పోస్టల్ ఆర్డరు గాని జతపరిచి పంపని దరఖాస్తు గమనింపబడదు

నిమ్నజాతి అభ్యర్థులు ఈ రుసుము చెల్లింప నవసరములేదు.

యోగ్యతాపత్రముల నకళ్లు (యివి వాపసుచేయబడవు) మున్నగు వాటితో పాటు దరఖాస్తులు సెక్రటరీ, పబ్లిక్ సర్విస్ కమీషనర్, "యునైటెడ్ యిండియా" బిల్డింగ్, బెంగుళూరు అడ్రెసుకు, 1950 నవంబరు 7-వ తేదీలోగా అందులాగున పంపవలెను

మిగిలిన వివరములకు, 5-10-50 తేదీ గల మైసూరు గజెటు చూచుకొనవచ్చును.

అనుమతిని,

(సం.) ఎస్. దేవరాజ్,

సెక్రటరీ, పబ్లిక్ సర్విస్ కమీషనరు, 17-10-50

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

మద్రాసు బొంబాయి మధ్య 1950 నవంబరు 1-వ తేదీనుండి మూడవ తరగతి వసతితో మాత్రమే, వారాని కొకసారి, ఒక జనతా ఎక్స్‌ప్రెస్ నడుపబడును సదరు ఎక్స్‌ప్రెస్ మద్రాసునుండి బుధవారములు బొంబాయినుండి ఆదివారములు బయలుదేరును ఈబండ్లకు సంగ్రహమైన రాకపోకల వేళలు దిగువ తెలుపబడినవి

బొంబాయి-మద్రాసు (దిగువకు చదవవలెను) గం ని		స్టేషన్		మద్రాసు-బొంబాయి (ఎగువకు చదవవలెను) గం ని
మ 12-05	పోక	బొంబాయి	రాక	రా 7-35
సా 8-45	రాక	పూనా	పోక	మ 8-45
సా 4-00	పోక	,,	రాక	,, 8-30
సా. 5-14	రాక	దోండ్	పోక	,, 2-10
సా 5-34	పోక	,,	రాక	,, 1-50
రా. 7 34	రాక	కుర్దువాడి	పోక	ఉ 11-46
రా 7-44	పోక	,,	రాక	ఉ 11-36
రా. 9-15	రాక	సోలాపూర్	పోక	ఉ 10-17
రా 9-40	పోక	,,	రాక	ఉ 9-57
ఉ. 3 00	రాక	రాయ్‌చూర్	పోక	ఉ 4 20
ఉ 3-20	పోక	,,	రాక	ఉ 4-00
ఉ 5-56	రాక	గుంతకల్లు	పోక	రా 1-24
ఉ. 6-11	పోక	,,	రాక	రా, 1-09
ఉ 6-43	రాక	గుత్తి	పోక	రా 12-41
ఉ. 7-08	పోక	,,	రాక	,, 12-16
ఉ. 10-19	రాక	కడప	పోక	,, 8-51
ఉ 10-49	పోక	,,	రాక	,, 8-31
మ. 1-45	రాక	రేణిగుంట	పోక	సా 5-50
మ 2-00	పోక	,,	రాక	,, 5-25
సా. 3-05	రాక	అరక్కోణం	పోక	,, 4-20
సా. 3-17	పోక	,,	రాక	,, 4-00
సా 4-30	రాక	మద్రాసు	పోక	మ 2-50

250 మైళ్లకంటె తక్కువ దూరపు ప్రయాణములలో యీ రైలుబండులలో టిక్కెట్లు జారీ చేయబడవు ప్రయాణమునకు పది రోజులు ముందుగా టిక్కెటు కొన్నయెడల మద్రాసు సెంట్రలులో చోటు రిజర్వు చేసుకొనవచ్చును టిక్కెటు 1-కి రిజర్వేషన్ రుసుము వాలసు అనాలు మద్రాసులోగాని బొంబాయిలోగాని ఎక్కినప్పుడు, ప్రయాణీకులకు రిజర్వు చేయబడిన బండిలో ప్రతి బోగీలోను సీట్లు నంబర్లు వేయబడును రిజర్వు చేయబడిన పెట్టెల కొపాసిటీకి మించి వచ్చిన ప్రయాణీకులకున్ను, మధ్య స్టేషనులనుండి దొరుకు ప్రయాణీకులకున్ను "లగేజ, బ్రేక్" బోగీలలో మూడవ తరగతి పెట్టెలయందు సాధ్యమైనంతవరకు చోటు చూపబడును.

రోజంతా దండే పరిశుభ్రతకు, పరిమళానికి
కేరళ సాండల్‌వుడ్ సబ్బు
SANDAL WOOD
కేరళాపోక ఇన్‌స్టిట్యూట్ కాలికట్
పారిశ్రామిక, వాణిజ్యశాఖ, మద్రాసు ప్రభుత్వము
SISTA & KS 13

'హరిజన క్రైస్తవులను కూడ షెడ్యూల్డు తరగతులలో చేర్చాలి'

ఆంధ్ర క్రైస్తవ మహాసభ తీర్మానాలు

ఏలూరు, అక్టోబరు 21 నూతన రాజ్యాంగములో షెడ్యూల్డు తరగతుల జాబితాక్రింద వచ్చు జాతుల పట్టికలో, ఆంధ్రదేశమందలి హరిజనులనుండి క్రైస్తవులైనవారిని కూడ చేర్చవలెనని కోరుతూ నిన్న జరిగిన ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవ మహాసభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు

మహాసభ సి ఎం ఎస్ ఆవరణలోని అలెగ్జాండ్రా హాలులో, జాలాది ఇమ్మాన్యుయల్ గారి అధ్యక్షతను జరిగింది ఆంధ్రదేశంలో వివిధజిల్లాలనుండి, సుమారు 400 మంది ప్రతినిధులు వచ్చారు

దాసరి వందనంగారు పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపుటతో సభ ప్రారంభమైనది ఆహ్వాన సంఘాధ్యక్షులు ఫాదర్ కొరిగారు, రిజర్వేషన్ హక్కుకూడా పోగొట్టుకొనిన క్రైస్తవుల భవిష్యత్తు రాబోయే రాజ్యాంగంలో అంధకార బంధురంగా కన్పడుతోంది అన్నారు. అత్యధికంగా సవర్ణ హిందూ నోటర్లుగల నియోజకవర్గాలలో నుండి క్రైస్తవుడైనవాడు ఎన్నుకోబడగలడనే ఆశ అడియాశలగునే మో యన్నారు ఇండస్ట్రియలుల విషయంలోనూ, బడిజీతముల సదుపాయముల విషయంలోనూ, హరిజనులకు హరిజన క్రైస్తవులకు మధ్యనూ జూపబడుచున్న వ్యత్యాసమునకు తగు అసమ్మతి తెలుపుచూ, జాతిమత విరుద్ధులతో సంబంధము లేని లౌకిక ప్రభుత్వములో, ఇట్టి విచక్షణలకు తావులేదని అన్నారు. అనేకచోట్ల హరిజన క్రైస్తవులు అనేక సంవత్సరములనుండి సాగుచేసికొని, అనుభవించుచున్న భూములను లాగికొని, యితరుల స్వబ్బాసుట అక్రమమనీ, ప్రభుత్వ మీ విషయంలో వెంటనే చర్య తీసికొనవలసినదనీ అన్నారు

మహాసభ ప్రారంభించిన రెవరెండు పి ఎస్ అంబేడ్కర్‌గారు హరిజనులవలెనే, హరిజనులనుండి భుక్తాంతరులైన క్రైస్తవ బాలబాలికలకుకూడా సెకండరీ పాఠశాలలో పూర్తి జీతపు మినహాయింపు సౌకర్యము కల్గులాగునమద్రాసువిద్యావిబంధన 22ను సవరింపవలెనన్నారు క్రొత్తగా హైస్కూళ్లుగాని, మిడిలు స్కూళ్ళుగాని స్థాపింప వలెననిన, కొంత మొత్తము ప్రభుత్వంవద్ద డిపాజిటు చేయవలేననే నియమాన్ని, మిషన్ సంస్థలకు వర్తింప చేయరాదనీ, పాఠశాలల భవనములకు ప్రభుత్వం వళపర్చుకొనగల్గుటకు యిటీవల గావించిన శాసనం అనవసరమనీ, అన్నారు

అధ్యక్షులు జాలాది యిమ్మాన్యుయల్ గారు తమ ప్రసంగంలో, అనేక గ్రామాల్లో వేలకొలది క్రైస్తవులు పోటర్ల క్రింద నే చేర్చబడలేదనీ, లేపు రాబోయే ఎన్నికల కొరకు ప్రస్తుతం ఏర్పాటు అవుతున్న ఏకసభ్య నియోజక వర్గాలనుండి, క్రైస్తవ ప్రతినిధులు ఎన్నుకొనబడే అవకాశం రాష్ట్రమొత్తంమీద కనపడదనీ, అన్నారు క్రైస్తవులు తమ హక్కులను నిలబెట్టుకొనవలెననీ, వివిధ విభాగములకు, వివిధమిషనులకు చెందిన క్రైస్తవు లందరూ ఏకమై, బలమగు సంఘ మేర్పర్చు కొనవలసిన అవసరమున్నదనీ, అన్నారు,

దాసరి వందనంగారు మాట్లాడుతూ, యితర ప్రాంతములలోని క్రైస్తవులకూ ఆంధ్ర క్రైస్తవులకూ చాలా వ్యత్యాసమున్నదనీ, మద్రాసు రాష్ట్రంలోని క్రైస్తవులలో అత్యధికభాగము తెలుగు ప్రాంతంలో నివసిస్తున్నారనీ, వీరందరూ నూటికి 99 పాళ్లు హరిజనులలోనుండే మతాంతరులైనవారు గాక, పరిస్థితి, హరిజనుల దీన స్థితికి ఏమాత్రమూ తీసిపోని స్థితిలో ఉన్నదనీ, అన్నివిధములా హిందూ హరిజనులతో వెనుకబడియున్నే ఆంధ్రహరిజన క్రైస్తవులను, పంజాబులోని సిక్కు హరిజనులవలెనే, షెడ్యూల్డు తరగతులలో చేర్చి, వీరికి కూడ ప్రత్యేక సౌకర్యములీయనిచో, వీరు అభివృద్ధి గాంచలేదనీ, అన్నారు

రెవరెండు ఫాదర్ జార్జి, పి లూదర్ పి చార్లెస్, డి. శాంతియ్య, ఎం శాంతయ్య, పాలూ మెన్ బెహరా, బి కృపానందం, కొవాల సూర్యప్రకాశరావు, కొర్రూరు ప్రసాదరావు, కె రామస్వామి మున్నగువారు కూడ మాట్లాడారు అనంతరం హరిజన క్రైస్తవులు పాటి హరిజనులవలెనే, ఆర్థిక, సాంఘిక విద్యావిషయములలో వెనుకబడియున్నారు గనుక, వీరికినీ హరిజనులకునూ, ఏ విషయములోనూ విచక్షణ జూపరాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములను కోరుచునూ, హరిజన క్రైస్తవులను హరిజనులకు వలెనే పూర్తిజీతపు మినహాయింపు ఏర్పాటు అగులాగున, విద్యానిబంధన 22 ను సవరింపవలసినదనీ, హరిజన క్రైస్తవులు పాలుచేసికొని అనుభవిస్తున్న పొరంబోకులు వగైరాలను, ఏ పరిస్థితిలోకూడ వారివద్దనుండి తీసికొనరాదనీ కొల్లేరులోని, జాడలు, గుండములు, హరిజన క్రైస్తవులకు కవులుమీద యివ్వవలెననీ, మున్నగు తీర్మానాలు చేశారు హరిజన క్రైస్తవుల కష్టనిష్ఠురములన్నీ కేంద్ర మంత్రివర్గానికి విన్నవించేందుకుగాను ఒక రాయబారవర్గాన్ని పంపేందుకు కూడా తీర్మానించారు (స్వ వి)

ఆంధ్ర వేద విత్వత్పరిషత్తు

ఏలూరు, అక్టోబరు, 21 ఆంధ్ర వేద విద్వత్పరిషత్తున్నూ, ఏలూరువందలి మార్కండేయ వేద పాఠశాలా పంచమ వార్షికోత్సవమున్నూ ఈ నెల 18 వ తేదీని, మార్కండేశ్వరాలయంలో తిక్కవేదాంతి పూర్వశ్రేణి మండలీక వేంకటలక్ష్మీనరసింహశాస్త్రిగారి అధ్యక్షతను జరిగినవి ఈ సంవత్సరము పరిషత్సభకు 142 రు విద్యార్థ్యవేత్తలు, ఘనాపాఠీలు, విద్వత్సాహితీశ్రులు, పండితులున్నూ, 10 మంది శాస్త్రజ్ఞులనూ, యితర పండితులు 88 మందినీ వచ్చారు వారివారి అర్హతలనుబట్టి ఒక్కొక్కరికి రు 600 నుండి రు 18-0-0 వరకూ సత్కార మొసంగబడెను మొత్తం రు 1321/-వెచ్చింపబడెను ఈ మొత్తంలో ఈపర వేంకట్రావుపంతులు, ఈపర వెంకయ్య పంతులు, మోనర రామకృష్ణరావు, పూరా రామనాథం శ్రేష్ఠిగార్లు తలో రు 150/- కొమ్ము వియ్యన్నశాస్త్రిగారు రు 100-0-0 విరాళ మొసంగియున్నారు (స్వ వి)

ఎన్ జి ఓ లభవన ప్రారంభోత్సవం

ఏలూరు, అక్టోబరు 21 పశ్చిమగోదావరి ఎన్ జి ఓ సంఘంవారు ఏలూరునందు నూతనముగా నిర్మించిన కార్యాలయ భవన ప్రారంభోత్సవము కట్టా సుబ్బారావు గారిచే జరుపబడెను సంఘాధ్యక్షులు బత్తేటి వెంకటరత్నంగా రధ్యక్షత వహించారు సోమంచి లింగయ్య, ఎం కోటయ్య నాయుడు మున్నగువారు ఉపన్యసించారు వచ్చిన అతిథు లందరకూ అల్పాహారము లొసంగబడెను (స్వ వి)

జగ్గయ్య పేటలో నూతన సినిమాహాలు ప్రారంభోత్సవం

జగ్గయ్యపేట, అక్టోబరు 20: ఇక్కడ నూతనంగా నిర్మింపబడిన సరస్వతీ టాకీసుకు నందిగామ తాలూకా తహశీల్దారు రాజగోపాలరావు నాయుడు గారు ప్రారంభోత్సవం జరిపారు ఈ సందర్భంలో ముత్త్యాల సమీర రాజాగారు వచ్చియున్నారు అల్పాహార విందొసగబడినది సంగీత సాహిత్య కళాసంఘ మువారి తరపున డా॥ బసవరాజు గారు పందరత్నములు చదివినారు

జగ్గయ్యపేట సహకార పాలసంఘం

జగ్గయ్యపేట, అక్టోబరు 22: స్థానిక సహకార పాలసంఘము రిజిష్టరు చేయబడినది దీనికి కట్టమూరి సత్యనారాయణ గారు అధ్యక్షులుగను నరెడ్ల రామమూర్తి గారు కార్యదర్శిగను ఎన్నుకొని యున్నారు

కంచికచర్లలో శ్రీచంద్రమౌళి బోర్డు హైస్కూలుభవనం

శంకుస్థాపనోత్సవం

నందిగామ, అక్టోబరు 19 కంచికచర్ల గ్రామంలో శ్రీ చంద్రమౌళి బోర్డు హైస్కూలు నూతనభవన శంఖుస్థాపనోత్సవమును, జెండా ప్రతిష్ఠయును కృష్ణా జిల్లా బోర్డు అధ్యక్షులు కొకాని వెంకటరత్నం గారిచే జరుపబడినది యీ సందర్భమున జరిగిన మహాసభకు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు పేట బాపయ్యగారు అధ్యక్షత వహించారు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యదర్శి కలపాల సూర్యప్రకాశరావు, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు అక్కినేని భాస్కరరావు, తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు లేపాల బుచ్చి రామశేషయ్య, పశ్చిమ కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర్లు, అనుములపాటి గోవిందశర్మ మున్నగువారు విద్యా విషయములను గురించి ఉపన్యసించారు తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు అభివందనములు తెలిపినారు

ఉదయం 9 గంటలకు కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షులు కొకాని వెంకటరత్నంగారిని, పేట బాపయ్యగారిని, 40 జతల కట్టిన ఎడ్లబండిపై పురవీధులుకుండా ఊరేగింపు చేశారు యీ సందర్భమున దమ్మాలపాటి జానకిరామయ్యగారు యీ ఉత్సవానికి వచ్చిన తాలూకాలోని జిల్లాబోర్డు సభ్యులు, గన్నవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్షి కార్యదర్శులు పరమహంస, మొదలుగాగల ప్రముఖులందరికి అల్పాహార భోజనాది ఏర్పాట్లు చేసి, బోర్డు అధ్యక్షులకున్నూ, పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు నూతన వస్త్రములను బహూకరించారు భవన నిర్మాణమునకు ఏర్పాటు చేయబడిన, యీ స్థలమును వీరే ఉచితంగా యిచ్చియున్నారు.

చెన్నపురి ఆంధ్రముది రాజసంఘం

మదరాసు, అక్టోబరు 22 చెన్నపురి ఆంధ్రముది రాజసంఘం ఈ నెల 8-వ తేదీన శ్రీ జంగంటి నాగయ్యరాజు అధ్యక్షతను సమావేశమై ఈ క్రింది కార్యనిర్వాహకులను ఎన్నుకొనిరి.

శ్రీ మామిడి అంజయ్యరాజు (అధ్యక్షుడు) కె రామలురాజు (ఉపాధ్యక్షులు), ఆత్మూరి దానయ్యరాజు (కార్యదర్శి), చెరుకూరి వెంకయ్యరాజు (కోశాధిపతి), శ్రీ పల్నాటి రామయ్య, బోడి పోమయ్య, బోడి వెంకటశాస్త్రి, జంగంటి నాగయ్య, గోగా వెంకట్రాజు, గోగా తిరుపతిరాజుగార్లు సభ్యులుగ ఎన్నికఅయిరి

'అత్యవసరపరిస్థితులలోనే కార్మికులు సమ్మె అస్త్రాన్ని ప్రయోగించాలి'

ఇల్లెందులో వల్లూరి బసవరాజుగారి ఉద్బోధ

ఇల్లెందు, అక్టోబరు 22 గత మంగళవారం రైలులో హైదరాబాద్ అటవీ, కార్మికశాఖా మంత్రులు వల్లూరి బసవరాజు గారు యిచ్చటికి వచ్చారు స్థానిక కాంగ్రెసువాదులు కొత్తగూడెం కాంగ్రెసువాదులు అటవీశాఖ ఉద్యోగులు మంత్రిగారికి ఘనస్వాగతం యిచ్చారు సాయంత్రం బసవరాజుగారు చాకీదార్, గాయబ్ అమీనులు పరీక్షలలో ఉత్తీర్ణులైనవారికి సర్టిఫికేట్లు యిచ్చారు పారెస్టువిద్యార్థుల ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు యిచ్చారు స్పోర్ట్సు గ్రౌండ్‌లో జరిగిన సభలో మంత్రిగారు సర్టిఫికేట్లు పొందిన విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తూ, ప్రభుత్వపు ఆజ్ఞలనుఉల్లంఘించకుండా దేశ సౌభాగ్యంకొరకు కృషిచేసే బాధ్యత మీమీద పడినదని అన్నారు లేనిరుతరువాత కాలనీ కార్మికులు ఏర్పాటుచేసిన సభలో సాయంత్రం 7 గంటలకు ప్రసంగించారు కార్మికులను వ్యతిరేక రాజకీయ పక్షాలు చేసే ప్రచారాలకు మోసపోయి అనవసర ఏమ్మెలకు దిగకూడదని అన్నారు కార్మికులకు సమ్మె ఒక పవిత్రమైన ఆయుధం-యీ అస్త్రాన్ని అత్యవసర పరిస్థితులలోనే ప్రయోగించాలనీ, లేనిచో దానికి విలువపుండదని హెచ్చరించారు

తదనంతరం 7-30 గంటలకు ఇల్లెందు తాలూకా కాంగ్రెసుపక్షాన ఏర్పాటుచేసిన బహిరంగసభలో పాల్గొన్నారు యీ సభకు ప్రజలు 2000 పైచిలుకు వచ్చారు తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పర్సా దుర్గాప్రసాదరావు అధ్యక్షత వహించి, మంత్రిగారు ఉద్యమంలో నిర్వహించిన ప్రముఖ పాత్రను ప్రజలకు ఎరుకపరిచారు పిమ్మట బసవరాజుగారు ప్రజల బాధ్యతలనుగురించి బోధించారు. యీప్రాంతంలో అధికంగాఅడవులున్నవి యీఅడవులు ప్రజలసొత్తు వీటిని అపహరించేవారిని ప్రజలు విధిగా అడ్డుకోవాలి, ప్రభుత్వానికి పోలీసుపైన మిలిటరీపైన కోట్ల రూపాయాలు ఖర్చు అవుచున్నవి యీ ప్రాంతాలలో ముఖ్యంగా మీ గ్రామాలలో తిరుగుచున్న కొద్ది సంఖ్యలోనున్న కమ్యూనిస్టు దుండగులు చేస్తున్న అరాచకాన్ని అరికట్టటంకోసం యింతడబ్బు ఖర్చు పెట్టవలసి వస్తున్నది మీరు వారిని పట్టుకొని ప్రభుత్వానికి అప్పగించబడటం సులభమైన కార్యమని చెప్పారు వరంగల్ జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు బొమ్మకంటి సత్యనారాయణ రావుగారు ప్రజంతా కలసి కమ్యూనిస్టు దుండగులను పట్టియివ్వవలెనని చెప్పారు కొమరగిరి నారాయణరావుగారు కార్మికులు వీరాదాకీయ వ్యవస్థకో సంబంధంలేకుండా కేవలం ట్రేడ్ యూనియన్ పద్ధతులపైనే నడిచే సంఘాలను బలపర్చవలెనని అన్నారు

మరుసటిరోజు ఉదయం 8 గంటలకు కలప వర్తకసంఘంవారిచే ఏర్పాటు చేయబడిన తేనీటి విందులో మంత్రిగారు పాల్గొన్నారు కలప వర్తకసంఘం పక్షాన మంత్రిగారికి ఒక మహాజరు సమర్పించబడింది కొత్తగూడెం నుండి వచ్చిన ఫేదరసంఘంవారు, కలప ముస్తాజర్లు మహాజరును సమర్పించారు ఆ తరువాత బొగ్గుగనులనుచూచి స్థానిక గ్రంథాలయంలో తాలూకా కాంగ్రెసు పక్షంగా ఏర్పాటుచేయబడిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి దయచేసి కార్యకర్తలకు వారి కర్తవ్య బాధ్యతలను గురించి బోధించారు. కొత్తగూడెం కార్యకర్తలు ఫారెస్టు తాలూకు సేవ్యం అవుచున్న భూములు సేవ్యంచేస్తున్న కోయలకు పట్టాహక్కులు కలిగించమని కోరినారు మంత్రిగారు సానుభూతితో విన్నారు మధ్యాహ్నం 3½ గం రైలులో మంత్రిగారు మానకోటకు వెళ్లినారు.

నిరుద్యోగినాటక ప్రదర్శనం

నూర్యాపేట, అక్టోబరు 22 స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థుల యూనియన్ అధ్వర్యంతో బి. వి సత్యనారాయణ పాత్రికుడుగారు రచించిన "నిరుద్యోగి" అను నాటకమును విద్యార్థులు ప్రదర్శించారు ఈ నాటకాన్ని ప్రదర్శించుటకు ప్రోత్సహించి విద్యార్థులకు తమవర్చకత్వంతో కీర్తుణ,ఒసగిన బి. సత్యనారాయణ శాస్త్రి గారు ప్రసంగపాఠాలు మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ గారు మా సహాయ దర్శకులు గానున్నారు. విద్యార్థులు, నటనానుభవం ఎక్కువగా లేకపోయినా చక్కని నైపుణ్యం ప్రదర్శించారు. మాధవరావు పాత్ర ధరించిన రంగారెడ్డి ప్రకంపా పాత్రముగ నటించెను. మాస్టర్ ఎల్వీం చిరంజీవి గంధం సర్వయ్య గారు పాటలు పేతుకుల నానందింప జేసినవి జిల్లా విద్యాశాఖాధికారిగారు నటులను ప్రశంసించారు.

ఎల్లోరా అజంతాలకు నూర్యాపేట విద్యార్థుల ప్రయాణం

నూర్యాపేట, అక్టోబరు 21: నూర్యాపేట విద్యార్థి యూనియన్ తరపు నుండి "ఎల్లోరా అజంతాలకు 50 మంది విద్యార్థులు జట్టు వెళ్లనున్నది. విద్యార్థుల తో కూటా ఉపాధ్యాయులు నూనూ వెళ్లు తారని తెలుస్తున్నది వీరు, రేపు ఆదివారం రాత్రి ఇక్కడినుంచి బయలు దేరుతారు



గంటల పంచాంగం

వికృతి సం॥ ఆశ్వయుజ శు॥ పూర్ణిమ
1950 సం॥ అక్టోబరు 25 బుధవారం
బు॥ పూర్ణిమ రా 2-16 తే 8 58 వర్జ్యం లేదు
బ॥ ప్రథమ అక్టోబరు 26 గురువారం
గు॥ ప్రథమ తె 4 30 అర్వ్ ప 11 31 వర్జ్యం
ఉ 7-5 లి 8 57 పి రా ప 10-14 ల 12-1 కు

ఆంధ్రపత్రిక

ఒరులేయవీ యొనరించిన నరవర,
యప్రియము తనమనంబున కగు బో
నొరులకొనరింపనియీ పరాయణము
పరమధర్మపథిమము కట్లన్.
(మహాభారతము)

వికృతి సం॥ ఆశ్వయుజ శు॥ పూర్ణిమ
బుధవారం

విషిన్‌స్కీ సూచన

బహుళ్యరాజ్యసమితి పతిపదము వార్షికోత్సవ నిరదర్భమున అమెరికా అధ్యక్షుడు నిమితి సర్వసభ్య సమావేశమునందు తన ప్రభుత్వ జైదేశిక విధానమును ఏవరణ చేయుచు అతిముఖ్యమైన ప్రవరణకు చేయనున్నాడని తెలుసుకొని సోవియట్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ మొన్నటి దినము నమితి శాంతి కు తగు నిరంతరమునందు బ్రిటన్, అమెరికా విదేశాంగ విధానములకు ప్రత్యక్షముగ విరుద్ధమగుటగాక, నేటి సంక్షుభిత ప్రపంచము నందు శాంతిని అశాంతించుచున్న దేశము ఒక్క రష్యా యే నని యావత్తు ప్రపంచమును నమ్మింపప్రయత్నించెను. మిగత అగ్రరాజ్యములతో శాంతి సంప్రతింపుల సాగించుటకు రష్యా ఎప్పటికి సిద్ధముగనే యున్నదని, 1947 వ సంవత్సరములో రష్యా అణుశక్తి నియంత్రణకు ప్రతిపాదించిన పథకమును సమితి అంగీకరించిన, రష్యాలో సమితి కమిషన్ ఏ ప్రాంతమునకైనను నిరాటంకముగ వెళ్లి అనుమానము నివృత్తి చేసుకొనవచ్చునని, బ్రిటిష్ విదేశాంగ మంత్రి కోరినట్లు జ్వారబంధములను, యావత్తు తెలులను తొలగించివేయుటకు, రష్యా పథకమును అంగీకరించిన, తమకుగాని తమ నాయకుడు స్టాలిన్‌కుగాని ఎట్టి అభ్యంతరము లేదని స్పష్టము చేసెరి

ట్రూమన్ ప్రసంగానంతరము సిరియా-ఇరాక్ తీర్మానాన్ని అనుసరించి ప్రాక్-పశ్చిమ ప్రతిష్టంభనమును పరిష్కరించుటకు అగ్రరాజ్య పంచక సమావేశము జరుగగలదను విశ్వాసము సమితి వర్గములందు ప్రబలెను ఆ సమావేశము ఫలప్రదమగుటకు మిగత నాలుగు అగ్రరాజ్యములు యెట్టి విధానమును అనుసరింపవలెనో విషిన్‌స్కీ తన ప్రసంగమునందు సూచించియుండెను.

సోవియెట్ విదేశాంగమంత్రి తన ప్రభుత్వ విదేశాంగ విధానమును ఎన్ని అతిశయోక్తులతోనైన ప్రశంసించవచ్చును. కాని బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సుల విదేశాంగ విధానమునుగురించి తమ ఇష్టము వచ్చినట్లు విమర్శించుటగాని, తమ కనుకూలముగ నుండువిధముగ ఆదేశముల విధానములకు అపార్థము కల్గించుటగాని భావ్యము గాదు, రాజనీతిజ్ఞత గాదు.

బ్రిటన్, అమెరికాలు ఒక ప్రక్కన రష్యాతో సరిసమానమైన సైనిక బలమును పొందినగాని రష్యాతో శాంతి సంప్రతింపులు ఫలప్రదము గాదని ప్రకటించుచు, మరొక ప్రక్కన రష్యా శాంతి సంప్రతింపులకు సుముఖముగ లేదని ప్రచారము చేయుచుండిరని, విషిన్‌స్కీ విమర్శించెను. సామాన్యులకు విషిన్‌స్కీ విమర్శ నిహేతుకమైనదైనట్లే కన్పించును శాంతినిగురించి జరుపు సంప్రతింపులలో ఆయుధోత్పత్తికి స్థాన మెక్కడ యను సందేహము కలుగును

కాని బ్రిటన్, అమెరికాలు రష్యా వాగ్దానములను విశ్వసించి ఆయుధ ఉత్పత్తి కార్యక్రమమును విరమించిన 1939 చరిత్ర పునరావృత్తమగుట తథ్యము రష్యా స్థానాలు శాంతి తీర్మానము పైననే అగ్రరాజ్య శాంతి సంప్రతింపులు జరుగవలెనని సూచించుచున్నది అట్లయినచో రష్యా, బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు తమ ఇప్పటి సైన్యమును మూడవవంతుకు తగ్గించవలసియుండును అట్లే తగ్గింపువలన అగ్రరాజ్యముల ఆయుధ బలములు సమము కావు. రష్యా ఉపగ్రహరాజ్యాన్నిస్తే దేశములు సైనిక బలమునకును, అమెరికా బ్రిటన్ తదితర ప్రజాస్వామిక రాజ్యముల సైనికి, ఆయుధ బలమునకును ఇప్పుడున్న వ్యత్యాసము అట్లే యుండును ఈ వ్యత్యాసము తొలగినగాని అమెరికా, ఇతర పశ్చిమ రాజ్యములకు రష్యా దురాక్రమణ యన్న భయము తొలగదు. ప్రతీ దేశమునందును అంతరంగిక శాంతిని నెలకొల్పి కాపాడుటకు ఆవశ్యకమైనంత సైన్యమును మాత్రమే ఆయుధములు కొనవలెనని, అణ్వస్త్రములు తయారీని నిషేధింపవలెనని అగ్రరాజ్యములు అంగీకరించిన ఏ దేశమునందు ప్రజలు తమ ప్రభుత్వములకే నిరపూర్ణ భక్తి విశ్వాసములు కలిగియున్నారో వెల్లడియగుటేగాక, దురాక్రమణ జరుగుటకు తగిన బలము, ఆయుధములు లేకుండియుండును. ఇంతకు మించి, సంపూర్ణాయుధ విసర్జనవినా, శాంతిస్థాపనకు మార్గము లేదు.

'దేశోద్ధరణకు ఇతోధిక త్యాగము చేయాలి'

దేరాడూన్‌లో రాజేంద్రుని ఉద్బోధ

దేరాడూన్, అక్టోబరు 23: స్వాతంత్ర్య పోరాటసమయమున చేసిన త్యాగములకంటె యిప్పుడు భారత మహాజనులు దేశాభివృద్ధికై యెక్కువ త్యాగములు చేయు అవసరమని భారత రిపబ్లిక్ అధ్యక్షులు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు దేరాడూన్ మునిసిపాలిటీవారి సన్మానపత్రమునకు సమాధాన మొసంగుచు చెప్పిరి మునిసిపల్ సంఘమువారును, ఇతర స్థానిక సంస్థలవారును తమ అధికారములను సంపూర్ణముగా వినియోగించి ప్రజలను సుఖవంతులను గాను, సౌభాగ్యవంతులను గాను చేయవలెనని అధ్యక్షుడు ఉద్బోధించెను స్థానిక సంస్థలు ప్రజలను ప్రజాహితి జీవనమునకు తయారుచేయు సంస్థలని, ఈ అవకాశమును ప్రజలు బాగా ఉపయోగించుకొని స్వార్థరహిత బుద్ధితో దేశోద్ధరణకు కృషి చేయవారిని అధిక సంఖ్యాకముగా తయారు చేయవలెనని అధ్యక్షుడు చెప్పెను

కరణాగతి పునరుద్ధరణకై భారత ప్రభుత్వమువారు తాము చేయు గలిగిన దంతయు చేయుచుండిరని, ఇక ముందు కూడ తాము చేయదగినదంతయు చేయుచున్నట్లేకనుండిరని అధ్యక్షుడు చెప్పెను నీతి బాహ్యత యావన్మంది ప్రజలను ఆవేశించినదని అధ్యక్షుడు చెప్పెను ఈనీతి బాహ్యతకు, తదితరులవారు వ్యాపారము నకును, ఈలంచగొండితనమునకును తోడు తోడ పరకు బాధ్యులగు ప్రతివారునువిచారించుకొనవలెనని, ప్రభుత్వోద్యోగులు, ఇతరులు తమ బాధ్యతలను సరిగా నిర్వర్తించవలెనని డా॥ రాజేంద్రప్రసాద్ గారు ఉద్బోధించిరి

దక్షిణప్రాంతీయ హిందూ మహాసభ ఏర్పాటు

చెన్నపురి, అక్టోబరు 23

నవంబరు 26, 27 తేదీన చెన్నపురిలో దక్షిణ ప్రాంతీయ హిందూ మహాసభ సమావేశం జరుగనుందని పూర్వం కలకత్తా హైకోర్టు న్యాయమూర్తులుగా వ్యవహరించిన శ్రీ కాశీనాథ శాస్త్రి హిందూమహా సభాధ్యక్షులు శ్రీ ఎన్ సి చటర్జీ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఈ సందర్భంలో చెన్నపురి హిందూ మహాసభ కార్యదర్శి శ్రీ ఎం. వి. గణపతి చేసిన ప్రకటనలో ఇలా ఉన్నది॥ "చెన్నరాష్ట్రంలోని సమస్యలను పరిశీలించి, కాబోయే ఎన్నికలలో హిందూమహాసభ అవలంబించవలసిన ఎన్నికల ప్రణాళికను నిర్ణయించుటకు ఈ సమావేశంలో తర్కములు జరుగనున్నవి"

చెన్నపురి, తమిళనాడు, ఆంధ్ర, కేరళ, మైసూరు, హైదరాబాదు, తిరువాన్కూరు-కొచిన్ ప్రాంతాలలోని హిందూమహాసభ కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొంటారు.

కాలుకేతు

ప్లానెటరీయం, జేలంటు, జాట్రిన్‌లు, డాలర్లు: ఈ నాలుగు స్థరభాలమధ్య అమెరికా రాజకీయ పక్షులు ఆటలాడుకుంటూవుంటాయి ఈ స్థరభాలను మీరిచిలోయిన వారిని చెడుగుడులో పరిజాటిపోయినవాడిని కట్టినట్లు కడతారు ఇప్పుడు ఈ కట్టడాలతో మనకు ప్రమేయంలేదు గాని, జాట్రిన్‌లతో మాత్రం ప్రపంచ్ ఎక్కువ కొట్టుకున్నది

* * *

డాట్రిన్ అన్న ఇంగ్లీషుమాటకు పెద్దల సిద్ధాంతం అన్న అర్థం చెప్పారు అట్లాగే, మన్రో అన్న అమెరికన్ అధ్యక్షుని 'డాట్రిన్' మన్రోసిద్ధాంతం అయినది. ఆ మన్రో తరువాత, ఇంకా కొంతమంది తిరిగి అమెరికాలో అధ్యక్షులయి ట్రూమన్ 'డాట్రిన్'ల తర్వాత పూనుకున్నారు.

* * *

ఆ మన్రోకి, ఈ ట్రూమన్‌కి ముఖ్య అధ్యక్షుడు గావచ్చి, పోయినవారి శక్తి ఆశ, పాపుంట్లు (ప్రీమ్ మూత్రాలు అని తెలుగు చేసినవున్నారు) డీలులు (ప్రీనికి సరియైన తెలుగుమాట ఇదికా పుట్టలేదు) అనటూ పరిపెట్టుకు పోతూరుగాని, ట్రూమన్ ఒక్కడే, మన్రోతో జోటీ పెట్టుకొని, ఇటలకి, రెండు 'డాట్రిన్'లు అనటే సిద్ధాంతాలు లోగడ మీద జరుగుతూరచి పోరపోకాలు ఇవి ఒకరకదుకు మాంచిదైనవి భావికలవలసినుండు. అమెరికాజగ్రత అటంబాంబులు బాగా సిద్ధపుచేసి కాకినాడు గాని, ప్రపంచశాంతి నిలకడన్నదని పిర్చిల్ అంటే మేధావి పరిణమిదొరికినప్పటికి ప్రపంచిస్తూ పుచ్చటంగూడా స్త్రీ, ఆ జాబులతోపాటు, ఈ డాట్రిన్‌లను గూడా నిలబెట్టి పుంచుకోవడం ఎంతయినా మంచిదని, యెటివారికైనా తటి తీరుతుంది ఆవిధంగానే ఇప్పుడు "ఎనిఫిక్ డాట్రిన్" ట్రూమన్‌కు అట్టి వుంటుంది

* * *

పూర్వం తాను అమెరికా అధ్యక్షుడుగా వున్నకాలమున కొత్తరోజుల్లో ట్రూమన్ ఒక 'డాట్రిన్'ను ప్రపంచించారు అది ఒక ట్రూమన్ డాట్రిన్ ఇప్పుడు, ఫనిఫిక్ డాట్రిన్‌ను ప్రపంచించడానికి పూనుకున్నారు. ఇది రెండో ట్రూమన్ డాట్రిన్ అయితే, వీన్ని రెండవ ట్రూమన్ డాట్రిన్ అనవలెనా, పనిఫిక్ డాట్రిన్ అని పొందుపరచాలో అర్థంకాకుండా వుంది. ఏ కాస్త్రిగా లోపాలన్నా, ఒకే పేరుగల రాజులు రాజ్యములలో నీరహోపశాన్ని పక్కకుండా అంటూ సంభవిస్తే, ఒకటో ఘటనా, రెండో ఘటనా అనడం పరిక్రమే అవుతుంది ఇంగ్లీషు చరిత్ర చదువుకున్న మన అందరికి అది విదితమే. అట్లాగే, ట్రూమన్ ప్రపంచించిన ఈ డాట్రిన్‌లను, రెండో ట్రూమన్ డాట్రిన్ అంటే సరిపోయేదేమో కాని ఇందులో ఒక విశేషం వుంది. నిజంగా దీన్ని రెండో సంఖ్య పటిందని అనుకోవలసివస్తున్నది

ట్రూమన్ డాట్రిన్ అని వుంటే, జనరల్ మెకార్థర్‌కు కోపం వచ్చేది ట్రూమన్, మెకార్థర్ కిద్దరూ కలిసి ఒక్క ద్వీపంలో కన్నబిడ్డలా బతికి, ఈ సిద్ధాంతాని, జనరల్ మెకార్థర్ మనస్సునకు వచ్చిన ఫనిఫిక్ సముద్రం పేరుపెట్టి పూనుకోవడం జరిగిందని మనం అనుకోవలసి వస్తున్నది అంటే ట్రూమన్-మెకార్థర్ దైపాయనం అన్నమాట

* * *

ఏ డాట్రిన్‌నయినా అలు నా అనుట జరపాలంటే, 'డా' కు దీర్ఘమున్నూ 'ట్రి'కు గుడిన్నీ క్రింద 'ట' పత్తున్నూ, పక్కన 'న' కారపు పొల్లున్నూ ఇన్నిటితో సరిపోదు అందులో కొన్ని అంశాలు వుండాలి. ఇప్పుడు ఈ త్రి ట్రూమన్ డాట్రిన్‌లో ఏడుంటే ఏడు అంశాలు వున్నట్లు తేలినవాళ్లు లెక్కకట్టి చెబుతున్నారు ఏడు అని మనచెవిని పడగానే ఇదేమిటిరా లోపలసంఖ్య చెబినపడేం దని పరిక్రమన్నా అనిపిస్తుంది. కాకే, ఈ ఏడు సంఖ్య ఈ అంశాలకు ఎట్లా పట్టిందయిన్నా అని ఆలోచించినా, తేలకుండానే వుంది ఈ సిద్ధాంతాన్ని గూర్చి ఆలోచించిందా, 'పక్' ద్వీపంలో, పెక్ అనే ఇంగ్లీషుమాట మంచి అర్థమేగాని, చెడ్డఅర్థం ఎక్కడా కనపించదు ట్రూమన్ పేరు అట్టి అర్థాన్ని ధ్వనించదు పేరులో వున్న అక్షరాలన్నీ లెక్కవేసినా, అవి ఏడుకోవు మెకార్థర్, పైకిపోయిన, కాకపోయిన త్రి రెండూ గా జట్టు, రోదసీయానికి అతీతుడై వుండాలి అనడమువల్ల మిన్నువిధాలుగా ఆలోచించినా ఈ డాట్రిన్‌కు, ఆ రోదసిసంఖ్యకి ఎట్లా పొసగిందో అర్థంకాకుండా వుంది

* * *

ఇక, ఆ ఈ డాట్రిన్ ఎట్టి అంశాలతో కూడివుందో, చూస్తేగాని, ఈ రోదసిసంఖ్య యొక్క పొసగుబాటు వ్యక్తంకాదు. అందులో కొన్ని సమానా పునరావాసకార్యక్రమాలు, సమానాశాంతిసమాధానాలువున్నాయి సమానా రాజ్యాంగంలాగా, సమానపరం లేనలాగా, ఈ డాట్రిన్ అనేది సమానాలతో కూడివుంది కాగా, సమానాలో వ్యతిరేకతతో ప్రపంచంయొక్క భవిష్యత్తు శాంతిని సెలకొల్పవలసినదానా ట్రూమన్ అనుకోవడం కేవలం ఈ 'సమానా' డాట్రిన్, (అనగా సిద్ధాంతం) ఆ భవిష్యత్తు శాంతికి చాలా ముఖ్యం అని ఆయన భావిస్తున్నట్లు తెలిసిన వాళ్లు చెబుతున్నారు. లోకానికి కావలసింది భవిష్యత్తు శాంతిగాదు, వర్తమానశాంతి వర్తమానంలో శాంతి ఏర్పడితే, భవిష్యత్తులో శాంతి దానిఅంతటదానే ఏర్పడుతుంది వర్తమానాన్ని పురిలికదిలి, భవిష్యత్తు కోసం తాపత్రయంపడటం రోదంపడడమే అవుతుందిగాని, మరొకటికాదు అంగుచేతి నీ, ఈ కొత్త డాట్రిన్‌కు, అరోదిన సంఖ్య పటిందని అనుకోవలసివస్తున్నది

మధ్యఆసియా ఎడారిలో ఒకటవశతాబ్ది నాటిశిథిలనాగరికతావశేషాలు

పెద్ద నగరం బయలుపడినట్లు టాస్ ఏజెన్సీ ప్రకటన

లండన్, అక్టోబరు 23: మధ్యఆసియా ఎడారిలో, అతి పురాతనమైన ఒకనగరము, బయల్పడినట్లు, సోవియట్ పురావస్తు పరిశోధకులు అటికి వివరంలో పరిశట్లు నేడు ప్రకటింపబడినది. ఈనగరము ఖోరెజ్‌మియా రాజ్యమునకు చెందిన కోయిక్రిల్గన్ కాలనే కోట ఇది 1 వ శతాబ్దంలో నిర్మింపబడినట్లు తెలుస్తున్నది.

చరిత్రదృష్ట్యా అతి ప్రధానమైన ఒక శిల్పశాలవాటిక, ముస్సెన్నదీ చూచియోగగని, అమూల్యమైన శిల్ప సంపద కనిపించినట్లు, సోవియట్ అధికారి వార్తాసంస్థ టాస్ నిల్లడించింది.

ఈ ప్రదేశాన్ని తవ్వుచూడగా, శిల్పశాలవాటికలను, మట్టితో మనుష్యుల బొమ్మలను చేసి అలంకరింపబడినట్లు తెలియవచ్చింది.

ఖోరెజ్‌మియాన్లు, మరణించిన తమవారిని ఎలా సమాధి చేసేవారో యింకనిశ్చయం ఎవరికీ తెలియదు ఇక్కడ దొరకిన శిల్పములు కూడా, ముస్సెన్నదు చూచియోగట్టిన మట్టితో నిర్మింపబడి అవమట్టితో కాల్చిన మనిషి విగ్రహాలు, నిధులు నిక్షేపాలు కనుములో ఉన్న అశ్వమని బొమ్మతో అలంకరింపబడిన కుండలు, సింగారి కలదు కాంధనాలు నటటకూడాగ్రి మొదలైన వస్తువులను కూడ ఎందో కనిపించింది.

ఇంకా అనేక కోటప్రాంతములలో చారిత్రక పరిశోధన జరుగుచున్నదని తెలుస్తున్నది.

ప్రాచీనకాలంలో ఖోరెజ్‌మియాలో కాబుల్ ఉన్న ప్రజలకన్ని విధాలా అభివృద్ధి పరిశీలించగా ఖోరెంకు, కోయిక్రిల్గన్ పరిశోధనలో ఎన్నో కోటలుండి ఉన్నట్లు కన్పించింది ఖోరెజ్ మియాన్ కాలాంగాక ప్రాంతం యిప్పుడు సోవియట్ యూనియన్‌లో అటోమిక్ రిపబ్లిక్ భూభాగంలో ఉన్నది," అని ప్రకటించినట్లు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఖోరెం (ఖివా) పూర్వం పరిక్షుక్ చక్రవర్తి, సైరస్ పాలనాకాలంలో ఒక కాట్రిమని, అముదరయా అక్సస్‌నదికి కిలకంగా ఉంటుందేవని, హెరోడోటస్ అనే ప్రాచీన చరిత్రకారుడు వ్రాశాడు ఈ పది హిందూకుష్ పర్వతాలలో బయలుదేరి కాస్పియన్ సముద్రంలో కలుస్తుంది.

ఐక్యరాజ్య సమితి కార్యదర్శి ఎన్నిక

అయిదు అగ్రరాజ్యాల సంప్రతింపుల వైఫల్యం

లేక్‌సక్సస్, అక్టోబరు 23 ఐక్యరాజ్య సమితి కొత్త కార్యదర్శి ఎన్నిక విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగించే నిమిత్తం బ్రిటన్ ఫ్రాన్స్, జాతీయవాదచైనా, అమెరికా, సోవియట్ యూనియనుల ప్రతినిధులు ఈ రోజున సమావేశమయినారు. కాని, నేటి సమావేశంలో వారికి ఒడంబడిక కుదరలేదు

అమెరికా ప్రతినిధి కార్యాలయంలో అగ్రరాజ్యాల ప్రతినిధులు ఈ రోజున రెండుగంటలసేపు రహస్యాలోచనలు జరిపారు

వారు తిరిగి బుధవారంనాడు సమావేశం జరపడానికి నిశ్చయమైనదని నేటి సమావేశానంతరం ప్రకటించారు

నేటి చర్చలలో జాతీయవాదచీనా, డాక్టర్ టి. ఎఫ్. టిసియాంగ్, సర్ గ్లాడ్విన్ జెబ్, జేకాబ్ మాలిక్, జాకోబ్ ఆస్టిన్ పాల్గొన్నారు ఒక్కొక్క ప్రతినిధికి సహాయంగా ఇరువురు సలహాదారులుకూడా ఉన్నారు.

సమితికి ప్రస్తుతం కార్యదర్శిగా వ్యవహరిస్తున్న ట్రిగ్వీ లీ ఉద్యోగకాలం నవంబరు 31 వ తేదీన ముగియనున్నది. ఆయన ఉద్యోగకాలాన్ని పొడిగించాలని అమెరికా మరికొన్ని దేశాలు చేసిన ప్రతిపాదనను రష్యా ప్రతిఘటిస్తున్నది. ఆ ప్రతిష్టంభనను తొలగించడానికి అగ్రరాజ్యాలు సంప్రతించాలని సోవియెట్ యూనియనును చేసిన ప్రతిపాదన పర్యవసానంగా నేటి సమావేశం జరిగింది

వెంకటగిరి

వెంకటగిరి, అక్టోబరు 23: వెంకటగిరిలో ఆహారపరిస్థితి విషమంగా పరిణమించింది విద్యార్థులు ఏమాత్రం దొరకక ప్రజలు చాలా యిబ్బందిపడుతున్నారు. (స్వ వి)

విశ్వవిద్యాలయాలలో బోధనా భాష సమస్య

వైస్‌ఛాన్సలర్ల సమావేశంలో చర్చలు

మదరాసు, అక్టోబరు 24, దక్షిణ భారతదేశములోని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు, విద్యాశాఖ మంత్రులు నేడు సెక్రటేరియట్‌లో సమావేశమై విశ్వవిద్యాలయాల తరగతులలో బోధనామాధ్యమం గురించి వీశ్వవిద్యాలయాల కమిషన్ వారు చేసిన శిఫారసును చర్చించిరి.

మద్రాసు ప్రభుత్వ విద్యాశాఖామంత్రిచే సమావేశ పరచబడిన ఈ సమావేశమునకు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు శ్రీ ఎ లక్ష్మణస్వామి ముదలియార్ (మద్రాసు) డా॥ టి ఎస్. కృష్ణ (ఆంధ్ర) డా॥ కె. కోటేశ్వరరావు (అన్నామలై) బి కె మోహన్ (తిరువాన్కూర్) డా॥ టి యల్. మరిజా నాథ్ (మైసూర్) డా॥ సత్యనారాయణ (హైదరాబాద్) విద్యాశాఖాధికారులు శ్రీ టి. కాశీకృష్ణశాస్త్రి (హైదరాబాద్) టి. శివలింగయ్య (మైసూర్) శ్రీ ఎ. గోవిందన్ మోనన్ (తిరువాన్కూర్) హాజరైరి.

ఈ సమావేశములో ఇంగ్లీషుతో పూర్తిగ సంతృప్తిపడలేనో, సంతృప్తిపడుట ఎటు? నిమిత్తరహితులయిన నిరుత్సాహ పరచుట అవసరమా? నిరుత్సాహపరిచినట్లు పట్టుకి మద్దతుగా పరిశీలనలో ఇరవ



ఈ మధ్య అహమ్మదాబాదులో విఠలభాయి పటేల్ శిలా విగ్రహమును ఆవిష్కరణ చేసి-పుడు భారత రిపబ్లిక అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ప్రసంగించి నప్పటి చిత్రము

పరమాణుశక్తి కంట్రోల్‌పై రష్యాపథకాన్ని ఆమోదించండని విషిన్‌స్కీ అభ్యర్థన

తమదేశస్థితిపరిశీలనకైసమితికిస-పూర్ణ అవకాశం ఏర్పడుతుందని ప్రతిపాదన

పశ్చిమదేశాలు యుద్ధసన్నాహాలు చేస్తున్నంతకాలం ప్రపంచశాంతి సంభవంకాదని విమర్శ

లేక్‌సక్సెస్, అక్టోబరు 24 : మరొక ప్రపంచసంగ్రామం సంభవించకుండా చేసేనిమిత్తం 'కత్తులు దూసిపించడము, యుద్ధభయం రేకెత్తించడము' మానుకోవాలని సోవియేట్ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ నేడు పశ్చిమదేశాలను ఉద్బోధించాడు.

ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘంలో ప్రసంగిస్తూ, ప్రపంచ యుద్ధం రాకుండా చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన నొక్కిచెప్పాడు "పశ్చిమ దేశాలవారు ఒకవంక, శాంతి కావాలంటూ ప్రసంగాలు చేస్తున్నారు మరొకవంక, తా మేదేశంతోఅయితే రాయబారాలు జరపాలని కోరుతున్నారో, అదే దేశంపై దాడి చేయడానికి బలసిన సైన్యాలను సమకూర్చుకొనడానికి కృషి చేస్తున్నారు," అని కూడా విషిన్‌స్కీ అన్నారు.

బలం ప్రదర్శిస్తేనే ప్రాక్పశ్చిమాలకు వాస్తవంగా రాయబారాలు జరిగే అవకాశాలు లభిస్తాయని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్ చేసిన ప్రకటనను ఖండిస్తూ ఆయన ఇలా చెప్పాడు.

"తమ సైన్యాలను బలక్షత్రరంగా చేయడమే వారి లక్ష్యం ఇది పశ్చిమదేశాల విదేశాంగ విధానానికి ప్రాణిపథిక.

"పశ్చిమదేశాలవారు శాంతికాలం తమకు అణ్యస్త్రాలున్నవని చెప్పి భయపెట్టడానికి ప్రయత్నించారు ఇపుడు ఉదజనిబాంబు ఉన్నదని చెబుతున్నారు. ఈ ప్రకటన్నీ కూడా తప్పక నిష్ఫలమౌతుంది"

శాంతిసంధి జరుపుకోవాలని, అగ్రరాజ్యాల శాంతియుతసహజీవనం కొనసాగే మార్గాలు సాధించాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన ప్రణాళిక నామోదించినట్లయితే తమదేశ స్థితిగతులు తెలిసి పోతుంది (పపంచశాంతి నుస్థిరంకొనదలచు దురాక్రమణదారుల కుట్రలేవీ సఫలంకావు అని చెప్పతగులుతుంది "

రష్యా విదేశాంగమంత్రి విషిన్‌స్కీ రెండు గంటలసేపు ప్రసంగించాడు

అయితే ప్రసంగం ముగిసిన తరువాత సోవియట్ యూనియన్ ప్రతిపాదన పెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చెయ్యనని ఎక్సాల్వడార్ ప్రతినిధి హెక్టార్ మెడిలీ కాస్త్రో ప్రకటించాడు.

అనంతరం రాజకీయ సంఘ సమావేశానికి శుభవారంవరకు వాయిదా పడింది.

జనరల్ అసెంబ్లీకమిటీ శనివారం మెడోలో ప్రత్యేక సమావేశం జరుపుతున్నది

"సోవియట్ యూనియన్ ప్రణాళిక నామోదించినట్లయితే తమదేశ స్థితిగతులు తెలిసి పోతుంది (పపంచశాంతి నుస్థిరంకొనదలచు దురాక్రమణదారుల కుట్రలేవీ సఫలంకావు అని చెప్పతగులుతుంది "

రష్యా విదేశాంగమంత్రి విషిన్‌స్కీ రెండు గంటలసేపు ప్రసంగించాడు

అయితే ప్రసంగం ముగిసిన తరువాత సోవియట్ యూనియన్ ప్రతిపాదన పెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చెయ్యనని ఎక్సాల్వడార్ ప్రతినిధి హెక్టార్ మెడిలీ కాస్త్రో ప్రకటించాడు.

అనంతరం రాజకీయ సంఘ సమావేశానికి శుభవారంవరకు వాయిదా పడింది.

జనరల్ అసెంబ్లీకమిటీ శనివారం మెడోలో ప్రత్యేక సమావేశం జరుపుతున్నది

'ప్రాజెక్టులనిర్మాణానికి ముందుక్రమబద్ధమైనపథకరచనఅవసరం'

అణుశాస్త్రజ్ఞుని అంతర్ధానగాథ

కామన్స్‌లో విమర్శలు

లండన్, అక్టోబర్ 23 ఇంగ్లండ్‌లో ప్రముఖులుగా అధ్యక్షస్థానంలో బ్రిటిష్ అణుశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఫ్యూక్స్ పాటిలో రాష్ట్రపతి గురించి ఈ వేళ కామన్స్‌లో చాలా విమర్శలు వచ్చినవి. అతడు బ్రిటన్ అణుబాంబు పథకానికి సోవియట్ గూఢచారులకు ప్రభుత్వ రహస్యాలు పట్టడం అసమర్థతే కారణమని ఆ లోపాన్ని సవరించి మంత్రి స్ట్రాస్‌మీద ప్రశ్నల వర్షం కురిపించింది

స్ట్రాస్ వాటికి సమాధానంచెప్తూ రక్షణ పరిశ్రమలు పరిశ్రమంతలో కట్టుదిట్టంగా చేసే పనే, వాటిని అంతకన్నా పటిష్ట పరచాలంటే అవకాశాలు పొట్టిపెరటులేవి అనుకోవటమే పని హెచ్చరించాడు

హార్వెల్ అణుపరిశోధన సంస్థలో కమ్యూనిస్టులున్నారా అని ఒకరు ప్రశ్నించగా అది స్పష్టంగా నిరూపించటం అసాధ్యమని జవాబిచ్చాడు.

కామన్స్ సభాధ్యక్షుడు బ్రాన్ ఒక రూలింగు ఇస్తూ, ప్రొ॥ పాంటికోర్వో కేసు విడిచిపెట్టకుండా అటకెక్కించటానికి గానీ, మళ్లీ ఇప్పుడాయన్ను తీసుకుని రావటానికి గానీ ప్రభుత్వానికి అధికారం లేదు కనుక చర్య అనవసరమని అన్నాడు.

ఫిలడెల్ఫియాలో కాపటానికి పాంటికోర్వో పటుంబానికి పరదేశ అధికారి కబురు లేనీ, ఆ సందర్భంలో వాళ్లు హార్వెల్ విమానాశ్రయంలో కొంతసేపు నిర్బంధించబడి, తరవాత బగదాదులోకి వెళ్ళటానికి అనుమతించబడ్డారని ఈ వేళ పార్లమెంటులో ప్రభుత్వ సమాధానం వర్గాలు తెలియజేశాయి

సర్దార్ పటేల్ ఉద్బోధ

కేంద్ర ఇర్రిగేషన్ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబరు 24 : "దేశంలో పర్యటనలో నదీప్రాజెక్టులు ఆ కిందికి వచ్చే ప్రాంతాల్లో త్వరగా సాయ, పారిశ్రామికాభివృద్ధి కోసరి ముందుగానే శాస్త్రీయంగా పథకనిర్మాణం జరపటానికి ఎక్కువ శ్రద్ధ చూపించాలి. కాని చాలా ప్రాజెక్టులలో అటుకుంటి జేమీ జరుగుతున్నట్లు కనిపించదు," అని భారతప్రధాని సర్దార్ పటేల్ నేడిక్కడ కేంద్ర నీటిపారుదల సలహా వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ సూచించాడు

"ముందే సమగ్రమైన పానింగ్ లేకపోతే ప్రాజెక్టులవల్ల లభించే జలాన్నీ, విద్యుచ్ఛక్తినీ పూర్తిగా వినియోగించుకోలేము కొలము కాలవల్లోకి నీళ్ళను వదలటంవల్లనూ, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటంవల్లనూ ప్రాజెక్టు నిర్మాణోద్దేశం నెరవేరదు ఏ పంటలను వేయాలి, ఎట్లా వేయాలి, గ్రామాలను ఎట్లా కట్టాలి, గ్రామస్థుల అవసరాలను ఎట్లా తీర్చాలి పరిశ్రమలను ఎట్లా నెలకొల్పాలి—మొదలైనవి మీయా లన్నిటినీ ప్లానింగు చేసేవారు బాగా ఆలోచించుకుని ఉండాలి

కరంలో అనేక నదీ ప్రాజెక్టులను అధికారోత్పత్తికోసం తల పెట్టాము బంజరు భూములను సాగుచేయాలన్న పేరు స్వేచ్ఛా స్వప్నభోగంమాత్రం కొనసాగి పూర్తిచేయటం వల్ల పరిష్కరించ కలుగుతాయి 1340 లక్షల ఎకరాలభూమిని సాగుచేయవలసి ఉన్నది అందులో సగభాగాన్ని పాధించినా, ఏళ్ళు ఎన్నో పట్టకపోతే మనకు ఆహారసమస్య ఉండదు

ఈసమస్యే లన్నిటినీ పరిష్కరించటంలో శాస్త్రజ్ఞులు ధీరధురంధరత గమనిస్తుంటాని కొంటలంలో చూచూచిన పిట్టపిలను చూపిరిపోలి. ఈజాతీయ పథకాల చిత్రవాందల్యాలూ, కాసన నిర్మాతల పరుగులాటలూ, ఆర్థిక నిర్వహణల పరిస్థితులూ, అధికారుల విమర్శలో అన్నీ చిన్నరకు శాస్త్రజ్ఞులకి ఆటంకమేమో కలిగిందనే పని మీరు తేలుసుకోగలరు అని పర్దారుపటేల్ సమావేశానికి వచ్చిన ఇంజనీర్లను హెచ్చరించాడు.

సమావేశానికి దేశమంతటినుంచీ 800 మందికిపైగా ఇంజనీర్లు వచ్చారు

బీహార్ చీఫ్ ఇంజనీరూ, కేంద్ర నీటిపారుదల సంఘాధ్యక్షుడూ అయిన ఎం. పి మజాని పర్దార్ పటేలును అహ్వానిస్తూ ప్రసంగించాడు. అభివృద్ధి పథకాలను వాస్తవిక దృక్పథంతో నిర్వహించాలనీ, తక్కువ పథకాలనే మొదలుపెట్టినప్పటికీ, వాటి సమర్థంగా పూర్తిచేయటం అవసరమని ఆయన హెచ్చరించాడు ఇదివరకు పలికిన నిర్మాణశాలలకు చీఫ్ ఇంజనీర్లనే కార్యదర్శులుగా చేయటమే చాలా అవసరమని ఆయన సూచించాడు.

పర్దార్ పటేలు తన ప్రసంగంలో ఈ కింది అంశాలను తెలియజేశాడు.

"జరిగిపోయిన రెండు లలోను ఇండియా 140 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను, 500 కోట్ల రూపాయలు పెట్టి దిగుమతి చేసింది. ఇప్పుడు 23 నదీ ప్రాజెక్టులు, 885 కోట్ల ఖరీదు చేసేవి నిర్మాణమవుతున్నవి. వీటివల్ల 27 లక్షల టన్నుల ఆహారపదార్థాలూ, 17 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావటమే కాక ఆహార దిగుమతులు, రద్దుకావటం, వరదలు, భూకోత మొందకుండా నివారించబడటం జరుగుతుంది ఇవి కాక ఇంకా 160 ప్రాజెక్టులు, 1279 కోట్లు ఖరీదు చేసేవి, ఆలోచనలో ఉన్నవి వాటివల్ల 8 కోట్ల 12 లక్షల ఎకరాల బంజరుభూమి సాగవుతుంది కోటి టన్నుల ఆహారం అధికంగా పండుతుంది 80 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది ఇప్పుడు పదులనీటిలో 100 కి 94 శాతం పంటలు నష్టం పాలవుతున్నవి."

ఏకబిగిన హిందూ-ఎగిరి సముద్రం దాటిన బ్రిటిష్ విమానం

పెర్త్, అక్టోబరు 23 రాయల్ విమాన దళ తేలూను లింకన్ బాంబర్ ఏరీని ఎక్కడా ఆగకుండా ఏకబిగిన 3299 మైళ్లు ప్రయాణంచేసి యిటలినుంచి అవతలకు హిందూమహాసముద్రాన్ని దాటేందు ఏరిమోసి మైనా ఏకబిగిన యిలా హిందూమహాసముద్రం దాటగలగటం యిదే ప్రథమం

ఈ విమానం మారిషస్ దీవిలోండి బయలుదేరి 18 గంటలలో టీయర్స్‌వద్ద ఉన్న రాయల్ ఆస్ట్రేలియన్ విమానాశ్రయం చేరింది

28 మంది మెన్లు ప్రయాణంచేసి మరుసటి 28 రోజులలో భూమిని చుట్టివచ్చేటట్టు, యీ విమానం అయిదు దేరింది

తెల్లసముద్రంలో బ్రిటిష్ నౌకా నిర్బంధం

లండన్, అక్టోబరు 23 : తెల్లసముద్ర ప్రాంతంలో చేపలు పడుతున్న 'హ్యూగ్ వాల్పోల్' అనే బ్రిటిషునౌకను ఒక రష్యన్ గస్తీబోటు నిర్బంధించినట్లు నౌక యజమానులకు రేడియోద్వారా దేశం రాచ్చింది.

కిందటవారంలో రష్యన్లు ఇట్లాగే స్వీడన్ అనే బ్రిటిషునౌకను పట్టుకుని తిరుగాతి వదిలేశారు ఈ నౌక రష్యన్‌ల తీరం (ఇంద్రం)నుంచి 8 మైళ్లవరకూ గల (ద్రంలోకి ప్రవేశించినదన్న ఆరోపణను స్వీడన్ వాళ్ళకుడు అంగీకరించలేదు కాని, విషయం ఉన్న ప్రాంతంలో చేపలు పట్టేటట్లు మాత్రం అంగీకరించాడు

ఎట్టయాపురం, అక్టోబరు 23 ఎట్టయాపురం గ్రామంలో ఒక ఇంటిమీద శనివారం రాత్రి పిడుగు పడింది తత్ఫలితంగా 16 సం వత్సరాల వయస్సు కలిగిన ఓకామె మరణించింది మరొక వృద్ధురాలికి శరీరం తగులబడింది

"ఆలస్యమైనా సమగ్రాంధ్ర రాష్ట్రనిర్మాణమే శ్రేయస్కరం"

హైదరాబాదు రెవిన్యూమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అభిప్రాయం

హైదరాబాదు, అక్టోబరు 23 : "ఇప్పటికి తెలంగాణ ప్రాంతం కేవలం పక్షపాతమే. విశ్వాసకల తత్వాలు మళ్లీ ఇదివస్య మురణకు వస్తుందని అనుకుంటున్నాను; జీవాన్ని ప్రతిరోజు చిన ఇతర పరిస్థితులవల్ల తొందరగా ఆశయ సిద్ధి కలిగేమాదనలు కనపడవు ఆలస్యమైనా సమగ్రాంధ్రరాష్ట్రం వస్తేనే శ్రేయస్కరం ఆంధ్రుల ఐక్యతకు గట్టి పునాది ఏర్పడుతుంది" అని హైదరాబాదు రెవిన్యూ, విద్యామంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు నేడు ఆంధ్ర పత్రిక ప్రతి ధి సందర్శించి ప్రశ్నించగా సమాధానమిచ్చారు

తెలంగాణా

తెలంగాణాలోని కమ్యూనిస్టు ఉపద్రవమును గూర్చి ఇటులచెప్పారు —"ఇంకా కొన్ని వాత్సల్యాలు, దౌర్జన్యములూ, సాగుతున్నప్పటికి ప్రజలయొక్క అదరాళి మారాలను కమ్యూనిస్టులుకంటోర్ణ రిగాలోగోట్టుకొన్న తెదువల గ్రామాల్లోనూ ప్రజలకు వాళ్ళకు అభ్యాకరల లేకుండా పోయింది అడవుల్లోనూ, కొండల్లోనూ కమ్యూనిస్టులు దాక్కొని అప్పుడప్పుడు కొత్తగ్గు తమ విషయం ఆచూకీ గవర్నమెంటుకు చెప్పిన వాళ్ళని గానీ, లేకపోతే తమకు చరదోటు, ఆకారపడకోరుకు ఇచ్చకపోయిన వాళ్ళనిగాని హత్యచేసి ఆ శవాన్ని పోలీసు వారికి అప్పగించి కొన్ని రోజులు పోయిన తరువాత ఆ శవాన్ని అక్కడ అలజడి కల్గిస్తూ ఉన్నారు ఈ గెరిలాపద్ధతి పోతుంది ఇంకా కొంతకాలం చేస్తారని అనుకుంటాను కాని జాతిలో ఒక అస్థైర్యం ధృతిలేకుండా బాగా కలిగినది మిలిటరీ పోలీసు చర్యలతో పాటు నిర్మాణాత్మకమైన ఇతర చర్యలు ప్రభుత్వం ప్రజలూ ఇంకా ఎక్కువ తీసుకోగల్గితే లోందరగా ఆ ఉద్యమం పరిస్తుతిమ నిర్మూలనమౌతుంది"

రొమ్ములో బాకుపోటు

పల్లమరణం

రామకృష్ణ రాజుపేటలో సంఘటన ముగ్గురి అరెస్టు

తిరుత్తని, అక్టోబరు 23: తిరుత్తని 12 మైళ్లలోగల రామకృష్ణ రాజు పేటలో నున్న కాఫీ బజారులో ఒక్క పెద్దకుర్రాడు నిద్రపోయి యుండగా, సుబ్రహ్మణ్య నాయుడు (35) అను రోజుమ్మలో కాపుతో పొడిచి కాపుపట్టి పుంచి వెళ్లిపోయిరి అప్పారి పోలీసులకు సుందరరాయుడిని తిరుత్తని ప్రభుత్వ వైద్యాలయమునకు చికిత్సకొరకు తెచ్చిరి పోటు బలమై ప్రేగులు తెగియుండి నందున వైద్యాలయమునందు అతడు మరణించెను సుందరం నాయుడు మరణ వాఙ్మూలము నమోదుచేసి స్వామినాథన్ అను వతినిని మరియిద్దరిని పోలీసువారు అరెస్టు కావించి స్థానిక జడ్జి వెయిలు నందుంచిరి ఇంకను దర్యాప్తు సాగించుచున్నారు. (స్వ తి)

మైనరు ఇర్రిగేషన్ ఉద్యోగులకు ఇతర ఇంజనీరింగు శాఖలలోని వారితోబాటు 'జీత భత్యాలివ్వాలి'

రాష్ట్రసంఘ మహాసభలో ఉపన్యాసాలు

నెల్లూరు, అక్టోబరు 23 'మైనర్ ఇర్రిగేషన్ శాఖ' అని ప్రస్తుతం వ్యవహరిస్తున్నదానిని 'రిసెన్యూవర్క్స్ శాఖ' అని పిలుచుట సముచితమనీ, ఈ శాఖలోని ఉద్యోగులు ఇతర ఇంజనీరింగు శాఖలలోను ఉద్యోగులు చేసే పనులలో వ్యత్యాసం ఏమీ లేనందున జీతభత్యాల స్కేలులు అందరికీ ఒకేవిధంగా వుండేటట్లు చేయడం అవసరమనీ నెల్లూరుపెన్న వరితెన దివిజన్ కరువాదార్ల శాఖ ఇంజనీరు భోజరాజు సత్యనారాయణగారు మొన్న నిర్కడ జరిగిన రాష్ట్రమైనర్ ఇర్రిగేషన్ ఉద్యోగులసంఘ 15-వ మహాసభకు అధ్యక్షతవహిస్తూ అన్నారు.

ఈరోజుసభకు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 100 మంది ప్రతినిధులు వచ్చారు.

అధ్యక్షసంఘాధ్యక్షుడు టి. భాస్కరరావు ప్రతినిధులకు స్వాగతమిస్తూ, మైనర్ ఇర్రిగేషన్ శాఖ ఉద్యోగులు చేసేపనులు, వారి అవసరములను కష్టనిష్ఠూరములను వివరించారు. గ్రామాలకు నుంచిపోతే వస్తుసౌకర్యం కలిగించేందుకు సిమెంటు రోడ్లు పంపులు ఇవి గా దొరకక పాడుపడ ఆటంకం సంభవిస్తోందనీ, ఈ పనులకు మాత్రం సిమెంటు బల్లయిజేసేందుకు ప్రతిశాఖా కాంట్రాక్టులో ప్రత్యేక వ్యాపారులను ఏర్పాటు చేయాలనీ, పంపులను ఉద్యోగశాఖద్వారా కంట్రాక్టరులకు అంధ ధేయాలనీ సూచించారు

నెల్లూరుజిల్లా కలెక్టరు బి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా ప్రారంభిస్తూ, మైనరు ఇర్రిగేషను పనుల ప్రాధాన్యాన్ని, గ్రామాభ్యుదయ కార్యక్రమంలో ఈ ఉద్యోగులు వహించవలసిన బాధ్యతలను వివరించారు. పూర్వపు గ్రామస్థులు తమ జీవనాధారాలైన చెరువుల ఎంగరుణ పవిత్రంగా భావించి, మరమ్మతులకు కూడా తోడ్పడేవారనీ, ఈ నాడు అలాగా పోయి, లాభాపేక్షవచ్చి (ప్రబలిపోయాయనీ, గ్రామస్థులకు వారి బాధ్యతలను తెలిపి, వాటిని వారు నిర్వహించు వివేకం కలిగించటం ఈ ఉద్యోగులవల్లే అని అన్నారు. ఇలా ఏ మాత్రమూ వ్యాపారాలు కాకా ఈ ఉద్యోగులూ, రైతులూ (పజ్ఞ కలిసిపోయినట్లు, రైతులు చిన్నా, పెద్దా భేదాలు అంతా భూమినంతినూ పేద్యంచేసి పిలైనంత ఎక్కువ పంట పండించాలని విజ్ఞప్తి చేశారు.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షుడు తమ ప్రసంగంలో ఈ శాఖ యులు చేసేపనులు పేదకు 'మైనరు' అయినా వాటి ప్రయోజనం చాలా 'మేజరు' అన్నారు ప్రాథమిక విద్య విజ్ఞానానికి ఏవిధముగా పునాదిగా వుంటున్నదో, దేశములోని పాసు, నీటి సరఫరాలకు ఈ మైనరు ఇర్రిగేషను పనులు పునాది అనవచ్చును ఈ పనుల ద్వారానే మనకు ఎక్కువ ఆహారము, పాధ్యమైన రేటుంచి ఆహారం అభిస్తుంది ఈ ఉద్యోగులు సేవాత్యాగములు, విధి నిర్వహణ దీక్షతో ఇతరులు చూడ వుండిరి.

ఋణాత్మక కృషము కలిగి దేశాభివృద్ధికి తోడ్పడవలెను అని వారు అన్నారు.

ఇతర ఇంజనీరింగు శాఖలలో ఓవర్సీర్లు, సూపర్వైజర్లు అన్న విభాగంలేక, సూపర్వైజర్లు అనే హోదా ఒకటే ఉంటున్నదనీ ఇర్రిగేషన్ శాఖలో ఈ విభాగము ఇంకా వున్నదనీ, ప్రభుత్వం దీనిని రద్దు చేయాలనీ సూచించారు అప్రకారం ఈ శాఖలోని ఓవర్సీర్లనుగానీ సూపర్వైజర్లుగానూ, సూపర్వైజర్లను అసిస్టెంటు ఇంజనీర్లుగానూ నియమించాలన్నారు.

మైనరు ఇర్రిగేషను ఓవర్సీర్లవిధి ఆదిలో చెరువుగట్లు తెగిన ప్రమాణంలో ఉంటేటట్లు కూర్చుండడం మాత్రమే. కాని, ఇప్పుడు కాలువలు చాలా పెరిగినవి కాత్తి చెరువులు తవ్వటానికి కలసినపనులన్నీ చేయాలి (గామాలలోకోడ్లు,భవనాలు నిర్మాణంతవిధి చేయాలి, గ్రామాభ్యుదయ కార్యక్రమాలు చూడాలి, చిన్న తరహాపనులు గ్రామాలనీటి సరఫరా స్కీములు, గ్రామకూడులు మొదలైన అన్నిశాఖలూ చూస్తూవుండాలి అంటుచేశారాయన భూపాల్ శాఖలోగానీ, ఇర్రిగేషను శాఖలోగానీకల సూపర్వైజర్లు చేసేవాటికన్న తక్కువపనులు ఏమీ చేయరు, అట్లాగేశాఖలోని సూపర్వైజర్లు మిగతాశాఖలలోని లిక్విడేటరు ఇంజనీర్లు చేసేపనే కనిపిస్తుంటాయి అని పత్యేకంగా చూపుతున్నారు. అని పత్యేకంగా అన్నారు

భాగవతుల శ్రీరాములుగారి మరణము

బెంగోలు, అక్టోబరు 22 1921 లో కాంగ్రెసు ఆదేశానుసారం హైస్కూలు విద్యను బహిష్కరించి దేశసేవకు జీవితం అంకితంచేసిన భాగవతుల శ్రీ రాములుగారు మొన్న సోమవారం మరణించారు వీరు ప్రకాశంగారు స్థాపించిన జాతీయ విద్యాలయమునకు కొంతకాలం పనిచేసారు చాలాకాలము పట్టణ కాంగ్రెసు కార్యదర్శిగనూ, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగనూ వుండి కడవరకు నిష్ఠగా ఖద్దరు సేవ దీక్షతో జీవించుచూ వుండిరి.

అధ్యక్షోపన్యాసం

అధ్యక్షుడు తమ ప్రసంగంలో ఈ శాఖీయులు చేసేపనులు పేదకు 'మైనరు' అయినా వాటి ప్రయోజనం చాలా 'మేజరు' అన్నారు ప్రాథమిక విద్య విజ్ఞానానికి ఏవిధముగా పునాదిగా వుంటున్నదో, దేశములోని పాసు, నీటి సరఫరాలకు ఈ మైనరు ఇర్రిగేషను పనులు పునాది అనవచ్చును ఈ పనుల ద్వారానే మనకు ఎక్కువ ఆహారము, పాధ్యమైన రేటుంచి ఆహారం అభిస్తుంది ఈ ఉద్యోగులు సేవాత్యాగములు, విధి నిర్వహణ దీక్షతో ఇతరులు చూడ వుండిరి.

అస్సాం తూర్పు బెంగాలు సరిహద్దు నిర్ణయ సమస్య

పరిష్కారం కష్టసాధ్యమవుతున్న సూచనలు

ఢాకా, అక్టోబరు 22 : తూర్పు బెంగాలు అస్సాముల సరిహద్దు నిర్ణయ సవరదర్భకుని ఉత్పన్నమైన తగాదా పరిష్కారము కష్టసాధ్యమగుచున్నదనీ యిప్పటి అభిజ్ఞ వర్గములవారు చెప్పుచున్నారు

పథేరియాకొండ తిజక్కు ప్రాంతములో రిహద్దు నిర్ణయము సర్ సి సి కరాడ్‌కిఫ్ నివేదిక ననుసరించి జరుగవలెనని కోరు లేఖ మొకటి భారత ప్రభుత్వమువారి నుండి పాకిస్థాన్ ప్రభుత్వమునకు చేరెనని తెలియుచున్నది.

కరంగంజ్ ప్రాంతమువరకే పస్సారాకడకి సంబంధించిన తగాదా పాకిస్థాను విచారణాంశములలో చేరదని, ఈ కారణము చేత పాకిస్థాను నిర్ణయములకు పాకిస్థాను గాని, భారతప్రభుత్వము కట్టుబడియుండ వలసరమలేదని భారత ప్రభుత్వమువారు తమ లేఖలో తెలిపిరని తెలియుచున్నది ఆగాను తూర్పు బెంగాలు సరిహద్దు నిర్ణయమునకు సంబంధించిన ఈ రెండు తగాదాల విషయమున భారతప్రభుత్వము ఇచ్చిన అభిప్రాయమునకు పాకిస్థాన్ ప్రభుత్వమువారు అక్షేపణ తెలిపిరని తెలియుచున్నది ఈ రెండు విషయములను గూర్చి పాకిస్థాను ప్రభుత్వమువారు ఉచిత మగా నిర్ణయములు జారీచేసిరని పాకిస్థాన్ పాదిలేదు, భారతప్రభుత్వమువారి జారీచేయు నని తెలియుచున్నది.

పాకిస్థాన్ రాజ్యాంగప్రాతిపదిక సూత్రాలపట్ల ప్రాతికూల్యం

తూర్పు బెంగాలులో నానాటికీ తీవ్రతర మవుతున్నది

ఢాకా, అక్టోబరు 22 : రాజ్యాంగ ప్రాతిపదిక సూత్రముల కమిటీవారు సమర్పించిన నివేదికకు ప్రతికూలముగా తూర్పు పాకిస్థానులో ఆందోళనతీవ్రముగా జరుగుచున్నది తూర్పు బెంగాలు కమ్యూనిస్టుపార్టీవారు, విద్యార్థి సంస్థలు కొన్ని ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు ప్రాతిపదిక సూత్రముల కమిటీవారు నిర్వహించిన సూత్రములలో నియోజకవర్గాలపత్తమునకు వారి తీయవని, ఉమీదవారులు, పెద్ద పెట్టుబడి దారులు సామాన్యులను పీడించుటకు కారణ భూతమగునని తూర్పు బెంగాలు కమ్యూనిస్టుపార్టి వారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు నవంబరు 12 తేదీనరాష్ట్రాధ్యక్ష ప్రాథమిక సూత్రముల నిరసన దినముగా జరుపవలయునని కమ్యూనిస్టు పార్టీ వారు తీర్మానించి యున్నారు. తూర్పు బెంగాలు కళాశాలలు, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ల సంఘాధ్యక్షులు ఒక ప్రకటన గావించుచు ఈ సూత్రములద్వారా ఫాసిస్టు నియంతృత్వమేర్పడునని, ప్రజాప్రభుత్వము, పోలీసుజులు, వ్యక్తులవాక్కులు, ఇస్లామ్ మతము సరిగా పేయబడిన మనని చెప్పుచున్నారు ఈ సూత్రములు తూర్పు బెంగాలుకు అపరిమితమైన హానిచేయునని తూర్పు బెంగాలు కాసన పక్షుడు నుస్వర్ అలీగారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు.

శిష్ట్లా ఉమామహేశ్వరరావుగారి అకాలమరణము

గుంటూరు, అక్టోబరు 23 ప్రసిద్ధ ఆంధ్ర యువకవి, రచయిత శిష్ట్లా ఉమామహేశ్వరరావుగారు గత మంగళవారం పిడుగురాళ్ళలో మరణించినట్లు తెలిసినది.

"ఆలస్యమైనా సమగ్రాంధ్ర రాష్ట్రనిర్మాణమే శ్రేయస్కరం"

హైదరాబాదు రెవిన్యూమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి అభిప్రాయం

హైదరాబాదు, అక్టోబరు 23 : "ఇప్పటికి తెలంగాణ ప్రాంతం కేవలం పక్షపాతమే. విశ్వాసకల తత్వాలు మళ్లీ ఇదివస్య మురణకు వస్తుందని అనుకుంటున్నాను; జీవాన్ని ప్రతిరోజు చిన ఇతర పరిస్థితులవల్ల తొందరగా ఆశయ సిద్ధి కలిగేమాదనలు కనపడవు ఆలస్యమైనా సమగ్రాంధ్రరాష్ట్రం వస్తేనే శ్రేయస్కరం ఆంధ్రుల ఐక్యతకు గట్టి పునాది ఏర్పడుతుంది" అని హైదరాబాదు రెవిన్యూ, విద్యామంత్రి బూర్గుల రామకృష్ణ రావుగారు నేడు ఆంధ్ర పత్రిక ప్రతి ధి సందర్శించి ప్రశ్నించగా సమాధానమిచ్చారు

తెలంగాణా

తెలంగాణాలోని కమ్యూనిస్టు ఉపద్రవమును గూర్చి ఇటులచెప్పారు —"ఇంకా కొన్ని వాత్సల్యాలు, దౌర్జన్యములూ, సాగుతున్నప్పటికి ప్రజలయొక్క అదరాళి మారాలను కమ్యూనిస్టులుకంటోర్ణ రిగాలోగోట్టుకొన్న తెదువల గ్రామాల్లోనూ ప్రజలకు వాళ్ళకు అభ్యాకరల లేకుండా పోయింది అడవుల్లోనూ, కొండల్లోనూ కమ్యూనిస్టులు దాక్కొని అప్పుడప్పుడు కొత్తగ్గు తమ విషయం ఆచూకీ గవర్నమెంటుకు చెప్పిన వాళ్ళని గానీ, లేకపోతే తమకు చరదోటు, ఆకారపడకోరుకు ఇచ్చకపోయిన వాళ్ళనిగాని హత్యచేసి ఆ శవాన్ని పోలీసు వారికి అప్పగించి కొన్ని రోజులు పోయిన తరువాత ఆ శవాన్ని అక్కడ అలజడి కల్గిస్తూ ఉన్నారు ఈ గెరిలాపద్ధతి పోతుంది ఇంకా కొంతకాలం చేస్తారని అనుకుంటాను కాని జాతిలో ఒక అస్థైర్యం ధృతిలేకుండా బాగా కలిగినది మిలిటరీ పోలీసు చర్యలతో పాటు నిర్మాణాత్మకమైన ఇతర చర్యలు ప్రభుత్వం ప్రజలూ ఇంకా ఎక్కువ తీసుకోగల్గితే లోందరగా ఆ ఉద్యమం పరిస్తుతిమ నిర్మూలనమౌతుంది"

రొమ్ములో బాకుపోటు

పల్లమరణం

రామకృష్ణ రాజుపేటలో సంఘటన ముగ్గురి అరెస్టు

తిరుత్తని, అక్టోబరు 23: తిరుత్తని 12 మైళ్లలోగల రామకృష్ణ రాజు పేటలో నున్న కాఫీ బజారులో నిద్రపోయి యుండగా, సుబ్రహ్మణ్య నాయుడు (35) అను రోజుమ్మలో కాపుతో పొడిచి కాపుపట్టి పుంచి వెళ్లిపోయిరి అప్పారి పోలీసులకు సుందరరాయుడిని తిరుత్తని ప్రభుత్వ వైద్యాలయమునకు చికిత్సకొరకు తెచ్చిరి పోటు బలమై ప్రేగులు తెగియుండి నందున వైద్యాలయమునందు అతడు మరణించెను సుందరం నాయుడు మరణ వాఙ్మూలము నమోదుచేసి స్వామినాథన్ అను వతినిని మరియిద్దరిని పోలీసువారు అరెస్టు కావించి స్థానిక జడ్జి వెయిలు నందుంచిరి ఇంకను దర్యాప్తు సాగించుచున్నారు. (స్వ తి)

కావలెను

పూనాలు(చిత్తూరుజిల్లా) లో ఆంధ్ర జాతీయ పత్రికల శాఖ కొరకు సూత్రధారులను నారి స్వతంత్రాభ్యర్థిని నిర్మించుటకు న్యూసుపంపిణీ కావలెను

మే శే జ రు.

ఆంధ్రపత్రిక ఏ డి. మదనపల్లి

"నే నే"

వేలాది ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోన్నది నేనే వైద్యులకు విశ్రాంతి నిస్తోన్నది నేనే వర్తకులకు లాభంతోపాటు సమ్మతమును వస్తు వమ్మెదరన్న కీర్తి నిస్తోన్నది నేనే పిల్లలకు పుట్టినప్పటినుండి ఆరోగ్య సుభివృద్ధి చేస్తోన్నది నేనే వ్యాధినివారణ, నిరోధము, బలవర్ధకము కలిగించేది నేనే మూలికలతో ఆయుర్వేదవైద్యపద్ధతిని ద్రవ రూపమున తయారైనది, నేనే అన్ని అంగళ్లలోనూ 1, 4½, 8 ఔన్సుల ప్యాకింగులలో దొరికేది నేనే నేనే అంటే జె డబ్ల్యు డిపో వారి గ్రైప్ టానిక్.

వర్తకులకు విక్రయదార్లు

వి యస్ నారాయణ సన్సు,

హెడ్డాఫీసు : కాకినాడ

బ్రాంచీలు విజయవాడ, అనకాపల్లి, విశాఖపట్టణము, విజయనగరం

రొక్కంగా అప్పులు తీసుకొనండి

వడ్డీ పద్ధతిమీద మీరు అప్పులు తీసుకొనవచ్చును ఒక గవర్నమెంటు బాండు, మెంబర్‌షిప్ ఫారము రు 4/-లకు పంపబడును. దానిని పూర్తిచేసి పంపిన వెంటనే మీకు డబ్బు చేరును

RELIABLE CIRCULATION CO,
Post Bag No 64, Calcutta 1

వెయ్యిరూపాయిలు పొందండి

సులభాయాసముగా ఆర్జించినట్లే మీరు రూపాయిలు పొందగలుగుతారు నేజే ఈ విలాసానికి వ్రాయండి Calico Silk Co Post Box 106 Calcutta 1

కావలెను

గొప్పరకం అందమైన సచిత్రము గు క్యాలెండర్లకు ఆర్డర్లను సంపాదించుటానికి ఏజంట్లు కావాలి National Calendar Manufacturing Co Howrah.

పై చెప్పబడిన వ్యాధి యెన్ని సంవత్సరముల నుంచియున్నను యెంత పోడావుప్పు సేవించి యున్నను ఏ వయస్సులోయున్నను గ్యారంటిగా బాగుచేయబడును.

పి సుబ్రహ్మణ్యం,
పరిణామశూలంకు స్పెషలిస్టు
177 గోవిందప్పనాయకన్ వీధి మద్రాసు 1

కుష్ఠు ★ బొల్లి

మా నూతన కేటలాగు ఉచితము

రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డ్)

గోపాలపురం, (కయా) తణుకు తూర్పుగోదావరిజిల్లా.

మద్రాసు ఆఫీసు
5/149 బ్రాడ్వే, జి టి మద్రాసు

'ఫ్రెంచి ఇండియాలో రిఫరెండం అసంభవం'

మునిస్వామి ప్రకటన

పుదుచ్చేరి, అక్టోబరు 23 "ఫ్రెంచిఇండియాలోని ప్రస్తుత పరిస్థితులదృష్ట్యా అక్కడ రిఫరెండమ్ జరపడం సాధ్యంకాదు అది తప్పని సరిగా జరగవలసింది కాదు అందువల్ల ఫ్రెంచి ఇండియా సమస్యను సామరస్యంతో పరిష్కరించు కోవాలని కోరే వారు రిఫరెండమ్, గురించి ఆలోచించడం మానుకోవాలి"అనిపుదుచ్చేరి విలీనీకరణ సంఘ సభ్యుడు శ్రీ డి మునుస్వామి ప్రకటించాడు. ఫ్రెంచి సెనెట్‌లోని ఫ్రెంచి ఇండియా ప్రతినిధి శ్రీ ఎస్ పక్కిరిస్వామి పిళ్ళై, ఫ్రెంచిఇండియా ప్రభుత్వ కౌన్సిలర్సు జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్, శ్రీ పి ఆర్ సుబ్రహ్మణ్యం పిళ్ళలు చెన్నపురిలో చేసిన ప్రకటనకు సమాధానంగా ఆయనపై విధంగా చెప్పాడు

తన ప్రకటనలో శ్రీ డి మునిస్వామి ఇంకా ఇలా వివరించాడు—"రిఫరెండమ్ తమాషా కట్టిపెట్టి, ఫ్రెంచి ప్రభుత్వంవారు ఫ్రెంచి ఇండియాను వెంటనే భారతి ప్రభుత్వానికి అప్పగించకపోతే ఈ స్థావరాలలో తీవ్రమైన కల్లోలం సంభవించగలదు

"ఫ్రెంచి అధికారులమోసం గుర్తించలేక ఇండియా 1948 జూన్ ఒడంబడిక చేసుకొనడానికి అంగీకరించింది ఈ మోసాన్ని గుర్తించినందువల్లనే ఫ్రెంచిపార్లమెంటులో నే పో రా ట ం సా గి ం చడానికి లాంబర్ట్ సారవానే నిశ్చయించాడు శ్రీపక్కిరిస్వామిపిళ్ళే ఈ రకమైన ప్రకటనలుచేసి, లాంబర్ట్ సారవానే కృషిని వమ్ముచేయకూడదు

"ఫ్రెంచి ఇండియా నిరుపాధికంగా ఇండియాలోలీనం కావాలనే ఇక్కడి ప్రజలు కోరుతున్నారు తమ భవితవ్యాన్ని నిర్ణయించటానికి రిఫరెండమ్ జరగాలని వారి కోరిక కాదని పక్కిరిస్వామిపిళ్లై, తదితరులు గుర్తించాలి

ఇక్కడి సోషలిస్టు పార్టీవారు తమ వైఖరిని వివరించవలసిన అవసరమేమీ లేదు వారి చర్యలే వారివిధానాన్ని స్పష్టంచేస్తున్నవి

"ఫ్రెంచి ఇండియా ప్రజలు, నాయకుల లోపంప్రదర్శించకుండానే 1948 జూన్‌లో ఒడంబడిక చేసుకొనడమైనది"

'యువతీ యువకుల సేవా సహాయాలు దేశానికి ప్రస్తుతం చాలా అవసరం'

పశ్చిమ బెంగాలు గవర్నరు ఉద్బోధ

కాలింపాంగ్, అక్టోబరు 21 ఇండియాకు ప్రస్తుతం యువతీ యువకుల సేవాసహాయాలు చాలా అవసరమైయున్నాయనీ,వారు ఏకులం వారు, ఏ మతంవారు, ఏ వర్గంవారు, ఏ జాతి వారైనా ఫరవాలేదనీ, వారు భారతీయులైతే చాలునని పడమటి బెంగాలు గవర్నరైన డా॥ కె/యస్ కట్జూగారు ఈ వారం ఒకసభలో మాట్లాడుతూ చెప్పారు.

ముఖ్యంగా వలసవచ్చిన యూరోపీయ, ఆంగ్లో ఇండియన్ పిల్లల సౌకర్యం కోసమై సుప్రసిద్ధ స్కాట్ మత ప్రచారకుడూ, ఆయన భార్యాస్థాపించిన డాక్టర్ గ్రాహమ్సు హోం అనేసంస్థ స్వర్ణోత్సవం సందర్భంలో ఏర్పాటయిన సభలో ఆ యన మాట్లాడారు ఆసంస్థయొక్క భవిష్యద్ధతిని గురించి తెగిన సంశయాలకు జవాబిస్తూ "రాజకీయాల్లో ఎట్టి మార్పులు వచ్చినా, ప్రభుత్వనిర్మాణంలో ఏమార్పులు పొడగట్టినా ఈసంస్థనుగాని, ఇటువంటిసంస్థలను గాని భారతీయ ప్రజలు ఏవాటకిన్ని చావనివ్వ" రని చెప్పారు

ఈసంస్థకు పశ్చిమశేషోభి వృద్ధులూ కోరుతూను, స్వర్ణోత్సవసభ విజయవంతం గా కొనసాగవలెనని కోరుతూనూ ఇంగ్లండురాజదంపతులు, మార్గరెట్ రాకుమారి అమృతకౌర్, బొంబాయి గవర్నరుభార్య రాణీ మహారాజసింగ్ మొదలైన దేశదేశాల పెద్దల నుంచీ సందేశాలు వచ్చాయి.

ఈసంస్థలో ఈయాటైండబడికి దాదాపు మూడు వేలకు పైబడిన మంది పీ ఎ యర్ కంబ్రిడ్జిశిక్షణముగించుకొనిఉత్తీర్ణులయ్యారు. ఈస్వర్ణోత్సవ సభలు గతిమాసం ప్రారంభమై నేటతో సమాప్తమయ్యాయి.

ఫిలిప్పీన్స్‌లో అశాంతి

విద్రోహులకు హెబియస్ కార్పస్ వర్తించదని క్విరీనో ఉత్తరువు

మనిలా, అక్టోబరు 22 విద్రోహం తిరుగుబాటు మొదలైన నేరాలు జరిపినట్లు ఆరోపించబడిన వారికి 'హెబియస్ కార్పస్' సౌకర్యం వర్తించదని నిలుపుదలచేస్తూ ఫిలిప్పీన్ అధ్యక్షుడు ఎల్పిడియో క్విరీనో నేడు ఉత్తరువుచేశాడు

ఇటీవల కొద్దిరోజుల కిందటనే మనిలా నగరానికి కొద్దిమైళ్ల దూరంలోనే ఫిలిప్పీన్ సైనికులకూ, కమ్యునిస్టు విప్లవకారులకీ మధ్య పోరాటాలు మొదలైనవి దానిమీద క్విరీనో ఈ ఉత్తరువు చేశాడు. ప్రజలు విద్రోహచర్యలు పెడరోక్కటానికి సిద్ధపడి ఉండాలనీ, మనిలావంటి పెద్దనగరం విద్రోహచర్యలు జరిపేవారికి చాలా అనుకూలంగా ఉంటుందనీ అతడీ వెలలోనే హెచ్చరించి ఉన్నాడు.

"నానాటికీ పెరిగిపోతున్న విద్రోహులను విప్లవకారులను తదితర చట్టవిరుద్ధ వర్గాలను

'ప్రజాజీవితంతో సన్నిహిత సంబంధం వుండాలి'

డేరాడూన్ విద్యార్థులకు రాజేన్‌బాబు హితవు

డేరాడూన్, అక్టోబరు 22 నేటిదినం డూన్ పాఠశాలలో మాట్లాడుతూ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాదుగారు ఈ సంస్థ దేశంలో ప్రజల జీవితంతో సన్నిహిత సామంజస్యం వహించి యుండవలెనని విద్యార్థులకు హితబోధ చేసారు

ప్రజాజీవితంతో సన్నిహిత సామంజస్యం లేకపోతే, పాత్యవినియ బోధనభాష భారత ప్రజలభాష హిందీయై యుండవలెనని

ఈ పాఠశాల పదు నే నేండ్ల క్రిందట సుప్రసిద్ధ బెంగాలు విద్యావేత్త కీ శే యస్ ఆర్ దాసుగారు స్థాపించింది నేడు సాపక దినోత్సవం

రాజేంద్ర ప్ర సా దు గారు ఇంకా ఇలా అన్నారు "హిందీని భోధనభాషగా చేయడంలో చాలా కష్టాలున్నమాట వాస్తవమే కాని వాటిని వీలైనంతత్వరలో తప్పించేయత్నాలు చేయాలి అంటే, ఇంగ్లీషును పూర్తిగా తోసిపారెయ్యమని నా అభిప్రాయంకాదు అధికార ప్రాప్తికిగాని, హోదాకుగాని ఇంగ్లీషే సాధనమన్న అభిప్రాయం క్రమేణా అంతరించవలెనే నా ఉద్దేశ్యం గౌరవనీయతకుగాని, సంస్కృతికిగాని అది ఒక్కటే యోగ్యతాంశంగా పరిగణింపరాదని నా భావం ఇంగ్లీషు చదువుకున్న వారికీ, తదితరులకూ మన స్తత్వాల్లోగల అంతరంగూడా పూర్తిగా అంతరించాలి సారస్వత విద్యాభ్యాసానికి భారతీయ సారస్వతాన్నే వెనువెంటనే స్వీకరించాలి"

విద్యార్థులు ప్ర త్యే క తత్వాన్నిగాని, ఉత్తమత్వి భావనను గాని పెం పొం దిం చుకోవాలని హెచ్చరించారు

శిక్షించటానికి ఎక్కువ అవకాశంకలిగించే నిమిత్తం వారికి హెబియస్ కార్పస్ వర్తించకుండా చేయబడినది ప్రజల శాంతిభద్రతలనే కాక, దేశభద్రతకుకూడా ముప్పని తెచ్చిపెట్టే ఈ చర్యలను ప్రభుత్వం ఇంక ఎంతమాత్రమూ సహించదు" అని క్విరీనో నేటి ప్రకటనలో వివరించాడు

సోవియట్ - పర్షియా

వాణిజ్య ఒడంబడిక

లండన్, అక్టోబరు 21 : పర్షియా సోవియటు యూనియనులు ఒక గొప్ప వాణిజ్య ఒడంబడికపై సంతకములు గావింపనున్నారని తెలియుచున్నది. ఇట్టి ఒడంబడికకై 7 వారముల పర్యంతము రహస్యసంభాషణలు జరిగినవి తాము సరఫరా చేయదగిన సరుకు మొత్తమును పర్షియా, ధరలను పర్షియా ఉభయపక్షముల వారును ఒడంబడికకు వచ్చినట్లనియు, వెంటనే వ్యాపారము సాగింపఉభయపక్షముల వారును ఆతురత జెందుచున్నారనియు మెహరాన్ నందలి విశ్వసనీయవర్గములద్వారా తెలియుచున్నది సోవియట్ రైల్వే వాగనులు పర్షియను సరిహద్దు వద్దకు వచ్చినవని, తాము తెచ్చిన చక్కెరను యిదివరకేదింప నారంభించినవని తెలియుచున్నది అయితే పుతర రాష్ట్రములలో స్థాపింపబడు పర్షియన్ ప్రభుత్వ కంపెనీలతో మాత్రమే వ్యవహరింప రష్యనులు ఒప్పుకొనిరని, ప్రయివేటుకంపెనీలతో సరాసరి వ్యవహరింప వారు ఒప్పుకొనలేదని ఈ వర్గములవారు చెప్పుచున్నారు వాణిజ్యము తిరిగి ప్రారంభమగునప్పుడు యుద్ధసంవత్సరములు బాటిక్కుండి మాస్కో స్టేట్ బ్యాంకు నందలి నేల మీగలలో మన్న 11 టన్నుల పర్షియన్ బంగారము, 80 లక్షల డాలర్ల భవిష్యత్తును సోవియటు ప్రతి ధులతోను, పర్షియన్ ప్రతినిధులతోను కూడిన ఒక కమిషను నిర్ణయించవలెనని రష్యా గావించిన సూచనను పర్షియా అంగీకరించనని తెలియుచున్నది

హంగరీలో ఎన్నికలు

బుడాపెస్, అక్టోబరు 22 హంగరీలో ఈ వేళ స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినవి మొత్తం 220 వేలమంది అభ్యర్థులు ఎన్నుకోబడ్డారు

ఒకేపట్టికలో అభ్యర్థుల పేర్లన్నటినీ వేసి వోటింగు జరిపారు ఆపట్టికకు సమ్మతినీ, అసమ్మతినీ మాత్రం వోటర్లు తెలియజేయటం జరిగింది. ఈపట్టికలో వర్కర్స్ పార్టీ (కమ్యూనిస్టు) ప్రతినిధులు 100కి 40 వంతులు మాత్రమే ఉన్నారు మిగిలిన వారంతా స్వతంత్రఅభ్యర్థులు, పీపుల్స్ ఫ్రంట్‌లో జేరిన ఇతరపార్టీల అభ్యర్థులు మాత్రమె

పత్రికా విలేఖరు లందరికీ ఎన్నికలు జరిగే పోలింగ్ స్టేషన్‌లను ఇష్టంవచ్చినట్లు వెళ్లి చూసే అవకాశం ఇవ్వబడ్డది పారిశ్రామిక ప్రాంతాలు, క్యాథలిక్ కేంద్రమయిన ఎస్టర్‌డోం మొదలైన అన్నిచోట్లకూడా విలేఖరులు తీసుకొనిపోబడ్డారు ఇప్పుడు దేశద్రోహ నేరం కింద శిక్ష అనుభవిస్తున్న కార్డినల్ మిండ్సెంటీపీఠం ఎస్టర్‌డోంలోనే ఉండేది

పోలింగ్ ప్రారంభమై నప్పటినుంచీ యూరజన దళాలు ఉత్సాహంతో నృత్యిగా నాలనుజరిపాయి మధ్యాహ్నం అయేటప్పటికి మొత్తం వోటర్లలో 95% వోటువేశారు ఈఎన్నికల్లో 55 వేలమంది పారిశ్రామిక కార్మికులు 132 వేలమంది స్వయంగా సాగు చేసేరైతులు, 10 వేలమంది మేధావులు, 8 వేలమంది వివిధవృత్తులవాళ్లు ఎన్నుకోబడ్డారు.

దేశంలోని నానా నాగరికతల సమన్వయం అత్యవసరం

కేంద్రమంత్రి హరేకృష్ణ మెహతాబ్ గారి అభిభాషణ

['ఆంధ్ర పత్రిక' విలేఖరి]

బరంపురం, అక్టోబరు 22 భారతదేశంలో యీ నాడు కనిపిస్తున్న విభిన్న నాగరికతలను సమన్వయం చేసి దేశానికంతటికి ఒకే రకమైన ప్రత్యేక నాగరికతను ఏర్పరచిన అవసరాన్ని గురించి, కేంద్ర పరిశ్రమల సరఫరా శాఖలమంత్రి హరేకృష్ణమెహతాబ్ గారు ఖల్లికోట విద్యార్థుల సమావేశంలో ప్రసంగించారు యీ సభకు న్యాయమూర్తి లింగరాజ పాణిగ్రాహిగారు అధ్యక్షత వహించారు భారతదేశం ఆర్య అనార్య, ముసల్మాన్, బ్రిటిషు నాగరికతల కలగలుపులగమే ఈనాడు భారత నాగరికతగా చెలామణి అవుతోంది కాబట్టి జాతీయ మనదగిన నాగరికతను ఏర్పరుచు కోవలసినన బాధ్యత ప్రతిభారతీయుని మీదావున్నది ఒరిస్సాలోని థింగ్ నాయకులు మొదలైన ఆదిమనివాసులు అనార్య నాగరికతకు చెందిన జాతులు స్వీకరించటంలో పూర్వం ఆశోక చక్రవర్తి అనార్యసంతతి వాదిచేత నాగరికతను అవలంబింప చేయడానికి శాసనాలు మొదలైన అధికార పూర్వకమైన చర్యలు చేశాడు ప్రతివయోజనునికి వోటుహక్కును కల్పించినమన రాజ్యాంగం ప్రకారం ఏ అదిమవాసి తెగవారినీ నాగరికత విషయంలో బలవంతం చేయలేము వారిని మనం అనునయ పూర్వకం ఒప్పించి, జాతీయ నాగరికతను ఆదేశ మంతటా వ్యాపింప జేయవచ్చు అస్పృశ్యత నిర్మూలన, కుల తత్వ నిర్మూలన ద్వారా గాంధీజీ మన నాగరికతలో, ఒక విప్లవాత్మకమైన మార్పును తేగలిగారు గాంధీజీ ఆచరించిన ఆ మార్గాలలోనే మనం కూడా ఈనాడు ఒకే మాదిరి సాంఘిక న్యాయాలు, కట్టు బట్టు ఏర్పరుచుకోవాలి అన్నిరకాల నాగరికతలకు అలవాలమైన దేశం పర్వతో ముఖమైన అభివృద్ధిని పొందలేదు ఒక నాగరికత చెందిన వర్గం మరొక నాగరికతకు చెందిన వర్గం పైఎల్లప్పుడూ కాలుదువ్వుతునే వుంటుంది ఉదాహరణకు మద్రాసు రాష్ట్రంలో ద్రావిడనాగరికతకు చెందిన వారిమూలంగా బ్రాహ్మణులు ఉనికికే ముప్పువస్తోంది వారు అనతి కాలంలో ఉత్తర హిందూస్థానానికి వలస పోవలసిన అగత్యంకూడా యేర్పడవచ్చు ఉత్తరాహులు దక్షిణాపథంలో వర్తక వ్యాపారం చేయకూడదనే నిబంధనాలు పెట్టరిచ్చాయి దేశానికి అంతటికీ ఆదరణీయమైన నాగరికతను సత్వరం రూపించుకోకపోతే విభిన్న నాగరికవర్గాలమధ్య పోరాటం, తన్నులాటం గా దేశవిచ్ఛిత్తి ఏర్పడకతప్పదు ఆస్ట్రేలియాలో మాదిరిగా ఆదిమవాసుల వోటింగ్ హక్కులను నిరాకరించిన మన దేశ ప్రజలు వెంటనే ఆదిమవాసులఅంగీకార పురస్పరమైన జాతీయ నాగరిక విధానాన్ని వెంటనే ఏర్పరుచుకోవాలి అని మెహతాబ్ గారు అన్నారు

ఈ మూడేండ్ల స్వతంత్ర జీవనంలో భారత దేశం, ఒకవైపుయుద్ధానంతర అనర్థాలు ఎదుర్కొంటూ, మరొకవైపున దేశవిభజన సంస్థాన విలీనీకరణ, కాశ్మీరు కాందిశీకుల సమస్యలు ఎదురైన సమస్యలను పరిష్కరించవలసివచ్చింది దేశసంపదఎంతో అభివృద్ధి కావలసివుంది కంట్రోళ్ళను తొలగించేయుగు దిగుమతులుతగ్గిపోవాలి, ప్రజలలోబుజుపర్తనం పెరగాలి

ఎన్నికలుగా బోతున్నందున కాంగ్రెస్ తన పద్ధతులను పునర్విమర్శించుకోవాలనీ,గతంలో గొప్ప గొప్ప త్యాగాలు చేశామన్న వారికి కాకుండా వర్తమానంలో ఆ వ్యక్తులకున్న విలువలతాబట్టి ప్రజలు తమ వోట్లను ఇవ్వాలనీ హెచ్చరించారు

ఛేంబర్ ఆఫ్ కామర్స్, సెంట్రల్ బ్యాంకువారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెప్పే సదర్భంలో మెహతాబు గారు ఇలా అన్నారు

ప్రజలలో నిర్వహణ నైపుణ్యం భారతి పడటం శోచనీయం ఉదాహరణకు గంజాములో చక్కెరఫ్యాక్టరీని స్థాపించటానికి అనుమతియిచ్చి ఎంతోకాలమైనా, అరైసెన్సు దారుడు భౌతికస్వామిక సంపాదించలేకపోయినందువల్ల ఈప్రయత్నం ఇంతవెనుకపడిపోయింది చైనా, జపాన్, జర్మనీలలో లాగే మనదేశంలోనూ కొద్దిపాటి పెట్టుబడితోనూ, స్థానికంగా సెంట్రల్ బ్యాంకులాంటి తావాతుకల బ్యాంకుల సహాయంతో స్థాపించగల చిన్న ఎత్తు పరిశ్రమలే వాంఛనీయం సూలు, వస్త్రం మొదలైన విషయాలలో కోటాలు ధరల కంట్రోలు లేకపోతే అవ్వాను, ఒరిస్సాలాంటి చిన్న రాష్ట్రాలు ఎంత బాధపడేవో చెప్తూ, ఒరిస్సాలో చిన్నఎత్తు పరిశ్రమలు చాలా అవసరమనీ, అంగుకు కావలసిన సలహాలను యీయటానికి ఒక జపాన్ నిపుణుని త్వరలో ఈ రాష్ట్రానికి పంపగలననీ మంత్రిగారు అన్నారు

కంట్రోళ్ళ విషయంలో సమర్థులైన ఉద్యోగులు లేనందువల్ల, వాటిని అమలు జరపటంలో లోట్లు జరిగాయని మంత్రిగారు ఒప్పుకొన్నారు కొలతలు తూనికలు మానాల విషయంలో ప్రభుత్వంవారు మెట్రిక్ విధానాన్ని అమలు జరుపదలచుకొన్న కొన్నికోట్ల రూపాయలు అందుకుఖర్చు కావలసివుండున

యూరప్ ఐక్యతకు అడ్డపడుతున్నది బ్రిటనే

ఫ్రెంచిమాజీ విదేశాంగమంత్రి ఆరోపణ

పారిస్, అక్టోబర్ 22 యూరప్ ఐక్యతకు అడ్డపడుతున్నది బ్రిటనేనని ఫ్రెంచి పాప్యులర్ రిపబ్లికన్ పార్టీ నాయకుడూ, వెనక 4 ఏళ్ళపాటు విదేశాంగమంత్రి పదవిని నిర్వహించిన జార్జ్ బీడోల్టు నేడు ఆరోపించాడు.

తనపార్టీ కార్యవర్గంలో మాట్లాడుతూ బీడోల్టు ఈ ఆరోపణను చేశాడు

"యూరప్ ఐక్యతకు ఈ విధంగా ఎంతో కాలం అంతూ పొంతూ లేకుండా ఆగివుండలేము మళ్లీ ఒకసారి తన వైఖరిని మార్చుకునే అవకాశం (నవంబర్‌లో స్ట్రాస్‌బర్గ్‌లో జరుగనున్న యూరప్ సమావేశం) ఇస్తున్నాము కాని కేవలం యూరప్ ఐక్యతను భగ్న పరచటానికే బ్రిటన్ యూరప్ కౌన్సిల్‌లో ఉండేట్లయితే, ఎక్కువ కాలం సహించలేము

యూరప్ అంతా కలిసి ఒక పెడరేషన్‌గా ఏర్పడకపోతే, నాశనంకాక తప్పదని బ్రిటన్ ప్రధాని అట్లీ 1989 లో చెప్పిఉన్నాడు అది జ్ఞాపకం తెచ్చుకోమని ఆయనకు నేను హెచ్చరిక చేస్తున్నాను" అని బీడోల్టు వివరించాడు

జర్మనీ ఆయుధధారణ విషయమై యూరప్ అంతటికీ సంబంధించిన పద్ధతిలో ఒక ఏర్పాటును చేయటానికి బ్రిటిషు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని బీడోల్టు వెల్లడించాడు

అనుకున్నదానికి హెచ్చుగా రష్యా పారిశ్రామికోత్పత్తి

లండన్, అక్టోబరు 23 : రష్యా పారిశ్రామికవస్తు సంపద యీ సంవత్సరం తొమ్మిది నెలల్లోనూ, అనుకొన్న దానికంటె, చాలా ఎక్కువగా ఉత్పత్తి అయిందని, మాస్కో రేడియో యివాళ ప్రకటించింది.

సంవత్సరం మూడవ పాదంలో ఉత్పత్తి నిర్ణీత ప్రమాణానికి 8% ఎక్కువగా ఉన్నదట

అయితే, కలప, కాగితము, పవర్ స్టేషన్లు, యంత్ర పరిశ్రమ, మొదలగు పరిశ్రమలను నిర్వహించే మంత్రిత్వ శాఖలు నిర్ణయించిన దానికంటే తక్కువ ఉత్పత్తి సాధించినవి అన్నిటికన్నా ప్రతిపంట నిర్వహించే మంత్రిశాఖ, రెట్టింపు పండించిందట.

ఆస్ట్రేలియాలో రైల్వే పనివారి సమ్మె

మెల్బోర్న్, అక్టోబరు 23 ఆస్ట్రేలియాలోని విక్టోరియా, న్యూసౌత్ వేల్సు, దక్షిణ ఆస్ట్రేలియా రాష్ట్రాలలో సమ్మెల కారణంగా రైలుబండ్ల రాకపోకలు ఈ రోజున పూర్తిగా నిలచిపోయినవి

విక్టోరియా రైల్వేపనివారి సమ్మెపట్ల సానుభూతి తెలియపరచడానికై న్యూసౌత్ వేల్సు, దక్షిణఆస్ట్రేలియాలోని రైల్వేపనివారు నాలుగుగంటలసేపు పనిని నిలుపు చేశారు

నియమితకాలంకన్న ఎక్కువకాలం పని చేస్తే తిమకు రావలసిన వేతనాలుగురించి, ఇతర రేట్లుగురించి విక్టోరియా రైల్వేపనివారు కొన్ని ప్రతిపాదనలు చేశారు ఆ ప్రతిపాదనల విషయంలో ఏర్పడిన తగాదా సమ్మె ప్రారంభానికి కారణం

ఈ తగాదా త్వరలో పరిష్కారమౌతుందని రైల్వేకమిషనర్లు కాని, కార్మికసంఘాలు కాని తెలపడంలేదు

ఆస్ట్రేలియా కార్మికసంఘాలసమాఖ్య ఆ దేశాల ననుసరించి ఈ సమ్మెతో సంబంధమున్న 19 కార్మిక సంఘాలు రేపు సమావేశం కానున్నవి

బొంబాయిలో జూహూ విమానాశ్రయంవద్ద కారుప్రమాదం

బొంబాయి, అక్టోబరు 23 బొంబాయి నగరానికి ఉత్తరంగా పదిమైళ్ళలోఉన్న జూహూ విమానాశ్రయంవద్ద నేటిఅపరాహ్నం ఒక మోటార్ కారు, లారీ ఢీకొన్నవి. ఈ ప్రమాదంలో ఇరువురు మృతిచెందారు మరి ముగ్గురికి గాయాలు తగిలినవి, గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చారు.

ప్రస్తుతంలో ఆ ప్రమాదాన్ని మానుకోవలసి వచ్చింది రాబోయే 15 పంటలలో ఈ విధానాన్ని దేశమంతటా అమలుజరిపించాలని ప్రభుత్వంఆలోచిస్తున్నదని మెహతాబ్ గారు అన్నారు

మెహతాబ్ గారు కొన్ని క్రీస్తుస్కూలు నవీన సాహిత్య పరిషత్తు, పాండా ఇంజనీరింగు వర్క్సు, భారతి వెజిటబుల్ ఫ్యాక్టరీ (ఛద్రపూర్)లను దర్శించారు. రాష్ట్రకాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వనాథ్ దాస్, ముఖ్యమంత్రి బాలకృష్ణ చౌదరీ, మరి ముగ్గురు ఒరిస్సారాష్ట్ర మంత్రులతోబాటు మెహతాబ్ గారు ఇక్కడకు వచ్చారు గంజాం జిల్లాబోర్డువారు సమర్పించిన సన్మానపత్రాన్ని స్వీకరించారు మెహతాబ్ గారు గతరాత్రి ఇక్కడనుండి కలకత్తా వెళ్లారు.

మలిన రక్తముయొక్క చెడు ఫలితములతో ఎందుకు బాధపడతారు ?

రక్తమును శుద్ధిపరచు అద్భుతమైన

—శారిబాది సారస—

సేవించండి.

కొరుకురు తెలుపు సెగ మేహము వాతము కీళ్లవాతము ఎగ్జిమా గజ్జి దురద వ్రణములు కురుపులు వుండ్లు మొదలైన వ్యాధులు విషములు రక్తములో నివసించును శారిబాది సారస రక్తమును శుద్ధిపరచు ప్రశస్తమైన ఔషధమని దశాబ్దముల తరబడి ప్రపంచములో పేరుపొందివున్నది అది కాలేయమునకు బలము చేకూర్చి పిత్తరసమును ఉత్తేజపరచును ప్రేగులను శుభ్రపరిచి రక్తములోని విషములను మాలిన్యములను పారద్రోలి పైన తెలిపిన జబ్బులను కుదుర్చును

మా బి క్యా ర స ము

కొరుకురోగ సంబంధముతో మొందిగా వున్న చర్మవ్యాధులకు శారిబాది సారసతో కలిపి మాణిక్యరసమును సేవించిన యెడల త్వరలో పూర్తిగా జబ్బులు నయమగును

సాధన ఔషధాలయ

ఆధ్యక్ష డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం ఏ, ఆయుర్వేద శాస్త్రి ఎస్ వి ఎస్

డక్క (లండన్) ఎం సి ఎస్ (అమెరికా) లోగడ బగల్పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు

బ్రాంచీలు ఏజన్సీలు ఇండియా పాకిస్తానులంతటను కలవు
మద్రాసు బ్రాంచి : 17 పి వ్రాడ్వే
మైసూరు బ్రాంచి : 1067 త్రిరాంపేట
బెంగుళూరు ఏజన్సీ బ్రాంచి : ఏల్వర్ జూబిలీ హిర్కు రోడు
మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా స్టేట్సులకు సోల్ ఏజంట్లు : శ్రీనివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్సు శేవర్లి గుంటూరు జిల్లా

భోజన సమయమున మారవాడీలకు
రుచికరమగునది జిలేబి

టీ సమయమున
అఖిల భారతీయులకు
రుచికరమగునది
పార్లేవారి గ్లూకో
బిస్కత్తులు
★ అఖిల జాతియైక్యతకు ఆకర్షణైక నిదర్శనము. ★
EVEREST P 93 TL

ఈ ఓడనాయకుడు తన ఆహారము డాల్డాతో వండబడాలని పట్టుపట్టుచున్నాడు



—అతని ప్రతిదినపు శక్తిని తిరిగితెచ్చుకొనుటకు సహాయపడుటకు !

HVM. 117 172 TL

లోకల్ న్యూస్

గుంటూరు

అనిబిసెంటు జన్మదినోత్సవము సందర్భములో గుంటూరు జిల్లా హిందూస్థాన్ స్కౌట్ సంఘంవారు జాతీయ స్కౌట్ వుద్యమమునకు ప్రథమకవిమనవరుగా మన్న అయ్యంకి వెంకటరమణయ్యగారిని గౌరవించారు ఈ సమావేశమునకు రాయప్రోలు లింగనసోమయాజిగారు అధ్యక్షత వహించారు

గుంటూరుజిల్లా వైద్యసంఘ సమావేశం యస్ సుందరరాజన్ గారి అధ్యక్షతన జరిగింది నూతన సంవత్సరమునకు డా॥ ఆనంబర్ల శేషాద్రిపతిరావుగారు అధ్యక్షులుగను డా॥ పత్రిహారి విఠలరావుగారు ఉపాధ్యక్షులుగను డా॥ సి రామదాసు డా॥ వి అనంతరామశాస్త్రిగార్లు కార్యదర్శులుగను, డా॥ అమరేశ్వరరావు, సుందరరాజన్, పి వరదమ్మచౌదరి, జి వి హనుమంతరావు, సి హనుమంతరావు, వై సీరిరెడ్డిగార్లు కార్యవర్గ సభ్యులుగను, రాష్ట్ర వైద్యసంఘమునకు డా॥ చిలౌనందము, జి ఎ హనుమంతరావు యన్ ఖుల్లి కొణ్ణారావు, సి రామదాసుగార్లును ఎన్నిక అయిరి డా॥ జి వి హనుమంతరావు, డా॥ పత్రిహారి విఠల్ రావుగార్లు కేంద్రసంఘంలో సభ్యులుగా ఉంటూవున్నారు.

చీరాల

ఈ మునిసిపల్ ప్రాంతంలో వంటనే పంచదార రేషనింగు అమలు పెట్టవలసినదని గుంటూరుజిల్లా కలెక్టరు ఉత్తరవు చేసినట్లు తెలిసినది, మనిషికి నెలకు 24 తులములు చొప్పునఇస్తారట పేమన యోగీంద్రాశ్రమములో ఊటుకూరి రామయ్య (శెట్టి గారి అధ్యక్షతను వేమనజయంతి జరిగెను అన్నదాత నాగేంద్రుడు, కర్ణవీర నాగేశ్వరరావు తదితరులు వేమన జీవితమును గూర్చి ఉపన్యసించిరి ఆశ్రమస్థాపకుడు మున్నం నాగేంద్ర రెడ్డి ధన్యవాదములతో సభ ముగిసెను యోగాసనముల ప్రదర్శన జరిగెను

చీరాల పేరాల జాండ్రపేట కాఫీ హోటలు యజమానుల సంఘ సభ నిన్న రావూరి శివరామయ్య చౌదరిగారి అధ్యక్షతను జరిగినది కాఫీ హోటలు యజమానులకు అమ్మక పన్ను విధింపులేకుండా మినహాయించమని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించిరి చీరాల కేంద్రమునకు నిర్మాయించిన పురపాలక కోటాను నెల 150 బస్తాల వరకు పెంచమని జిల్లా కలెక్టరుగారిని కోరిరి

నర్సారావుపేట

ఎమ్మగడ్డలు పురాంతకలు (50) అక్టోబరు 15 న గుంటూరునుండి యిచ్చటకు 11-45 నిముషములకు వచ్చు ట్యాక్సింబరుక్రింద పడిచనిపోయెను ఈ మరణమునకు ఏకోకటుంబ ఇబ్బందులు కారణమని తెలియుచున్నది

* స్థానిక ఆఫీసర్లక్లబ్బు సభ్యులు యీ నెల 14 న జిల్లాకలెక్టరు సి ఆరుళ్ దాస్, పోలీసు సూపర్నింటెండెంటు ధనరాజులనాయుడు, జడ్జీ బి యస్ రాయిగార్లు యిచ్చటకు వచ్చినప్పుడు వారి గౌరవార్థము అల్పాహార విందు చేసిరి

ఉప్పాడ

ఉప్పాడ, కొత్తపల్లి చేనేత వస్త్రవ్యాపార సంఘమునకు రొబ్బి సూరన్న (ప్రెసిడెంటు), అల్లాడ వెంకటస్వామి (కార్యదర్శి) బీరక దాలప్పన్న (సహాయ కార్యదర్శి, పుత్సల రామలింగం, బీరక ముసలయ్య, సుమ్మెళ్ళ వీర్రాజు, దేవం అబ్బాయి, పడాల సత్తిరాజు, సగిన్ దాస్ ఆత్మారాము, పడాల నాగయ్య, కొండపల్లి బస్వరాజుగార్లు ఎన్నిక అయిరి

వేటపాలెము

స్థానిక క్రీస్తుకాపరమేశ్వరి వైశ్యసంఘ వార్షికోత్సవము, నరసరావుపేట కాలేజీ ప్రిన్సిపాలు యిలీంద్ర రంగనాయకులు గారి అధ్యక్షతను జరిగింది ఉపన్యాసములు చెప్పిన బాలురకు పంపుడు తిరపున బహుమతులు పంచిపెట్ట బడినవి

ప్రొద్దుటూరు

కెనరా ఇండస్ట్రియల్ అండ్ బాంకింగు సిండికేటీ లిమిటెడ్ నారి స్థానిక శాఖవారు శుక్రవారంనాడు ఆసంస్థయొక్క రజతోత్సవాన్ని జరిపారు జి క్రిష్ణమూర్తిగారు అధ్యక్షతవహించారు. బీదవారికి ఎక్కువసౌకర్యము కలిగించే "పిగ్మీ" డిపాజిట్టు పద్ధతిని యీ సంస్థప వేళ పెట్టినందుకు ఆయాజమాన్యాన్ని అభినందించారు

అనంతపురం

స్థానిక హాస్పిటల్ అడ్వయిజరీ కమిటీ కి తీర్మానం స్థానిక సమావేశమై ఆస్పత్రిలోని లోపములను గూర్చి చర్చించిరి జిల్లాకలెక్టరు, అధ్యక్షతవహించిరి ఆస్పత్రికితగిన భవనములు లేక ఆరోగ్యప్రదేశములో నున్నదనియు విమర్శించుచు క్రొత్తభవనముల ఆవశ్యకమును గూర్చి పలువురు ప్రసంగించిరి ఆస్పత్రిలో కామెర్ల నిమిత్తం వెల్ఫేరు కమిటివారు మరియొకగది కటించుటకు పదివేలు విరాళ మొసగినట్లు తెలుపబడెను

మార్కాపురం

ఈ వూరి వంపెద్దు, గుర్రపుబండ్ల వాండ్లు అక్టోబరు 14 న గాదె రామిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై, ఈవూరి స్టేషను నుంచి ఊళ్లోకి నడుస్తున్న ఏబిల్ బస్సు సర్వీసును రద్దుచేయాలనీ అధికారులను కోరుతూ తీర్మానించారు. పేకుబ సర్ సాహెబు ఈ బస్సు సర్వీసువల్ల బండ్ల వాళ్ళ కుటుంబాలు 60 జీవనాధారం కోల్పోతున్నారని ఉపన్యసించారు

కొత్తపల్లి

పిఠాపురం తాలూకా కొత్తపలి ఫిర్కా చేనేతవస్త్ర ఉత్పత్తి విక్రయదారుల సంఘం రవణం రంగయ్యగారి అధ్యక్షతన, 13 న సమావేశమైంది ఆ సమావేశంలో పాదనవాగన్న గారిని అధ్యక్షుడుగాను, దండా వెంకట్రావుగారిని ఉపాధ్యక్షుడుగాను, లొల్ల వెంకట్రావుగారిని కార్యదర్శిగాను, దొంతంశెట్టి వెంకటసుబ్రహ్మణ్యంగారిని సహాయ కార్యదర్శిగాను, రవణ రంగనాయకులుగారిని కోశాధిపతిగాను ఎన్నుకొన్నారు

రాజమండ్రి

గాంధీకుటీరం యాజమాన్యాన జరిగిన 82 రోజుల గాంధీజయంతి ఉత్సవం అక్టోబరు 20 న సమాప్తమయింది ఆఖరిరోజు సభకు తెన్నేటి సత్యనారాయణగారు అధ్యక్షతవహించారు డా॥ లంక సత్యంగారు సర్వోదయ ఆశయాలను గురించి ఉపన్యసించారు

నర్సాపురం

నర్సాపురం ప్రెస్ పనివారు డాక్టర్ తోలేటి ప్రేరాజుగారి అధ్యక్షతన సమావేశమై ఈ దిగువ కార్యక్రమమును ఎన్నుకొన్నారు

అధ్యక్షుడు మానెం శ్రీనివాసరావుగారు, కోశాధిపతి: బిందా కేశవస్వామిగారు, కార్యదర్శి: వేపూరి నరసింహారావుగారు, కార్యవర్గసభ్యులు పూరెల్ల వెంకటేశ్వరరావు, అధికారి సత్యనారాయణ, పంబలదీని వీరన్న, గరికపర్తి తాతయ్య, కూర్మం శేషయ్య, వరదా గోపాలం, కరిం శెట్టి సత్యనారాయణగార్లు

నూజివీడు

స్థానిక పోలీసు సర్కిలు ఇన్స్పెక్టర్ యన్ నాగేశ్వరరావుగారు స్పెషల్ సర్కిల్ ఇన్స్పెక్టరుగానియమించబడినారు హైద్రాబాదునుంచి ఇక్కడకు పోలీసు సర్కిలు ఇన్స్పెక్టర్ గావచ్చిన ఆర్ యన్ పట్నాయక్ గారికిని, నాగేశ్వరరావుగారికిని నూజివీడు తాలూకా వ్యవసాయకూలీ యూనియన్ వారు విందు చేశారు

నూజివీడు తాలూకా ఆహారధాన్యసంఘం వారు స్థానిక డిప్యూటీ కలెక్టరుగ వేదాంతంగారి అధ్యక్షతన నేడు సమావేశంకావలసి ఉన్నది కోరమ్ లేని కారణాన ఈ సమావేశాన్ని వాయిదా వేశారు

ధూళిపాళ్ల

బెజవాడ — మాచెర్ల సెక్షనులో నత్తెనపల్లి — రేడ్డిగూడెం మధ్య ధూళిపాళ్ల పద్ధ ప్రయాణీకుల సౌకర్యార్థము పాశింజరు బండ్లకు నాపులకు యీ నెల 15 న దొనకొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టరుగారు ప్రారంభించిరి అల్పాహార విందు జరిగెను

కర్నూలు

కర్నూలుమండల లలితకళా పరిషత్తు వారు కిరస్మస్ రాత్రుల సందర్భమున పారిస్వత సమావేశములు, విద్యార్థికి విద్యార్థులకు సంగీతపోటీలు యేర్పాటుచేసిరి సమావేశములను జిల్లా ముదనబు పి రఘుబాధశాస్త్రిగారు ప్రారంభించిరి టి వి యస్ - శాస్త్రి రామచంద్రశాస్త్రి, సురవరం ప్రతాపరెడ్డిగార్లు ఉపన్యాసములు చేశారు; సంగీతపోటీలలో పాల్గొన్న కనకవల్లికి బహుమతి యిచ్చిరి వ్యాసరచన పోటీలలో యువనరసింహారెడ్డి, సుదర్శనరావు, వక్తృత్వ పోటీలలో జయసేనరావు, యువనరసింహారెడ్డిలకు బహుమతులు యిచ్చిరి పరిషత్తు ఉపాధ్యక్షుడు వి నారాయణమూర్తిగారు బహుమతులు పంచిపెట్టిరి

కర్నూలుజిల్లా ఉపాధ్యాయ సంఘమువారికి కర్నూలు మున్సిపాలిటీవారు ఉచితముగా ఒసంగిన స్థలములో భవన నిర్మాణమునకు మున్సిఫ్ చైర్మన్ మహబూబ్ అలీఖాన్ గారు కంకుస్థాపన చేసిరి సంఘకార్యదర్శి హెచ్ కృష్ణమూర్తిగారు భవనము నిర్మించుటకు యెల్లరు సహాయము చేయవలెనని కోరిరి జె శంకరయ్యగారు అధ్యక్షతవహించిరి. కే యన్ పశుపతిగారి వందనములతో సభ ముగిసెను

ప్రభుత్వము చట్టంక్రింద గత జూలైలో అరెస్టుఅయి, కడలూరు జైలు నిర్బంధంలో ఉన్న స్థానిక న్యాయవాది ఎం మల్లయ్యగారిని ప్రభుత్వంవారు బేషరతుగా విడుదల చేశారు మల్లయ్యగారు 15 న ఇక్కడకు తిరిగివచ్చారు

కాళహస్తి

స్థానిక క్రొత్తపేట బోర్డు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తలిదండ్రుల సమావేశము బి లక్ష్మీ నరసింహశాస్త్రిగారి అధ్యక్షతన జరిగెను జి బి సభ్యుడు, పి సి నారాయణశెట్టి, ఈశ్వరయ్యశెట్టి, హెడ్మాష్టరు బి శిద్దయ్యగార్లు, పిల్లల విషయంలో తలిదండ్రుల బాధ్యతలను గురించి ప్రసంగించిరి

ఏర్పేడు పోలీసువారు, అమ్మపాళెం కృష్ణారెడ్డి, తలారి సురప్పలను, 4 మంది బక్కర తీసికొని పోవుచుండగా స్వాధీనపరచుకొని అరెస్టుచేసి జామీనుపై విడుదల చేసిరి దర్యాప్తు జరుగుచున్నది

సామర్లకోట

ఈ పట్టణ యువజనకాంగ్రెసు సంఘ ప్రారంభోత్సవము అక్టోబరు 15 న యార్లగడ్డ కాతిబ్బాయిగారి అధ్యక్షతను జరిగెను గోలి సత్యనారాయణమూర్తి, అల్లకచిన వీరభద్రంగార్లు పాల్గొనిరి పట్టణ యువకాంగ్రెసు అధ్యక్షులు ఎం నుట్టపల్లి బలయ్యగారు అధ్యక్షులుగ, కార్లమండ సుబ్బారావుగారు కార్యదర్శిగ, కూర్మా వెంకట్రావుగారు సహాయ కార్యదర్శిగ, పడాల రామారావు, గొల్లపల్లి జగ్గారావు, కట్టా వీర్రాజు, తాడువేల్ వీర్రావు, కుడూ సూర్యనారాయణ, అనూద్యల బాలగంగాధరంగార్లు కార్యవర్గ సభ్యులుగ ఎన్నికైనారు

విజయవాడ

గూడూరు సుభద్రమ్మగారు (71), 18-10-1950 న పరలోక గతురాలైరి వీరు అనేక దివ్యస్థలములు సేవించినారు శ్రీశైలంలో పేతమ్మవారికి తమ కానుకల పేరు సమర్పించినారు ఉత్తరక్రియలు భక్తి లక్ష్మణరావుగారు జరుపుచున్నారు.

క్రీడారంగం

తిరుపతిలో క్రికెటు పోటీ

శ్రీ వెంకటేశ్వర కాలేజీ జట్టు గెలుపు

తిరుపతి, అక్టోబరు 23 మొన్న ఇక్కడ శ్రీ వెంకటేశ్వర కళాశాల జట్టుకు చిత్తూరు వై. ఎం సి ఏ జట్టుకు జరిగిన క్రికెటు ఆటలో మొదటిజట్టు గెలిచింది

స్కోరు వివరాలు —

వెంకటేశ్వరకళాశాల జట్టు 71 (వి ప్రభాకర్ 20 ఎస్ వి పట్టాభిరామన్ 22 పరుగులకు 5 వికెట్లు, గణేశన్ 16 పరుగులకు 3 వికెట్లు, శంకర్ 12 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నారు)

చిత్తూరు వై ఎం సి ఏ జట్టు 26 (పి ఎన్ చెట్టి 8 పరుగులకు 5 వికెట్లు, వి సి ఎస్ పాణి 5 పరుగులకు 4 వికెట్లు తీసుకొన్నారు)

ఇంటర్ యూనివర్సిటీ ఈతపోటీలు

మద్రాసు, అక్టోబరు 24 మద్రాసు యూనివర్సిటీ అధ్వర్యాన నిర్వహింపబడనున్న ఇంటర్ యూనివర్సిటీ ఈతపోటీలు యీ నెల 28 29 లలో జరుగుతాయి ఈ పోటీలు ఉదయం 8 గంll మండి 11 గంll వరకు సాయంకాలం 3 గంll నుండి 5 గంll వరకు జరుగుతాయి

ఇంటర్ కాలేజీ లీగ్ పోటీలు

మద్రాసు,అక్టోబరు24 మద్రాసు కాలేజియేట్ అథిలెటిక్ అసోసియేషనువారు మొట్టమొదటిసారిగా లీగ్ పద్ధతిమీద నడుపుతున్న ఇంటర్ కాలేజీ లీగ్ పోటీలు పూర్తి అయినవి ప్రతిరకం ఆటలోను ఛాంపియన్సును నిర్ణయించేటందుకుగాను ప్రతి గ్రూప్‌లోను మొదటి రెండు జట్టులు సెమీఫైనల్సులో ఆడుతాయి గెలిచినవారు ఫైనల్సులో ఆడుతారు మదరాసు లా కాలేజి జట్టు (వి పంతులు, పి రామకృష్ణ) టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పొందారు మిగిలిన ఆటలు యీ కింది విధంగా జరుగుతాయి

క్రికెటు — ప్రెసిడెన్సీ × మద్రాసు మెడికల్ కాలేజి, లయోలా × లా కాలేజి ఈ రెండు సెమీఫైనల్సు ఆటలు యీ నెల 28 న జరుగుతాయి గెలుపొందిన వారు ఫైనల్సులో నవంబరు 4 న ఆడుతారు

బాస్కెట్‌బాల్ — స్టాన్లీ మెడికల్ కాలేజి × మద్రాసు మెడికల్ కాలేజి, లయోలా × లా కాలేజి ఈ ఆటలు 26 న లేదీన జరుగుతాయి ఫైనల్ ఆట ఆ మరుసటి రోజున జరుగుతుంది

వాలీబాల్ — క్రిస్టియన్ కాలేజి × మద్రాసు మెడికల్ కాలేజి; స్టాన్లీ మెడికల్ కాలేజి × లా కాలేజి సెమీఫైనల్సు ఆటలు 26 న లేదీన ఫైనల్ ఆట 27 న జరుగుతాయి హాకీ ఫుట్‌బాల్ ఆటల కార్యక్రమం తిర్వాతి ప్రకటించ బడుతుంది. ఈ ఆటలు నవంబరులో జరుగుతాయి

జూనియర్ జోనల్ క్రికెటు టూర్నమెంటు

ఎగ్మూర్ జట్టు గెలుపు

మద్రాసు, అక్టోబరు 24 మద్రాసు క్రికెటు అసోసియేషన్‌వారు వి సుబ్రహ్మణ్యం స్మారక కీల్టుకుగాను నడుపుతున్న జూనియర్ జోనల్ క్రికెటు టూర్నమెంటులో ఎగ్మూరుజట్టు ట్రిప్లికేన్ జట్టును ఓడించింది

స్కోరు వివరాలు —

ట్రిప్లికేన్ జట్టు 167 (జి రంగనాథన్ 42 టి కె దీనదయాళు 68 డబ్ల్యు కృష్ణన్ 22 రాజశేఖర్ చెట్టి 31 పరుగులకు 5 వికెట్లు, బాగ్లే 39 పరుగులకు 3 వికెట్లు తీసుకొన్నారు)

ఎగ్మూర్ జట్టు 6 వికెట్లకు 170 (రాజశేఖర్ చెట్టి 41 మన్మథ సుందరం 10 జక్రయ్య 66 అవుటు కాలేదు రంగనుణి 38 పరుగులకు 2 వికెట్లు తీసుకొన్నాడు)

రోవర్సుకప్ ఫుట్‌బాల్

జి ఐ. పి రైల్వేపై మద్రాసు వింకో క్లబ్బుజట్టు గెలుపు

బొంబాయి అక్టోబరు 28 రోవర్సుకప్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో మద్రాసు వింకోక్లబ్బుజట్టు, జి ఐ పి రైల్వేజట్టును నేడు ఓడించి సెమీఫైనల్సుకు వచ్చింది. వింకోజట్టులో పద్మనాథన్, గఫూర్, అలగిరిస్వామి, అంజనేయులు మంచిసైపుణ్యం చూపించారు

వింకోజట్టులో యీ కిందివారు అడారు మూర్తి అంజనేయులు రాఘవులు, గోవిందన్, అలగిరిస్వామి, గఫూర్, అయ్యాదొరై, సులాం, పద్మనాథన్ గణేష్, కందస్వామి

మద్రాసు ఫుట్‌బాల్‌లీగ్

మద్రాసు, అక్టోబరు 24 మద్రాసు ఫుట్‌బాల్ లీగ్ మొదటి డివిజన్ ఆటలో ఎం ఎస్ ఎం రైల్వేజట్టు, పచ్చయప్ప జట్టును ఓడించింది. ఎం ఎస్ ఎం రైల్వే జట్టు మునస్వామి, శ్రీరామమూర్తి, రాజాబాబిర్, గోపాల్, గోవిందరాజులు, రామనాథన్, లోకనాథన్, రాజేంద్రన్, అంథోనీదాస్, మాధవన్ దొరైస్వామి పచ్చయప్పజట్టు - వేణుగోపాల్, మహేందర్ సింగ్, పి కె బాలసుబ్రహ్మణ్యం, మానిలా మణి, మాన్యుల్, గోవిందన్, నారాయణ్, సచ్చిదానందం కేశవన్, కె బాలసుబ్రహ్మణ్యం, రంగనాథన్

దూరప్రాచ్యంలో ఇండియా ఫుట్‌బాల్ జట్టు పర్యటన

కలకత్తా, అక్టోబరు 28 దూరప్రాచ్యంలో పర్యటించుటకు గాను 18 మందితో కూడిన ఇండియా ఫుట్‌బాల్ జట్టు ఒకటి నిన్న యిక్కడ బయలుదేరి రంగూన్ వెళ్ళింది ఈ జట్టు రంగూన్‌లో యీ నెల 24, 26, 28 29 తేదీలలో 4 ఆటలు ఆడుతుంది అనంతరం రంగూన్ నుండి హాంకాంగ్, విమానంలో వెళ్ళి అక్కడ నవంబరు 8,5,8 తేదీలలో మూడు ఆటలు ఆడుతారు తిరిగి వచ్చేటప్పుడు ఈ జట్టు సింగపూర్‌లోను, ఇండోనీషియాలోను కొన్ని ఆటలు ఆడవచ్చునని తెలుస్తున్నది

ఢేరాడూన్‌లో క్రికెటుపోటీ

ఢేరాడూన్, అక్టోబరు 28 కామన్వెల్తు జట్టుకు, భారతసైన్యం జట్టుకు యిక్కడ జరుగుతున్న క్రికెటుపోటీలో సైన్యంజట్టు మొదటి ఇన్నింగ్సులో మొత్తం 85 పరుగులు మాత్రం చేసింది కామన్వెల్తు జట్టు రెండవ ఇన్నింగ్సులో 8 వికెట్లు నష్టపోయి 204 పరుగులు చేసి డిక్లేర్ చేసింది అంటే భారతసైన్యం జట్టు 339 పరుగులు చేసినట్లో గెలుపొందినదన్న నేడు ఆట రెండవ రోజు సాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి సైన్యంజట్టు 2 వికెటు నష్టపోయి 21 పరుగులు చేసింది సైన్యంజట్టు మొదటి ఇన్నింగ్సులో ఇంద్రజిత్తు 30 పరుగులు చేసి అవుటు కాకుండా ఉన్నాడు

కోటీశ్వరుడైన గ్రీకు కమ్యూనిస్టు పిల్లల సమస్య

ఏథెన్సు, అక్టోబరు 23 కోటీశ్వరుడైన గ్రీకు కమ్యూనిస్టు స్ఫ్రాటిస్ జెర్బినిస్ పిల్లలు ముగ్గురు నిన్నటి రోజున తమ పినతండ్రి అడ్మిరల్ జార్జిబాలీ తోకలసి ఇక్కడకు చేరుకున్నారు ఈ ముగ్గురు పిల్లలకు రెండు లక్షల పౌండ్ల విలువ కలిగిన ఆస్తి ఉన్నది వీరి సంరక్షణ కర్తృత్వం గురించి ఏథెన్సు, పారిస్, అలెగ్జాండ్రియా నగరాలలో దావాలు జరుగుతున్నవి

జారితండ్రి జెర్బినిస్ వారిని హంగేరికి పంపించి, కమ్యూనిస్టులుగా తయారు చేయాలని తన విల్లులో సూచించాడు అంతేకాక, వారు మృతి చెందే పక్షంలో తన ఆస్తి అంతా గ్రీకు కమ్యూనిస్టు పార్టీకి చెందాలని కూడా ఆయన ఆదేశించాడు ఆ ఆస్తికై కమ్యూనిస్టులు వారిని హత్య చేయవచ్చునని ఆ పిల్లల బంధువులు భయపడుతున్నారు (గ్లోబ్)

జనపనార వస్తువులపై ఎగుమతి సుంకముల హెచ్చింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 21 జనపనారతో చేయా వస్తువులపై (హెసియన్సు) ఎగుమతి పన్నును టన్నుకు రూ 350/- నుండి టన్నుకు రూ 750 కు హెచ్చింప భారతప్రభుత్వము వారు నిశ్చయించినది ఆర్థికశాఖవారు ప్రకటించుచున్నారు ఈ హెచ్చింపు వెంటనే అమలులోనికి వచ్చును

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 24

బంగారు - వెండి నేడు మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి ఎడ్వర్డ్ బొమ్మ పేల్సు టాక్సులోసహా తు 76 0-0 పెట్టాబంగారు తులం 110 4 0 మూసబంగారు 108 12-0 నీనువెండి తులం 100 కి (రెడి) 182-12-0 వెండి తులం 1-కి 1-14-0.

వేరుసెనగ, (581 పౌ1-కి ఎక్సు బోస్తాగిడ్డంగులు (మెషీన్ - పేల్సుటాక్సులో సహా) టోలుబోలు తు 200-0-0

ఆముదం

500 పౌన్లుగల బారువ ఒకటికి తు 340, 345

పంచదార

"నెల్లికుప్పము" (2 అందరు) 89-7-1

"ఆయాం" తు 98-2-6

న్యూయార్కు దూది

న్యూయార్కు, అక్టోబరు 23

డిసెంబరు 39 38/39 40 మార్చి 39 44/39 44 మే 39 30/39 35 జూలై 38 84/38 85 అక్టోబర్ 35 42/35 42 డిసెంబర్ 35 20/35.20 మార్చి 35 07/ నా

మిడ్లింగ్ హోజరు 41 18

డిసెంబరు (గరిష్ఠధర) 39 76

(కనిష్ఠధర) 39 36

డిసెంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెల 39 50

,, ముగింపు - పెల 39 44

కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పి జ్వరము పండ్లనొప్పి వాళ్ళనొప్పి కీళ్ళనొప్పి మరియు వరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

బాధపడువారందరికి అనాసిన్ శీఘ్రముగాను నిశ్చయముగాను బాధను తొలగించును ఎందువలననగా అనాసిన్‌లో నొప్పినివారి కట్టు గుణములుకల ఫినాసిటిన్ క్వినైన్ కాఫిన్, అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ గంధు మరియు యీ మాత్రలు ప్రతి యొక్కరి అందుబాటులోగల వెలకు అమ్మబడుచున్నవి అందువల్ల నేడే అనాసిన్" ను కొని రేపటి వ్యాధులను ఎదుర్కొన సిద్ధపడుడు.

పాకెటొకటికి అణా రెండు
14 మాత్రల ట్యూబులయందు
50 మాత్రల సీసాలందు
2 మాత్రల పాకీటులందు

ఇండియాలో తయారుచేయువాడు జిమోస్ట్రీమానర్సు అండ్ కంపెనీ లి బొంబాయి కలకత్తా మదరాసు ఢిల్లీ వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ న్యూయార్క్ యు యస్ ఏ వారివద్దనుండి లైసెన్సుపొందబడినది

ANACIN — DOES NOT HARM THE HEART — DOES NOT UPSET THE STOMACH — CONTAINING QUININE — WHITEHALL PHARMACEUTICAL COMPANY NEW YORK U.S.A.

అనాసిన్ TRADE MARK REGISTERED బిళ్లలు

కాసబిన్

ప్రసిద్ధమైన దగ్గు మందు

ఇదిజలుబు,దగ్గు,ప్రారంభదశలోనుముదిరినన, రొమ్ము పడిశము, న్యూమోనియా, కక్కువాయిదగ్గు, వుబ్బసము తదితర శ్వాస సంబంధమైన జబ్బుల కన్నిటికి అమోఘ చికిత్స

బెంగాల్ కెమికల్ కలకత్తా-బొంబాయి-కాన్పూర్

ఏజంట్లు: ఎన్. దేశాయ్ గాండర్ అండ్ కో, 41, బందరువీధి,మద్రాసు

పామ్‌అలివ్‌తో అందమును పొందువిధానమిదియే

14 రోజులలో అందమైన శరీరకాంతికి!

అన్ని శీతోష్ణ పరిస్థితులలోను, వివిధ వయస్సులగు 1285 స్త్రీల శరీరములమీద పామ్ అలివ్ సబ్బుతో అందమును పొందు విధానము పరిశీలించబడినది 14 రోజులలోనే ప్రతిముగ్గురిలో ఇద్దరికి చక్కని శరీరకాంతి ఏర్పడినది

మీరు చేయవలసినవని: మీ ముఖమును పామ్‌అలివ్ సబ్బుతో మందుకడిగి సబ్బు పెడుగున 60 సెకండ్లు మీ శరీరముమీద దద్దవలయును నిమ్మలనీళ్ల తోకడుగుడు ఇట్లు 14 రోజుల దినము వరకు 3 సార్లువంతున చేయవలయును యీ విధముగా దుద్దుటవలన మీ శరీరమునకు నూతన లావణ్యము వరిఢక్రత ఏర్పడును.

పామ్‌అలివ్ శరీరమునకు సహజమైన అందమునిచ్చును

పామ్‌అలివ్ సబ్బుతో అందమునుపొందు విధానము నేడే ప్రారంభింపుడు

PALMOLIVE — పర్దర్శిని 7 అణాలు స్థానిక మ్యూజియము ఆదమము

డిలక్సు

పేరునందును మాదిరియందును ప్రఖ్యాతి చెందిన సైకిలు టైరు. తయారుచేసిన వారు

గుడ్‌ఈయర్

ప్రపంచమునందు అసంఖ్యాకమైన టైర్లను తయారుచేయువారు

డిలక్సు సైకిలు టైర్లు మీకు ఒసగగల లాభములు

* అధికమైన జాగ్రత
* ఖర్చు తక్కువ
* అధిక కాలము మన్నగల్గుట

GOOD YEAR

రేడియో

అక్టోబర్ 26 గురువారం

విజయవాడ

ఉ 6 55 ప్రాతఃస్మరణం 7 తెలుగున వార్తలు 7-15 మధుర మణిఅయ్యర్ (రి) 7-30 కె కామేశ్వరి 8 ఆంగ్లమున వార్తలు 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 చిత్రవాణి (రి) దేవత, చెంచులక్ష్మి, పల్నాటియుద్ధం, ద్రోహి, కృష్ణప్రేమ, అనోఖీ ఆదా, బీ తేదిల్, చాంద్, ఛీఛా లే ఆజాదీ 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2 పయోనిక్ నిలయ విద్యాంసుడు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు

సా 5 30 కె కామేశ్వరి 6 ఆంగ్లమున వార్తలు 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) టి సూర్యకుమారి 6 30 గ్రామస్థుల కార్యక్రమం స్వతంత్ర భారతగేయము, వ్యవసాయగోష్ఠి, విశేషాలు, ప్రకటనలు, ధరలు, వాతావరణము 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం నాటికా గీతావళి 7 30 వాద్యసంగీతం (రి) జి ఏకదండపాణి వీణ 7 45 సంగీత సంప్రదాయ ప్రశంస, మరుగుపడిన కీర్తనల పద్ధతులు ప్రసంగం పోలవరపు రామచంద్రరావు 8 0 త్యాగరాజేమ రూపకము రచన ఘట్టి ఆంజనేయశర్మ 8 15 మద్రాసు వలె 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 మద్రాసు వలె 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ 7-0 స్వాగతము 7-30 ఎ రామమూర్తి 8 ఆంగ్లమున వా॥

మ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి మావల్ల కాదమ్మా గోపీకాగీతం అందము పెంచిన పగ పద్మిని ప్రసంగం బారంగివాద్యము దుస్తుల కిత్తిరింపులు ప్రసంగం ఎస్ చంద్రమతి. 1-30 ఆంగ్లమున వా॥ 1-40 హిందీలో వా॥ 1-50 ఫీలిం సంగీతం రి 2-10 బి వలె 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళము వలె 4-30 పాశ్చాత్య సంగీతం రి

సా 5-30 సి కిదర్ వేబుపిళ్లై వాగస్వరం 6-0 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము ఆంగ్లమున 6-20 ఎస్ ముత్తుమీనాక్షి 7-0 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 7-30 తమిళమున ప్రసంగం 7-45 గీతమంజరి (రి) 8-0 (బి) వలె 8-15 రాగం తానం పల్లవి సాత్తూర్ ఎ జి సుబ్రహ్మణ్యం 9-0 ఆంగ్లమున వా॥ 9-15 విద్య జాతి ఆంగ్లప్రసంగం ఎస్ గోవిందరాజులు 9-30 (బి) వలె 10-0 పాశ్చాత్య సంగీతం (రి) 10-30 ముగింపు

మద్రాసు (బి)

ఉ 7-0 తెలుగున వార్తలు 7-15 కె బి సుందరాంబాళ్ (రి) 7 30 (ఎ) వలె

మ 12-0 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు హిందీ పాఠము అపూర్వ నిర్మాణములు బీజాపూర్ గుమ్మటము ప్రసంగం సంగీత పాఠము 1-0 గీతమంజరి (రి) 1-30 (ఎ) వలె 1-40 ఫీలిం సంగీతం (రి) 1-50 తెలుగున వా॥ 2-0 దిల్లుబా నిలయ విద్వాంసుడు 2-15 ఉన్నతి పాఠశాలా విద్యార్థులకు విధానము ఆదాయ వ్యయపట్టిక ప్రసంగం విద్యార్థులకు వ్యాస రచన పోటీ పాఠశాల దినదర్శ 4-ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు జ్ఞానులు, సంఘసంస్కర్తలు, కక్ఫ్యూషియస్ ప్రసంగం ప్రశ్నలు జవాబులు ఆటపాటలు

సా॥ 5-30 (ఎ) వలె 6-30 సాయం సంగీతం (రి) 6 30 గ్రామస్థుల కార్యక్రమం స్వతంత్ర భారతగేయం, వ్యవసాయగోష్ఠి విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7-తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం నాటికాగీతావళి 7-30 వాగ్గోరణి ఇన్సూరెన్సు ఏజెంటు ప్రసంగం ఎం నరసింహమూర్తి 7-45 (ఎ)వలె 8-ఆంధ్రదేశ జానపదగేయాలు 8 15 (ఎ) వలె 9-30 మధుర టి సేతురామన్ 10 సినిమా పాటలు (రి) 10-30 ముగింపు

హైద్రాబాద్

ఉ॥ 6-55 ప్రాతః స్మరణం 7-తెలుగున వా॥ 7-15 ఎం ఎస్ సుబ్రహ్మణ్యం 8-ఆంగ్లమున వా॥ 8-15 ఎం ఎస్ సుబ్రహ్మణ్యం 8 30 మహావాయ్ జాన్పూరి బిస్మిల్లాపార్టి

మ 12-30 ఖయాల్ సీ గీత్ తక్ (రి) 1 స్త్రీ పంపార్ 1-30 ఆంగ్లమున వా॥ 1 40 వరలక్ష్మి (రి) 1-50 తెలుగున వా॥

సా, 5-30 బాలవినోదం నిర్వహణ అన్నయ్య నీటిస్వరూపము ఆవిరి మేఘాలు ప్రసంగం తాహాతుకు మించినపని స్కెచ్ రచన ఎస్ లింగమూర్తి బాలగోష్ఠి 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-20 మహావాయ్ పర్ఫూరి యదన శ్రీ బిస్మిల్లా పార్టీ 6-45 గ్రామసీమ గీతావళి 7 తెలుగున వా॥ 7-15 వచ్చేమాసానికి రైతులకు సూచనలు ప్రసంగం పద్యావళి విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణము 8-15 ఉర్దూలో ప్రపంచ వార్తాసమీక్ష 8-30 కళ్యాణి రాగ కీర్తనలు (రి) 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 విశ్వవిద్యాలయాలకు ఆంగ్లమున కార్యక్రమం 9-50 బిస్మిల్లాపార్టీ మహావాయ్ 10-15 ముగింపు

అనాథ బాలురకు చేతి పనులే ఎక్కువ నేర్పాలి

వై ఎం సి ఎ శరణాలయంలో రాజాజి సూచన

మదరాసు, అక్టోబరు 24 "ఇండ్లలో పెరిగిన బాలబాలికలకన్న అనాథబిడ్డలు ఎక్కువ తెలివితేటలు కలిగియుందురు తిమ సంగతి తాము చూచుకొనగలరు కనుక వారికి వ్రాత చదువుకన్న చేతిపనులు ఎక్కువగ నేర్పాలి" అని గౌ॥ చక్రవర్తి రాజగోపాలాచారిగారు, నేడుదయం ఫోర్టుస్టేషనువద్దనున్న వై ఎం సి ఎ "బాలురపురము" నందు పండిత నెహ్రూగారి ఛాయాపటము బహిష్కరించుచు నిర్వాహకులకు సూచించిరి ఎం శ్రీనివాసరావుగారు వారికి స్వాగతమిచ్చి అంట బాలురు చేయుచున్న పేము అల్లిక చాపఅల్లిక, కోళ్లపూజ్లు, వంటశాలలు పడకగదులు అన్ని చూపిరి మేయరు చరియను, మంత్రి ఎ బి. షెట్టి, వి భాష్యం అయ్యంగారు, వి పాండురంగం, శ్రీమతి పార్వతికృష్ణమూర్తి మున్నగువా రందరిని ఎరుకపరచిరి డబ్ల్యు ఆర్ జి రత్నాకర సతిగారు వీధులలో అనాథలుగా తిరిగే బాలురను 15 మందిని ఏరి తెచ్చి యిచట నొక నివాస మేర్పరచి 1941 నుండి యీ సంస్థ నిర్వహింపబడుచున్నదనియు, ఉదారులగు వారి దానముతోనే యింతవరకు పడుపబడుచున్నదికాని, ప్రభుత్వంవారి గ్రాంటు యింతవరకు పొందలేదని తెలిపిరి

రాజాజి, నెహ్రూ పండితుని పటం నేడు తెరవబడినదనియు, బాలురంతా అనునిత్యం ఉదయాన దాన్ని గాంచి, అతనివలె, కావాలని ప్రార్థించి కృషిచేయుచుండవలెనని బాలురకు ఆరవంలో ఉపన్యసించిన పిదప, నిర్వాహకుల నుద్దేశించి, యిట్టి అనాథబాలురకు యిండ్లలో తలిదండ్రుల ప్రాపున పెరిగేవారి కన్న తెలివితేటలు ఎక్కువ యుండును వారికి తిమ్మి తాము పోషించుకొని, స్వతంత్రంగా వ్యవహరించె గుణం ప్రబలంగా నుండును కనుక వారికి చేతిపనులు బాగా నేర్పి జీవితంలో ప్రవేశపెట్టాలి" అని సలహా చేసిరి ప్రతి ఒక బాలుని ఖర్చుకొరకు ఒక ధార్మికుని యెంచి వానివద్ద చందా వస్తురూపంగా పుచ్చుకొనుట మంచిది తన ఒకపారి యీ బాలురకు వస్త్రాలు పంపెను తిరిగి ఏటేట పంపాలనే యున్నదనిరి, పరకు అరదుగాచేసి విక్రయించుటే వ్యాపారలక్షణం కనుక యిట్టి సంస్థలకు ప్రతివారిని ఆహ్వానించి సంస్థను చవుకచేసేకుండా తినవంటి పేదలను పిలుచుటమాని, ధనికులను అధికారులను పిలచుచుండవలెననిరి ఈ సంస్థకు ఎల్లరు తోడ్పడదగునని చెప్పి, బాలురను త్వరగా పెద్దవారు బుద్ధిమంతులు కావాలని ఆశీర్వదించిరి ఎస్ ఎ గోవిందరాజులు గారు,వందనము లర్పించుటతో సభ ముగిసెను

ఆంధ్రమహాసభ కార్యవర్గం

బహుళసభ నియోజక వర్గాలు కోరుట

మహాసభ డిశంబరులో

మదరాసు అక్టో 24 ఆంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశము, చిన్నపురి ఆంధ్ర మహాసభ యందు రాజా ఎం ఆర్ అప్పారావు బహాదురు ఎం ఎల్ ఎ గారి అధ్యక్షతను సమావేశ మయినపుడు, రాష్ట్ర శాసన సభకు కేంద్రశాసన సభకు కూడ బహుళ సభ్యనియోజక వర్గాలే యుండాలనియు, అట్టి యేర్పాటు వల్లనే అల్ప సంఖ్యా వర్గాలకు తగురక్షణ యుండగలదనియు తీర్మానించబడెను

రాయల సీమలో జనసమ్మర్దము తక్కువ గావున, 75000 జనసంఖ్యకు ఒక నియోజక వర్గంగా నిర్ణయించాలని తీర్మానించిరి ఈ రీతిగా డిలిమిటేషను కమిటికి విన్నపం చాళలు చేయుటకు ఉపసంఘంగా ఎం ఆర్, అప్పారావు, డా॥ డి ఎస్ రామచంద్రరావు ఎం ఎల్ ఎ, గా, హరిసర్వోత్తమరావు, జి వి పున్నయ్య శాస్త్రిగార్లు నియమింపబడిరి

ఆంధ్రదేశంలోని రైల్వేలన్నింటిని ఒక వర్గంగా నేర్పాటుచేయాలని కోరుచు పరోక్ష తీర్మానం గావింపబడెను

ధన్యవాద అనంతరం, జనమంచి శేషాద్రి శర్మ, పేటూరి ప్రభాకరశాస్త్రిగార్ల మరణమునకు విచారించుచు సానుభూతి తీర్మానాలు తుందుగ అంగీకరింపబడెను

శాసన సభల తేదీలతో పోటిలేకుండా గుంటూరులో జరిగే ఆంధ్రమహాసభ తేదీలు నవంబరు ఆఖరునగాని డిశంబరులో కాని నిర్ణయించవలసిందిగా ఆహ్వాన సంఘంవారు కోరబడిరి

సభకు ఎం ఆర్ అప్పారావు, గా హరిసర్వోత్తమరావు, డి ఎస్ రామచంద్రరావు వావిలాల గోపాలకృష్ణయ్య, కె అప్పారావు కొ రాఘవయ్య, జి వి పున్నయ్య శాస్త్రిగార్లు హాజరయిరి

మద్రాసులో దక్షిణ భారత హిందూ మహాసభ

వాగ్పూర్, అక్టోబరు 22 దక్షిణ భారత హిందుమహాసభ సమావేశం, నవంబరు 26, 27 తేదీలలో మద్రాసులో జరుగుతుంది అఖిలభారత హిందూ మహాసభ అధ్యక్షుడు డా॥ యన్ బి, ఖరే, యీసమావేశానికి హాజరవుతారు

కార్మికుల సభ

మదరాసు మోటారు పనివారు, కార్పొరేషను, పి డబ్ల్యు డి తదితర కార్మికులందరి బహిరంగ సభ 23 తే సా 2 50 గం ఎం సీతారాం గారుగారి అధ్యక్షతన రాయపేట కాంగ్రెసు మైదానము నందు జరుగును.

సగరంలో సల్లచొక్కాలదళం

వాలంటీర్ల అల్లరి చర్యలు

జార్జిటౌనులో పటంచోట్ల ఉత్తరాదివారిపైరాళ్లప్రయోగం

మద్రాసు, అక్టోబర్ 24 ద్రవిడ కజగం సల్లచొక్కాల వాలంటీరులు సల్ల జండాలతో నేడు ఊరలో రాజాజి ఫొటో సందర్భము చూచుకుని,జార్జిటౌనులో ఉత్తరాది వారిపై దాడిసాగించిరి ఉదయం రాజాజి ఫోటవద్ద సభికులయేసందర్భమున జార్జిటౌను పోలీసుస్టేషనులోని పోలీసు లెక్కువమంది అచట బందోబస్తులో నుండిరి ఆసమయమున కొన్ని వందల మంది యీ వాలంటీరులు గోవిందప్పనాయకుపేటి, ఆదెప్పనాయకు పేధులగుండా ఏవేవో కేకలు వేయుచువచ్చి, "కమరగురు భవను" అను గుజరాతివాని కాఫీహోటలుపై రాళ్లురువ్వి, మేడయెక్కి పేరుపలకతీసి పారవైచిరి అట్లే మరొక బ్రాహ్మణ హోటలుపలకకూడ తీసివేసిరి మదనలాలు శర్మ అను గుజరాతివాని నవభారత్ ఏజెంసీ కార్యాలయంపై రాళ్ళు వేయగ అద్దాలుపగిలినవి ఒక బాలునికి తలమీద గాయాలుతగిలి బి. కంకుమకొట్టు యజమాని ఒక అయ్యంగారు రిక్షాలో కొట్టువద్దకురాగా అతనిపై పేడవేసిరి గలభా చూచుటకు గుజరాతి స్త్రీలు కొందరు డాబాలపై నడపడగా, రాళ్ళు విసరిరి అవిధిలోనున్న డా॥ కె వి స్వామిగారు, ఆంధ్ర కాంగ్రెస్ కార్యదర్శి పెలిఫోనుచేయగా పోలీసులు 3 లారీలలో వచ్చుసరికి, అల్లరంతయు ముగిసి, సల్లజండాలు యింకో వీధికి పోయినవి

తంగల్పటు జిల్లా బోర్డు కార్యాలయం సైదాపేట పొనగలు భవనములందు 25 తే సా 4-30 గం బాబూ రాజేంద్ర ప్రసాదుగారి పటమును, మదరాసు గవర్నరు గారు తెరచెదరు

'వచ్చే సంవత్సరం ఆహార కొరతవల్ల బాధ కలుగదు'

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి తిరుమలరావుగారి హామీ

పెద్దిచేరి, అక్టోబరు 24 వచ్చే సంవత్సరం ఆహార కొరతవల్ల ఇండియాలో ఎవరూ బాధపడకుండా ప్రభుత్వం చూస్తుందని భారత ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు హామీ ఇచ్చారు

పెద్దిచేరి పురపాలకసంఘం గత సాయంకాలం సమర్పించిన స్వాగతపత్రానికి సమాధానం చెబుతూ ఆయన ఇంకా యిలా అన్నారు "ఆహార ధాన్యాల దిగుమతిని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది ఇండియాకు 60 లక్షల టన్నుల ఆహార ధాన్యాల కొరత ఉన్నది ఈ సమస్యలోని క్లిష్టతను ప్రభుత్వం గుర్తించింది"

ఎం. కె వెల్లోడీగారు

సికంద్రాబాద్, అక్టోబర్ 23 హైదరాబాద్ ముఖ్యమంత్రి ఎం కె వెల్లోడీ గారు పతీపమేతంగా నిన్న తెంగుపూరు వెళ్లారు తిరిగి 28 న హైద్రాబాద్ విస్తారని తెలుస్తున్నది

కృష్ణానదిలో పడవతలక్రిందులై తల్లీకొడుకుల విషాదమరణం

(స్వకీయ విలేఖరి)

మంగళగిరి, అక్టోబరు 23 కృష్ణానదిలో నిన్న ఒక పడవ తలక్రిందులై ఒక స్త్రీ ఆరేండ్ల మగబిడ్డతోసహా విషాదమరణానికి లోనైనది ఆ పడవలోనే ప్రయాణిస్తున్న ఆమె భర్త, కూతురూమాత్రం ప్రాణాపాయంనుంచి తప్పుకోగలిగారు

ఈ విషయమై ఈ దిగువ వివరాలు తెలిసినవి హైదరాబాగు ఎ ఎం బి మిషనుకు చెందిన జె కౌఫర్, భార్య, ఇద్దరు బిడ్డలతో జీపులో మద్రాసు ప్రయాణిస్తున్నారు విజయవాడవచ్చి జీపుతోసహా ఒక పడవలో కృష్ణానదిని దాటుతూండగా, నదిమధ్యన పడవ తలక్రిందలైంది అదిచూసిన కొందరు నీటిలోదూకి మునిగినవారిని కాపాడబోగా, కౌఫర్‌ను అతని కుమార్తెనుమాత్రం బయటకి తీయడానికి వీలైంది ఆయన భార్య, 6 ఏండ్ల కొడుకు, నీటిలో మునిగిన జీపులో చిక్కుకొన్నంగున వాళ్ళను కాపాడడం సాధ్యంకాలేదు నేటి ఉదయం వారి కళేబరాలను బయటకుతీశారు తాడేపల్లి పోలీసులు ఆ కళేబరాలనూ కౌఫర్‌నూ, ఆయన కూతురినీ గుంటూరు కర్గర్ ఆస్పత్రికి చేర్చారు.

ఈ ప్రమాదంలో పాగాకు పెండెలతో వున్న ఒక లారీకూడా మునిగిపోయిందనీ, ఆ లారీ తాలూకువారి డబ్బూ సరుకూ నీటిపాలై, మొత్తం రూ 50,000/-లు నష్టం సంభవించిందనీ తెలిసింది

గుంటూరు జిల్లాలో సెంట్రలు జైలు

అధికారులచే ప్రదేశ పరిశీలన

మంగళగిరి, అక్టోబరు 23 తాడేపల్లికీ తూరికీ మధ్య ఒకచోట సెంట్రలు జైలు నిర్మించుటకు మదరాసు ప్రభుత్వము నిర్ణయించినట్లు తెలిసింది. ఈ సందర్భంలో గుంటూరు జిల్లా కలెక్టరు అరుళదాసు, డిప్యూటీ కలెక్టరు డి రామచంద్రరావు వాయుడుగార్లు నిన్న స్థానికాధికారులతో కొండల మధ్య ప్రదేశము చూచి వెళ్లిరి. త్వరలో జైలు నిర్మించుదురని తెలిసినది.

(స్వ వి.)

దీపావళి విడుదల

ప్రతిభా వారి

స్వప్నసుందరి

అంజలీదేవి...జి. వరలక్ష్మి...నాగేశ్వరరావు...
శివరావు...ముక్కామల

Studio ...VAUHINI ప్రొడ్యూసర్ & డైరెక్టర్.... జి. బలరామయ్య....

ఆంధ్ర, సీడెడ్, నైజాం లకు : పూర్ణా రిలీజు ; మైసూరు, తమిళనాడులకు: తల్లం రిలీజు

డిస్ట్రిబ్యూటర్లు : కోయంబత్తూరు : రాజా ఫిల్ము సర్క్యూట్ లిమిటెడ్, పొల్లాచి- ఉత్తర ఆర్కాటు, దక్షిణ ఆర్కాటు, బెంగళూరు: రిపబ్లిక్ పిక్చర్సు, వెల్లూరు యఫ్ యం. యస్. షా బ్రదర్సు లిమిటెడ్, సింగపూర్

ఇతర ప్రదేశములకు: ప్రతిభా ప్రొడక్షన్స్, మద్రాసు 4.

Passing Show

పాసింగ్ షో

★

ఎంతో చల్లగా హాయిగా ఉంటుంది

1 ఆణాకు 3 సిగరెట్లు

The Imperial Tobacco Company of India Ltd.
Successors to Carreras Ltd London England Cigarettes made in India.



Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7, Thambu Chetty St., G T Madras.